
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 265 పేజీలు: 16 వెల: 6.50

జిఎస్టీ మార్పులతో అందరిలో సంతోషం: పిఎం 5లో

కరూర్ బాధిత కుటుంబాలను నేడు కలవనున్న విజయ్

# 'మొంథా' వణుకు



**తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు**
**మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని సూచన**
**నేటినుంచి మూడు రోజులు రాష్ట్రమంతా భారీ వర్షాలు కురిసే అవకాశం**
**కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రపై ఎక్కువ ప్రభావం**
**90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురుగాలులు**



భారీ వర్షాలకు జలమయమయిన తిరుపతి రోడ్లు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా మారింది. అండమాన్ దీవులకు పశ్చిమ నైరుతి దిశలో దాదాపు 440 కిలోమీటర్ల దూరంలో విశాఖపట్నానికి ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకి తూర్పుఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో, కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది దాదాపు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ 27న ఉదయానికి నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతం మీదుగా తుపానుగా బలపడే అవకాశం ఉంది. తరువాత ఇది వాయవ్య దిశగా, అనంతరం ఉత్తర వాయవ్య దిశగా ప్రయాణించి 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది.ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ 28 సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంది.

ఈ తీవ్ర తుపాను తీరందాటే సమయంలో స్థిరమైన ఈదురు గాలులు గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉత్తరకోస్తా, దక్షి ణ కోస్తా, రాయలసీమ యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల పడే అవకాశముంది. మొంథా తుపాను దృష్ట్యా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. సిఎం చంద్ర బాబు ఆదేశాల మేరకు 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు >>2

## ముందస్తు జాగ్రత్తలపై కేంద్రం సమీక్ష 2లో

# ప్రజల ప్రాణాలకు నష్టం రానీయొద్దు

**ఆస్తి నష్టం లేకుండా గట్టిచర్యలు తీసుకోవాలి..**
**విద్యుత్, టెలికాం, మంచినీటి సరఫరా ఆగకూడదు..**
**తీరప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**
**తుఫాన్ నేపథ్యంలో అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు**



**విజయవాడ అక్టోబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాను కారణంగా ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్ట మైన కార్యచరణ అమలు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సిఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్‌కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించా >>2

# తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం చెన్నైకు తూర్పు ఆగ్నేయంగా 950 కిలోమీటర్లు, కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ అల్పపీడనం అక్టోబరు 26న మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీ డనంగా, అక్టోబర్ 28 ఉదయం నాటికి 'మొంతా' అనే పేరుతో తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం కాకినాడ మధ్య తీరప్రాంతాన్ని తుఫాను దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని 19 జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం, వారికి సహాయ, పునరావాస చర్యలను సమన్వయం చేసే బాధ్యత అప్పగించింది. ఈ అధికారులు జిల్లా పరిపాలనకు సహకరించి, ప్రతి బాధిత వ్యక్తికి సహాయం అందించేలా చూడాలని ఉత్తర్వులు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి ప్రాంతీయ సమన్వయ అధికారులను కూడా నియమించింది ప్రభుత్వం. శ్రీకాకుళం నుంచి కొనసీమ వరకు ఉన్న తీరప్రాంతాలకు అజయ్ జైన్ ఐఏఎస్, పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకు ఆర్.పి. సిసోడియా ఐఏఎస్ ప్రాంతీయ బాధ్యతలు నిర్వహించనున్నారు. తమ సంబంధిత జిల్లాలకు వెంటనే బయలుదేరి, జిల్లా కలెక్టర్ల సహకారంతో తుఫాను కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. వివిధ శాఖలు చేపట్టే సహాయ చర్యలను సమన్వయం చేసి, రెస్క్యూ మరియు సహాయ చర్యలు ప్రతి బాధితుడికి చేరేలా చూడాలని తెలిపారు. సహాయ చర్యలు పూర్తయ్యే వరకు, నష్టాల లెక్కింపు, బాధితులకు పరిహారం పంపిణీ, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించే వరకు ప్రత్యేక అధికారులు తుఫాను సహాయ అధికారులుగా కొనసాగాలని ఉత్తర్వులు స్పష్టం చేశాయి.

## మరో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు

**ఆయుధాలు అప్పగింత**

**బస్తర్, అక్టోబరు 26:** మావోయిస్టు పార్టీకి మరోసారి భారీ దెబ్బతగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో 21 మంది మావో యిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, నలుగురు డివిసిఎంలు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఎఎంసి ఏరియా కమిటీ సభ్యులతో పాటు ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ మావోయిస్టులు తాము అనుసరిస్తున్న మార్గం వ్యర్థమని భావించి వారి జీవితాలను పునర్నిర్మించు కునేందుకు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని ఎంచుకున్నార >>2

# భయపడొద్దు.. జాగ్రత్తలు తీసుకున్నాం

**● అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ● ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి ● సోషల్ మీడియాలో వదంతులు వ్యాపిస్తే ఊరుకోం: హోంమంత్రి అనిత**



**విజయవాడ అక్టోబర్ 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి మొంథా తుపాను ముప్పు నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఆదివారం తాడేపల్లిలోని విప త్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమావేశమై ముందస్తు ఏర్పాటు చర్యలను సమీక్షి ంచారు.. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళా ఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం తీవ్ర తుపాను మారి 27, 28 మరియు 29 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి కష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు సముద్రంపైకి వేటకు వెళ్లకుండా చూడాలని ఆదేశిం చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. శాఖలు వారిగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆమె సమీక్షించారు.తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అనిత అన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్న వినియోగించేం దుకు శాటిలైట్ జిల్లాలకు ఫోన్లు ప్రభావం చూపే జిల్లాల్లో ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం చేసామన్నారు. అధికారులు నిరక్ష ్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

నదులు, సముద్ర తీరాల్లో అన్ని బోటింగ్ కార్యకలాపాలు వెంటనే నిలిపివేయా లన్నారు. బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధిం చాలి, జిల్లా, మండలాల కంట్రోల్ రూమ్ నెంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప రేపు,ఎల్లుండి బయటకు రావొద్దు అన్నారు. ఏ సహాయమైన స్టేట్, జిల్లాల కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వండి స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సెవ్ చేసి పెట్టుకోండి అన్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలు, వాగులకు ఉన్న అడ్డంకులు తొలగిం చాలని మంత్రి అనిత సూచించారు.

అవసరమైతే పునరావాస కేంద్రాలతో పాటు స్కూల్స్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో తుపానుపై వదంతులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ విషయంలో మోహమాటం లేదన్నారు.స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.



## ఈ శతాబ్దం మనదే

**వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు**
**ప్రపంచ మానవాళి భవిష్యత్తుకు పునాదులు**
**ఆసియాన్ సదస్సులో మోడీ..**
**వర్చువల్‌గా హాజరైన ప్రధాని**

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** భారత్, ఆసియాన్ కేవలం భౌగోళికంగా మాత్రమే కాకుండా, సంస్కృతి, విలువల పరంగా కూడా దగ్గరగా ఉన్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. రెండు ప్రాంతాల మధ్య వాణిజ్య సంబంధాలు మాత్రమే కాక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక బంధాలు కూడా బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. భారత ప్రధాన >>2



# పరకామణి కేసు పక్కదారి!

**రాజీలో టిటిడి ప్రమేయం ఉండదా!**
**కోర్టులో కౌంటర్ దాఖలు వెనుక మతలబేమిటి?**
**నేడు న్యాయస్థానం ప్రకటించే నిర్ణయంపై అందరిలో ఉత్కంఠ**

**తిరుమల,అక్టోబరు26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి భక్తులు ఎంతో విశ్వాసంతో సమర్పించే కానుకల లెక్కింపు జరిగే పరకామణిలో 2023లో అమెరికన్ డాలర్ల చోరీ కేసు రాజీపడటంతో ఇప్పుడు పెద్ద వివాదాస్పదంగా పరిణమించింది. హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి ఈ చోరీ కేసుపై అన్ని ఆదారాలు సమర్పించాలని సిఐడిని ఆదేశించడం, సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ గత వారంరోజుల క్రిందట రికార్డులు, సిడిఫైళ్ళు, సిసికెమెరాపుటేజీలు హైకోర్టు ధర్మాసనం ముందుంచారు. ఈ కేసులో తదుపరి ఎలాంటి నిర్ణయాన్ని న్యాయమూర్తి వెలువడించకముందే ఎవరికివారే ముందుజాగ్రత్తగా కోర్టులో కౌంటర్ వేయడం చూస్తే కేసు పక్కదారిపట్టిస్తారా? అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. దేవునికి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి భవనంలో చేపట్టే టిటిడి ఇందుకు సంబంధించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణమాత్రమే విజిలెన్స్ విభాగం చేస్తుందనేది టిటిడి వర్గాల వాదన. అంతమాత్రాన పరకామణిలో ఎలాంటి అక్రమాలు, అవినీతి చోటు చేసుకున్నా టిటిడి అనుమతి లేకుండా విజిలెన్స్ విభాగం తమదే పెత్తనం అంటే బాధ్యతారాహిత్యం చెప్పకనే చెప్పవచ్చు. ఆ సమయంలో విధుల్లో ఉండే వారే తప్పులతడక అనేది నర్మగర్భమైన విషయం. తప్పు జరిగితే టిటిడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలకు ఉపక్రమించడం జరుగుతుంది. అయితే 2023 ఏప్రిల్‌లో పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ 72వేల రూపాయలు విలువచేసే 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ భద్రత విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌కు రెడ్‌హ్యాండడ్‌గా దొరికాడు. దీంతో అతనిని తదుపరి చర్యలకు తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయించారు. ఈ కేసు తిరుపతి కోర్టువరకు వెళ్లింది. ఆ తరువాత టిటిడి అధికారులు కొందరు దీనిపై లోక్ అదాలత్‌తో మధ్యవర్తిత్వంచేసి రాజీచేయించడం జరిగిపోయింది. కానీ ఆ >>2




# బైక్‌ను గుర్తించని బస్సు డ్రైవర్

**నల్లరంగు వల్లనే కనబడలేదని వివరణ**
**అప్పటికే పక్కగా వెళ్లిన రెండు బస్సులు**

**కర్నూలు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** వి కావేరి బస్సు దగ్ధం కేసులో మరికొన్ని విషయాలు వెలుగులో వచ్చాయి. బస్సు ప్రమాదం జరగడానికి ముందే యాక్సిడెంట్ అయిన బైక్ రోడ్డుపై పడి ఉంది. ఆ బైక్ ను పక్కకు తీసేందుకు మృతుడు శివశంకర్ మిత్రుడు ఎర్రి స్వామి ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే రోడ్డుపై వేగంగా బస్సులు వస్తుండటంతో బైకును పక్కకు తీయలేక పోయాడు. బైక్ యాక్సిడెంట్ జరిగిన తర్వాత రెండు ట్రావెల్స్ బస్సులు బైకును గుర్తించి పక్కనుంచి వెళ్లిపోయాయని ఎర్రి స్వామి చెబుతున్నాడు. తర్వాత వచ్చిన వి కావేరి బస్సు మాత్రం బైక్ పైనుంచి వెళ్లిందన్నాడు. దీంతో బైక్ బస్సు కింద ఇరుక్కుని వెళ్లిపోయిందని, కొద్దిసేపటికి బస్సు కింద నుంచి మంటలు వ్యాపించాయని చెబుతున్నాడు. ఈ ప్రమాదంలో కావేరీ బస్సు కన్నా ముందు రెండు బస్సులు వెళ్లాయని వారు బైకును గుర్తించి పక్క నుంచి వెళ్లారని చెబుతున్నాడు. అయితే ఈ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య మాత్రం తాను బైకు గుర్తించలేదని చెప్తున్నాడు. అందుకు కారణం బైకు నల్ల రంగులో ఉందని పోలీసులకు వివరణ ఇచ్చాడు. బైక్ కనిపించకపోవడంతోనే బైక్ పైనుంచి బస్సు వెళ్లిందన్నాడు. అంతేగాక వర్షం కారణంగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరుగుతుందని బ్రేక్ వేయలేదన్నాడు. అయితే మంటలు వ్యాపించే వరకు బస్సు ఎందుకు ఆపలేదనే విషయంపై స్పష్టత ఇవ్వడం లేదు. ఏది ఏమైనా బైకర్ మద్యం సేవించి రోడ్డు డివైడర్‌కు ఢీకొట్టాడు. రోడ్డుపై పడి ఉన్న బైకును గుర్తించిన బస్సులు పక్క నుంచి వెళ్లాయి. గుర్తించని డ్రైవర్ లక్ష్మయ్య బైక్ పైనుంచి వెళ్లడమే ప్రమాదానికి కారణం. అంతేగాక బైక్ పై నుంచి బస్సు ఎక్కిందని తెలిసిన వెంటనే 100 మీటర్లలోపే బస్సును ఆపి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ప్రమాదంలో బైకర్ తప్పు కొంత ఉన్నప్పటికీ బైకును గుర్తించకపోవడం డ్రైవర్ తప్పు. బైక్ ఢీకొట్టిన విషయం తెలిసి కూడా బస్సును ఆపకపోవడం మరో తప్పని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంలో పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బస్సు దగ్ధంపై రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు >>2

## మద్యం సేవించి నడిపిన బైకర్ 2లో

## ఉండవల్లి నుంచి ఎన్‌హెచ్-16 దాకా ఎలివేటెడ్ కారిడార్

**టెండర్లు పిలిచిన ఎడిఇఎల్**

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ఎలివేటెడ్ రహదారి మూడోదశ (ఇ.రోడ్డు 3)కు ఎడిసిఎల్ టెండర్లు ఆహ్వానించింది. ఈ పనికి సంబంధించి సవరించిన అంచనాల పరిశీలనకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీ ఆయా అంశాలపై పరిశీలన అనంతరం అంచనా విలువను రూ.511.84 కోట్లుగా కమిటీ నిర్ణయించింది. ఉండవల్లి నుంచి ఎన్‌హెచ్-16ను అనుసంధానించేందుకు ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌లతో చెన్నై-కోల్‌కతా జాతీయరహదారి,పై వంతెన కలిచే చోట వాహనదారులు వివిధ మార్గాలోకి మారేందుకు వీలుగా ఇంటర్ ఛేంజ్‌ను నిర్మిస్తారు. టెండర్ల దాఖలుకు వచ్చే నెల 11న సాయంత్రం 4 గంటల వరకు గడువుగా నిర్ధేశించారు. అదే రోజు సాయంత్రం సాంకేతిక బిడ్లను తెరవనున్నారు.

27-10pg2exHMNWJQE.qxd:27-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1





యుపిలోని ఘజియాబాద్‌లో ఆదివారం యశోదా మెడిసిటీని ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ముందస్తు జాగ్రత్తలపై కేంద్రం సమీక్ష

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా' తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భాధితులకు సహాయం అందచేసేందుకు సిద్దంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల సిబ్బందికి సూచించింది. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి టివి సోమనాథన్ అధ్యక్షతన జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ (ఎన్‌సిఎంసి) సమావేశమైంది.
తుఫాను వల్ల ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలకు,ఆస్థులకు కలిగే నష్టాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డిఆర్‌ఎఫ్) సర్వసన్నద్దంగా ఉండాలని సూచించింది. తమిళనాడు, ఎపి, పుదుచ్చేరీలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,ఒడిశా ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి తమ రాష్ట్రాల్లోని తుఫాను సహాయక సన్నద్దత చర్యలను నివేదించారు.



ఆదివారం రాంచిలో ఛాత్‌పూజ సందర్భంగా నదిస్నానమాచరిస్తున్న మహిళా భక్తులు

# 'మొంథా' వణుకు

>> సిద్ధం చేసింది. సముద్రతీరాలు, నదుల్లో చేపలవేట, బోటింగ్ కార్యకలాపాలు నిలుపుదల చేసింది. బీచ్‌లకు పర్యాటకులు రాకుండా చూడాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచించింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటన జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావంతో మచిలీపట్నంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. దీని ప్రభావంతో అలలు ఎగసిపడుతున్నాయి. మచిలీపట్నం బీచ్ వద్దనున్న దుకాణాలను సముద్రపు నీరు ముంచెత్తింది. తుపాను దృష్ట్యా బీచ్‌లోకి ఎవరూ వెళ్లకుండా మెరైన్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. మొంథా తుఫాన్ హెచ్చరికల నేప థ్యంలో బాపట్ల జిల్లా చీరాలలో రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తమ య్యారు. చీరాల ఆర్డీవో కార్యాలయంలో కంట్రోలు రూము ఏర్పాటు చేశారు. చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ ముందస్తు చర్యలు చేపట్టారు. నేటి నుంచి తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు బీచ్‌లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు చెప్పారు. కార్తీకస్నానాలు ఆచరించేందుకు సముద్రతీరాలకు పర్యాటకులు రావద్దని, చీరాల మండలం వాడరేవుతో పాటు, రామాపురం, కటారివారిపాలెం, మోటుపల్లి, చినగంజాం బీచ్‌లు మూసివేస్తున్నట్లు చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ తెలిపారు. నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు చెబుతున్నారు. తుపాను కారణంగా ఈ నెల 27, 28, 29, తేదీలలో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజుల పాటు సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొంథా తుపాను దృష్ట్యా మంత్రి అచ్చెన్న అధికారులను అప్రమత్తం చేశారు. కోనసీమ, మన్యం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి అచ్చెనాయుడు మాట్లా డారు. తీరప్రాంత ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని మంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయా లని ఆదేశించారు. కాలువలు, చెరువులు, నదులను నిత్యం పర్యవేక్షి ంచాలని అచ్చెన్న వివరించారు. తుపానుదృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని మంత్రి కోరారు.
మొంథా తుపాను నేపథ్యంలో విద్యుత్‌శాఖ అప్రమత్తం అయింది. విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదుకు అధికారులు ప్రత్యేక నంబర్లను ఏర్పాటు చేశారు. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీసు నంబర్ 8331018762, విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదునకు టోల్‌ఫ్రీ నంబర్ 1912, అదే విధంగా అంతరాయంపై ఫిర్యాదునకు వాట్సాప్ నంబర్ 9493916192 లను సంప్రదించవచ్చు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ప్రజలకు విద్యుత్‌శాఖ హెచ్చరించింది. మొంథా తుపాను నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా కలెక్టర్లకు ప్రభుత్వం రూ.14 కోట్లు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు జిఒఆర్‌టి నెంబరు 111ను విపత్తుల నిర్వహణ శాఖ (రెవెన్యూ) విడుదల చేసింది. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు రూ.2 కోట్లు చొప్పున, కడప, అన్నమయ్య, ప్రకాశం, బాపట్ల, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలకు రూ.కోటి చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఆయా నిధులను శిబిరాలకు ప్రజలను తరలించేందుకు, రక్షి త మంచినీరు అందించడం, ఆహారం సరఫరా, పాలు, ఆరోగ్య శిబిరాలు, పారిశుధ్యం మెరుగుదలకు ఉపయోగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు**

ఎగువ రాష్ట్రాల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వస్తుంది. వరద ఉధృతితో కృష్ణానది నిండికుండలా మారింది. ప్రకాశం బ్యారేజ్‌లో 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికే లంక గ్రామాలను అప్రమత్తం చేశారు. బ్యారేజీలో ఇన్‌ఫ్లో అవుట్ ఫ్లో 6 లక్షల 69 వేల క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ వద్ద ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## ఆర్‌టిసి బస్సులో పొగలు

### సమయస్ఫూర్తితో బస్సును నిలిపివేసిన డ్రైవరు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నుంచి కోదాడ వెళుతున్న ఆర్‌టిసి బస్సులో సాయంత్రం పొగలు వ్యాపించాయి. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి జాతీయ రహదారి పక్కన బస్సు నిలిపివేశారు. ప్రయాణికులను మరో బస్సులో తరలించారు. ఇంజన్‌లో ఆయిల్ లీకవ్వడం వల్ల పొగలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపారు.

## మహిళా లెక్చరర్ ఆత్మహత్య

**ప్రొద్దుటూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మానసికంగా కుంగిపోయిన ఓ యువతి ఆత్మ హత్య చేసుకుంది. ఈ ఘటన కడప జిల్లా పొద్దుటూరు సిటీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో జరి గింది. చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవ డంతో ఇద్దరు అక్కా చెల్లెళ్లు తాతవద్ద పెరిగారు. ఇటీవల అక్క కవిత పెళ్లి కాగా మహేశ్వరి (26) తతయ్య వద్దే ఉంటూ అతడి బాగోగులు చూసుకుంటూ చాపాడు మండలం లోని ఓ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేస్తోంది. పేరెంట్స్ చనిపోవడం, అక్కకు పెళ్లవడంతో ఒంటరిగా ఫీలైన మహేశ్వరి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అక్క కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మావోయిస్టుల లొంగుబాటు

>> న్నారు. ఆయుధాలను విడిచిపెట్టిన 21 మందిలో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారన్నారు. వారంతా సాయుధ పోరాటాన్ని వీడి శాంతి, పురోగతి మార్గంలో వెళ్లాలనుకుంటున్నారని పోలీస్ అధికారి పేర్కొన్నారు. లొంగుబాటు సమయంలో మావోయిస్టులు 18 ఆయుధాలను అప్పగించారు. ఇందులో మూడు ఎకె 47 రైఫిల్స్, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు 303 రైఫిల్స్, రెండు సింగిల్ షాట్ రైఫిల్స్, ఓ బిజిఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) ఉన్నాయి. చట్టప్రకారం పునరావసం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లొంగుబాటు, పునరావాసానికి సంబంధించిన వివరాలన్నీ త్వరలోనే వివరిస్తామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పెద్ద సంఖ్యలో మావోయిస్టులు అడవి మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. అక్టోబర్ మూడో వారంలో దాదాపు 238 మంది మావోయిస్టులు లొంగిపోచారు. 17న బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో అధికారుల ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడితో సహా దాదాపు 210 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. రూ.9.18 కోట్ల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన సీనియర్ నేతల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్ అలియాస్ సతీశ్, భాస్కర్ అలియాస్ రాజ్‌మన్ మాండవి, రాణిత, రాజు సలాం, ధన్ను వెట్టి, అలియాస్ సంతు, నలుగురు సభ్యులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యుడు రతన్ ఎలామ్ ఉన్నారు.

# ఈ శతాబ్దం మనదే

>> మంత్రి నరేంద్ర మోడీ ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆసియాన్ కుటుంబంలో మరోసారి చేరడం ఆనందంగా ఉందని చెప్పారు. అలాగే, ఆసియాన్‌లో కొత్త సభ్య దేశంగా చేరిన తిమోర్ లెస్టేకు స్వాగతం పలికారు. తాజాగా విజయవంతంగా సదస్సు నిర్వహించినందుకు అన్వర్ ఇబ్రహీంకు అభినందనలు తెలియజేశారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... ఆసియాన్ భారతదేశ "యాక్ట్ ఈస్ట్ పాలసీ"లో కీలక స్తంభమని, ఆసియాన్ సెంట్రాలిటీని, ఇండో పసిఫిక్ దృష్టికోణాన్ని భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని స్పష్టమైంది. ప్రపంచంలో ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల్లో భారత్- ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిరంతరం బలపడుతోందని మోడీ అన్నారు. ఈ బలమైన భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, అభివృద్ధికి మూలం అవుతోంది అని చెప్పారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు థీమ్ ఇంక్లూజివిటీ అండ్ సస్టైనబిలిటీగా ఉండడం మన ఉమ్మడి కృషిని ప్రతిబింబిస్తున్నదని, డిజిటల్ ఇన్‌క్లూజన్, ఫుడ్ సెక్యూరిటీ, సరఫరా గొలుసు స్థిరత్వం వంటి రంగాల్లో సహకారం మరింత బలపడుతోందని వివరించారు. భారత్ ఎప్పుడూ ఆసియాన్ భాగస్వాములతో కష్టసమయాల్లో నిలబడిందని, హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్, సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ రంగాల్లో సహకారం వేగంగా పెరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 ను భారత్- ఆసియాన్ సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించారు. అలాగే విద్య, పర్యటన, విజ్ఞాన సాంకేతికం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ద్వైపాక్షి క సహకారం మరింత విస్తరిస్తుందని చెప్పారు. 21వ శతాబ్దం భారత్-ఆసియాన్ శతాబ్దం అని మోడీ ధీమాగా పేర్కొన్నారు. ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045 మరియు వికసిత భారత్ 2047 లక్ష్యాలుకలసి ప్రపంచ మానవాళికి ప్రకాశవంతమైన భవిష్యత్తు చూపుతాయని నమ్మకం వ్యక్తం చేశారు.

# నష్టం రానీయొద్దు

>> లన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షి ంచి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలని చంద్రబాబు ఆదేశించారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. అలాగే కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపా రుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాల న్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుపాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించాయని వెల్లడించిన సిఎం**

తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతా వరణ కేంద్రం హెచ్చరించిన అంశాన్నిదృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. తుఫాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికేప్రభుత్వం నియమించిందని తెలిపారు. అంతే కాకుండా అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికార యంత్రాంగం జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారని వివరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఈ నెల 27 నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు.
రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని సిఎం అన్నారు. విద్యుత్, టెలికాం,తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. విద్యాసంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్లద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి**

ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షి తంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సిఎం స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

27-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి ఉ.6.05
మూల మ.1.25
వర్జ్యం : రా.11.56-1.41
దు.మ.12.15-1.01, 2) మ.2.35-3.21
శుభసమయం : ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**వృషభం:** నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. సన్నిహితుల కలయిక.

**కర్కాటకం:**వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం చెప్ప దగినది.

**సింహం:**స్పెక్యులేషన్ లాభించదు. సంతానపరంగా సంతృప్తిని పొందుతారు.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :**ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. శుభవార్తలు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** పాత బాకీలు వసూలవుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మీనం :** సంతానం గురించి అధికంగా ఆలోచిస్తారు. ప్రముఖులతో పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మద్యం సేవించి నడిపిన బైకర్

### ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో స్పష్టం చేసిన వైద్యులు

### బైకర్ ఫ్రెండ్ ఎర్రి స్వామి విచారణలో ఆసక్తికర విషయాలు

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కావేరి బస్సు దగ్ధం కేసులో బైకర్ శివశంకర్ మద్యం సేవించినట్లు శవ పరీక్షల్లో స్పష్టమైనట్లు జిల్లా ఎస్పీ కాంత్ పాటిల్ తెలిపారు. అదే క్రమంలో శివశంకర్, ఎర్రి స్వామి మద్యం షాపులో మద్యం కొనుగోలు చేసిన వీడియోలను కూడా విడుదల చేశారు. బైకర్ శివశంకర్ ప్రమాదానికి ముందు రోజు మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యాలు సిసి టివి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సిసి కెమెరా ఫుటేజ్ ప్రకారం.. గురువారం సాయంత్రం 7 గంటలకు ఒకసారి, మళ్లీ రాత్రి 8.25 గంటలకు శివశంకర్ పెద్దటేకూరు గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సిసి టివి ఫుటేజ్ ఇప్పుడు కావేరి బస్సు ప్రమాదం దర్యాప్తునకు మరో ఆధారంగా మారింది. అదే క్రమంలో వైద్యులు నిర్వహించిన శవ పరీక్షల్లో సైతం అతను మద్యం సేవించినట్లు స్పష్టమైంది. ఈ క్రమంలో ఎర్రి స్వామిని విచారించిన పోలీసులు శివశంకర్‌పై ఫిర్యాదు తీసుకున్నారు. తీవ్ర మద్యం మత్తులో బైక్ నడిపి రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టాడని ఎర్రి స్వామి ఫిర్యాదులో వివరించాడు. ఆ మేరకు పోలీసులు విచారిస్తున్నారు.

# బైక్‌ను గుర్తించని బస్సు డ్రైవర్



ఆదివారం మీడియాకు వివరాలు అందిస్తున్న కలెక్టర్ ఎ. సిరి

>> మేరకు కేసు నమోదు చేశారు. అందులో ఏ1 ముద్దాయిగా డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను పేర్కొనగా, ఎ2 ముద్దాయిగా వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంను పేర్కొన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ట్రావెల్స్ యాజమాన్యం తప్పుల కారణంగా ప్రమాదం జరిగినట్లు అభియోగాలు నమోదు చేశారు. బైక్ యాక్సిడెంట్ పై మరో కేసును నమోదు చేశారు. శివశంకర్ మద్యం తాగి బైకును నిర్లక్ష్యంగా నడపడంతో బైక్ రోడ్డు డివైడర్‌ను ఢీకొని ప్రమాదం జరిగినట్లు కేసులో పేర్కొన్నారు. ఇందులో బైకర్ మిత్రుడు ఎర్రి స్వామి ఫిర్యాదారుడుగా చూపించారు. పోలీసు విచారణ కొనసాగుతోంది.

**బస్సు ప్రమాద మృతదేహాల అప్పగింత**

ఇటీవల చిన్నటేకూరులో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను సంబంధిత బాధిత కుటుంబాలకు అందజేసి, వారి స్వగృహాలకు అంబులెన్స్‌ల ద్వారా పంపినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. డిఎన్ఎ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అనంతరం బాధిత కుటుంబాలకు మృతదేహాలు అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మృతదేహాలను 7 కుటుంబాలకు అందజేశామని, మిగిలిన మృతదేహాలను కూడా ఈరోజు సాయంత్రం 3 గంటల నుండి 8 గంటల మధ్యలో సంబంధిత కుటుంబ సభ్యులు రాగానే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రేపు మిగిలిన బాధిత కుటుంబాలు రానున్నాయని, వారికి కూడా మృతదేహాలు అందజేయడానికి ఏర్పాట్లు పూర్తిగా ఉన్నాయని తెలిపారు. మరణించిన వారిలో ఒక గుర్తు తెలియని మృతదేహం కూడా ఉన్నదని, పోలీసు శాఖ సహకారంతో ఆ మృతదేహాన్ని త్రిమూర్తులు అనే వ్యక్తిగా గుర్తించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఆ వ్యక్తి కుటుంబ సభ్యుల డిఎన్ఎ శాంపిల్ ఈ ఉదయం సేకరించామని, రేపు ఫలితం అందిన వెంటనే ఆ మృతదేహాన్ని కూడా వారికి అందజేయనున్నామని తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల అమృత్ కుమార్ కుటుంబ సభ్యులు కర్నూలులోనే దహన సంస్కారాలు నిర్వహించినట్లు, అందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. ఏ. సిరి వివరించారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా (ఆర్థిక సాయం) చెల్లింపుల కోసం సంబంధిత కుటుంబాల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి, నివేదికను ప్రభుత్వానికి పంపించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కర్నూలు బస్సు ఘటనలో కుప్పంవాసి మృతి

కర్నూలు జిల్లాలో ఇటీవల ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటనలో కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలం యామనూరుకు చెందిన త్రిమూర్తి మృతి చె ందినట్లు గ్రామస్తులుతెలిపారు. ఈయన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఇదివరకు ఉండేవారు. ఈయన తన కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో ఆయన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో బస్సు సంఘటనలో త్రిమూర్తి మృతి చెంది ఉంటారని భావించిన పోలీసులు, వైద్యులు ఆదివారం రాత్రి త్రిమూర్తి కుటుంబీకులకు డిఎన్ఎ పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందింది త్రిమూర్తేనని నిర్ధారించారని తెలిసింది. దీంతో మృతదేహాన్ని ఆయన కుమారుడు, అల్లుడికి కర్నూలు కెజిహెచ్‌లో అప్పగించారని తెలిసింది. కుటుంబీకులు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువస్తున్నట్లు సమాచారం.

# లొంగుబాటలో మావోయిస్టు టాప్ లీడర్ హిడ్మా?

### సమాచారం లేదంటున్న తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగలనుందా...? ఆ పార్టీకి చెందిన కేంద్ర కమిటీ నాయకులు మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న, మల్లోజుల కోటేశ్వరరావు సతీమణి సుజాత సహా పలువురు ముఖ్య నాయకులు, వందల సంఖ్యలో క్షేత్ర స్థాయిలోని కేడార్ తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. వీరి లొంగుబాటును మావోయిస్టు పార్టీ కుట్రగా అభివర్ణి స్తూనే లొంగిపోయిన వారంతా ద్రోహులని పేర్కొనడం విదితమే. అయినప్పటికీ మావోయిస్టుల వరుస లొంగుబాట్లు ఆగడం లేదు. తాజాగా ఆదివా రం నాడు ఛత్తీస్‌ఘడ్‌లో పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు తమ కేడర్‌తో కలిసి లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీకి మరో గట్టి ఎదురు దెబ్బ తగులబోతోందని ప్రచారం జరుగుతుంది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు, పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కా ర్యదర్శి మాడవి హిడ్మయ్ అలియాస్ హిడ్మా పోలీసులకు లొంగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన సహచరులతో పాటు భారీగా ఆయుధాలతో ఆయన లొంగిపోయేందుకు నిర్ణయించి నట్లుగా కూడా చెబుతున్నారు. మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న తరహాలో భారీ కేడర్‌తో కలిసి లొం గిపోయేందుకు హిడ్మా నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. హిడ్మా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ముఖ్యమైన వారిలో ఒకరుగా పేరొం దడం తెలిసిందే. ఛత్తీస్‌ఘడ్‌లో భద్రతా బలగాలపై జరిగిన అనేక దాడులకు హిడ్మా సూత్రధారిగా వుండడం గమనార్హం. గెరిల్లా యుద్ధ తంత్రంలో హిడ్మా ఆరితేరినట్లు పోలీసులు పలుమార్లు ప్రకటించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా పూవర్తి గ్రామానికి చెందిన హిడ్మా గిరిజనతెగకు చెందిన వ్యక్తి. గిరిజనులను పెద్ద సంఖ్యలో మావోయిస్టు పార్టీలో చేర్పించడంలో ఆయన చొరవ తీసుకున్నారని మావోయిస్టు పార్టీ అనేకమార్లు ప్రకటించిం ది. హిడ్మా లొంగుబాటు కోసం ఛత్తీస్‌ఘడ్. తెలంగాణ పోలీసు విభాగాలు అంతర్గతంగా కృషి చేస్తున్నట్లు సమాచారం. హిడ్మాపై ఛత్తీస్‌ఘడ్‌లో పదుల సంఖ్యలో కేసులున్నాయి. ఇందులో మెజారిటీ కేసులు భద్రతాబలగాలపై దాడులకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే సమయంలో ఒడిషా, మహారాష్ట్ర, తెలంగాణ, ఎపిలోనూ కేసులున్నాయి.కాగా హిడ్మా లొంగిబాటుపై తమకు ఎలాంటి సమాచారం లేదని తెలంగాణ పోలీసులు చెబుతుండగా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మౌనం వహించసాగారు.గతంలో మల్లోజుల వేణుగోపాల్‌రావు, ఆశన్నల లొంగుబాటు సందర్బంగా కూడా పోలీసులు మౌనం వహించారు. హిడ్మాపై ఐదుకోట్ల రూపాయలకు పైగా రివార్డువుంది. హిడ్మా లొంగి పోతే మావోయిస్టుపార్టీలో ముఖ్యనాయకులు ఐదారుగురుమాత్రమే వుంటారని పోలీసులు చెబుతున్నారు.

# పరకామణి కేసు పక్కదారి!

>> తతంగం కోసం మళ్లీ టిటిడి అనుమతి అవసరం లేదని,ఫిర్యాదిదారుడుగా తన సమ్మతంతోనే పూర్వ అధికారుల సూచన మేరకు రాజీపోయామని ,ఎలాంటి దురుద్దేశం లేదని కౌంటర్ దాఖలు చేయడం తాజాగా మరింత వివాదాస్పద అంశంగా మారింది. ఆయన పోలీస్‌శాఖకు చెందిన ఉద్యోగి అనేది మరచిపోయి టిటిడి అనుమతి అవసరం లేదని కౌంటర్‌లో పేర్కొనడం ఎంతవరకు న్యాయసమ్మతమనేది నేడు హైకోర్టు ధర్మాసనం విచారణ చేయనుంది.

**దేవుని సొమ్ముకు ఎవరైనా బాధ్యులే:**

టిటిడిలో శాశ్వత ఉద్యోగులు అయినా డిప్యూటేషన్‌పై ఇతర శాఖల నుండి వచ్చినా ప్రతి ఒక్కరూ దేవుని పవిత్రతను,ఆస్తులను కాపాడటంలో తమవంతు బాధ్యత ఉంటుందనేది గుర్తుంచుకోవాలని టిటిడి వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరీ అలాంటిది చోరీ కేసును సమగ్రంగా విచారణ చేయించాల్సింది పోయి మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడంలో గతంలో కొనసాగిన బోర్డు, ఉన్నతాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అయితే ఏకంగా ఎవిఎస్ఒ సతీశ్‌కుమార్ వ్యవహారం ఎక్కడకు దారితీస్తుందనేది మాత్రం,రాజీ చేసుకోవాలని సూచనలు చేసిన ఆ పైఅధికారులు మాత్రం దోషులుగా నిలబడతారనడంలో ఎలాంటి సందేహం లేదు. హైకోర్టు న్యాయమూర్తి ఇటీవల ఆదేశాలతో టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కౌంటర్ దాఖలుకు మరికొంత సమయం కావాలని విజ్ఞప్తిచేశారు. ఇదే సమయంలో పూర్వ ఎవిఎస్ఒ హైకోర్టులో కౌంటర్‌దాఖలు చేయడం వెనుక ఉన్న పెద్దలు ఎవరనేది మాత్రం మంగళవారం తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.
ఇదే సమయంలో సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిశ్రీనివాసానంద సరస్వతి అప్పటి ఎవిఎస్ఒ వ్యవహార శైలిపై, లోక్‌అదాలత్‌వరకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేయాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలుచేయడం మరింత చర్చనీయాంశంగా మారింది. మరీ ఈ కేసులో నేడు హైకోర్టు న్యాయమూర్తి ఎలాంటి నిర్ణయం వెలువడించనున్నారనేది అటు టిటిడి వర్గాల్లో ఇటు గత టిటిడి పెద్దల్లో మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటికే ఇదే అంశంపై బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆవేదన పూర్వకమైన విషయం వెల్లడించారు. దేవుని సొమ్మును కాపాడటంలో కాపలాకుక్కలా ఉంటున్నానని, ఈ కేసును ఉపసంహరించుకోవాలని నిందితుడు తరపున తనకు హెచ్చరికలు చేశారనేది ఆయన తెలిపారు. మరీ దేవుని సొమ్ముచోరీచేసిన కేసులో న్యాయం జరగాలనేది తన అభిప్రాయంగా వెల్లడించారు. తాను,తన కుటుంబం ఎవరిపై వ్యక్తిగత కక్ష,ద్వేషంలేదని స్పష్టం చేశారు.

27-10Pg3exHMNWJQE.qxd:27-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1



## రేపటి వైఎస్సార్సీపీ ధర్నా నవంబరు 4కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ విజ్ఞప్తి చేశారు. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎక్కడైతే బాధితులున్నారో వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.వారికి అవసరమైన ఆహారం,పాలు,మజ్జిగ, వైద్యసహాయక చర్యలు అందాలన్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదిన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వైఎస్సార్సీపీ తలపెట్టిన ర్యాలీలను మొంథా తుపాను కారణంగా నవంబర్ 4వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

## ఇంటి భోజనంతో మహిళలకు ఉపాధి

### క్లౌడ్ కిచెన్ పేరుతో పథకం అమలు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల కోసం సీఆర్డీఏ క్లౌడ్ కిచెన్ పథకంను అమలులోకి తీసుకుని రానున్నట్లు సమాచారం. ఇంటి నుంచే వంట చేసి ఆదాయం పొందే గొప్ప అవకాశం మహిళలకు కల్పించే దిశలో ఈ పథకం ఉంటుందంటూ కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. నిపుణులతో 35 మందికి 26 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందంటున్నారు. వారు వంటల్లో నిపుణతను సాధించే దిశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,తద్వారా కేవలం రూ.99కే రుచికరమైన, నాణ్యమైన ఇంటి భోజనం లభిస్తుందంటున్నారు.

**నిపుణులతో ప్రత్యేక శిక్షణ:** ఈపథకం కింద, రాజధానిలోని ప్రతి గ్రామంనుంచి సుమారు 35 మంది మహిళలను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణఇస్తున్నారు.ఒక్కోబ్యాచ్‌కు 26రోజుల పాటు వంటల తయారీలో మెళకువులు నేర్పిస్తారు.

## పాఠశాలల్లో కౌమార బాలికల కోసం ప్యూర్ ఫేమ్ అమలు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కెజీబీవీలతో సహా సుమారు 8వేల మాధ్యమిక పాఠశాల్లో 'ప్యూర్ ఫేమ్' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్(ప్యూర్) సంస్థతో,సమగ్ర శిక్షణా అధికారులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. విజయవాడలోని సమగ్రశిక్ష కార్యాలయంలో జరిగిన ఈ ఒప్పంద పత్రాలపై సమగ్రశిక్ష డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, ప్యూర్ సంస్థ వ్యవస్థాపకులు శైల తల్లూరి సంతకాలు చేశారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ, ఆరోగ్యం, శ్రేయస్సు, వ్యక్తిగత భద్రతపై నిర్మాణాత్మక వర్క్‌షాప్‌లు, అవగాహన సదస్సులు అందించనున్నారని డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సమగ్రశిక్ష ఫ్రేమ్‌వర్క్ కింద సంపూర్ణ విద్య, లింగ సమానత్వం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. కౌమార దశ బాలికలకు ఆరోగ్య విద్య ద్వారా వారిని మరింత శక్తిమంతం చేయడానికి ప్యూర్ సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక కీలకమైన అడుగు అని వెల్లడించారు.ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్‌డిజి), ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమం మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం విభాగం డైరెక్టర్ ఆర్ఎస్ గంగాభవానీ, ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సి శ్రీలత, అసిస్టెంట్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పి వనజ తదితరులు పాల్గొన్నారు. 'ప్యూర్ ఫేమ్' కార్యక్రమం ద్వారా దాదాపు 8 లక్షల మంది కౌమార బాలికలు లబ్ధి పొంద నున్నట్లు సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు తెలిపారు. 6 నుంచి 10వతరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ, ఆరోగ్యం, శ్రేయస్సు,వ్యక్తిగత భద్ర తపై నిర్మాణాత్మక వర్క్‌షాపులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

# తిరుపతి జిల్లాలో 13 ప్రైవేట్ బస్సులు స్వాధీనం

### 27 బస్సులపై కేసులు

**తిరుపతి,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చేలా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సామర్థ్యం, అగ్నిప్రమాదాల బారినుండి కాపాడేపరికరాలు , ఎఫ్‌సి వంటివాటిపై తిరుపతి జిల్లా రవాణాశాఖ, పోలీసు అధికారులు ఆదివారం ఉదయం దాడులు చేశారు. ఉదయం 5గంటలనుండి 10గంటల వరకు తిరుపతి జిల్లావ్యాప్తంగా చేపట్టిన ఈ దాడుల్లో నిబంధనలు పాటించని,కనీస భద్రత చర్యలు తీసుకోని13 ప్రైవేట్ బస్సులను స్వాధీనంచేసుకున్నారు. నిబంధనలు, ఇతరత్రా రవాణాశాఖ నిబంధనలు లేని 27 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు తిరుపతి జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. బస్సులకు సంబంధించిన ప్రధాన




ధృవపత్రాలపైమాత్రమేగాకుండా వాహనంలో ప్రయాణీకుల భద్రత, వారి సురక్షితానికి సాంకేతికఅంశాలపై దృష్టి సారించామన్నారు. 2019 ఏప్రిల్ తరువాత రిజిస్ట్రేషన్ అయిన బస్సులకు ఎఫ్‌డిఎఎస్ ఉండాలని, 2023 తరువాత రిజిష్టర్ అయిన బస్సులకు ఎఫ్‌డిఎస్ఎస్ ఉండాలన్నారు. యజమానులు ఈ విషయాన్ని గమనించి బస్సులను మంచి సామర్థ్యంతో, అన్ని రకాలుగా సురక్షిత ప్రయాణంగా నడపాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ భక్తవత్సలం, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమ ఆచారి,ఎంవిఐలు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, ఆంజనేయ వర్మ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,అక్టోబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆస్పత్రిలో వైద్యసిబ్బంది విధుల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల ఆవాశితుల ఆశ్రిత సహా యక శిబిరాల్లో పూర్తి స్థాయిలో ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.తుపాను నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సన్నద్ధతపై వరుసగా రెండవ రోజు మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత



అనుభవాల దృష్ట్యా గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి సూచించారు. తుఫాన్ అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా అత్యవసర స్పందన బృందాలతో పర్యవేక్షించాలని, అత్యవసర సేవలు,మందులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిస్థితులు కుదుటపడేవరకు వైద్యులు,పారామెడికల్ సిబ్బంది తాము పనిచేసే ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకునేలా జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో ఎపిడమిక్ సెల్‌లు ఏర్పాటు చేసామని,మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. లంక గ్రామాలు,పల్లపు ప్రాంతాల్లోని గర్భిణుల్ని ముందే ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని, అత్యవసర పరిస్థితుల్లో 108,ఫీడర్ అంబులెన్స్‌ల రాకపోకలకు మ్యాపింగ్ చేయాలని చెప్పారు. జనరేటర్లు సిద్దంగా ఉండాలని అస్పత్రుల సూపరిం టెండెంట్లు వైద్యాధికారులను ఆదేశించారు.

## టార్పాలిన్లు రైతులు వాడుకోవచ్చు: మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణ కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లు,తాళ్ళు,ఇసుక సంచులు,ప్లాస్టిక్ షీట్లు అందుబాటులో ఉన్నాయని...రైతులు వాటిని ఉపయోగించుకోవచ్చని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. తుఫాను షెల్టర్లు,అవసరమైన చోట్ల ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో సరిపడా ఆహార నిల్వలు సిద్ధం చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. 'మొంథా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు సన్నాహక చర్యలపై ఆయన వివిధ విభాగాలతో సమీక్షించారు. 'జిల్లాల సంయుక్త కలెక్టర్లు, రైతులకు ఇబ్బంది



లేకుండా చూడాలి,ఇప్పటికే 1500 రైస్ మిల్లుల్ని రైతు సేవా కేంద్రాలకు అనుసంధానించాం. తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు తగిన చోటును అందుబాటులోకి తేవాలి. అధిక తేమ పేరుతో రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దని మిల్లర్లను కోరాం. వారికి అవగాహన కల్పించేలా సంయుక్త కలెక్టర్లు భాధ్యత తీసుకోవాలి'అని సూచించారు. 'కోస్తాలోని అన్ని రేషన్ దుకాణాలకూ 26 లోగా నిత్యావసరాల సరఫరా పూర్తవుతుంది. సత్వర రవాణాకు వీలుగా జీపీఎస్ ట్రాకింగ్ నుంచి మినహాయింపు ఇచ్చాం.ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చర్చించి ఎల్‌పీజీ,పెట్రోల్,డీజిల్ నిల్వలను అవసరం మేరకు సిద్ధం చేశాం. టెలికం టవర్లు,ఆస్పత్రులు, కంట్రోల్‌రూంలు, తుఫానుషెల్టర్లను ఆందుబాటులో ఉంచుతున్నాం' అని మనోహర్ తెలిపారు. రైతులకు పౌర సరఫరాల శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## బిసి హాస్టళ్ల వార్డెన్లు, ఎంజెపి స్కూళ్ల ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సవిత

**విజయవాడ.అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ ను దృష్టిలో పెట్టుకుని బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి తీరం దాటనున్న నేపథ్యంలో వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలని, విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయాలని ఆదేశించారు. మారిన వాతావరణం నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని స్పష్టంచేశారు. బయట



ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతిం చొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చి లైట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాల న్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు. జిల్లా స్థాయిలో డీబీసీడబ్ల్యూవోలు, రాష్ట్ర స్థాయిలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలత హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను నిరంతరం పర్యవేక్షి ంచాలని మంత్రి సవిత ఆదేశించారు.

## ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో వరుస మరణాలు తీవ్ర ఆందోళనకరం

### ఇది మన్యంలో జరుగుతున్న మరణ మృదంగమే

### మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.50లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి: పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆదివాసీ ఆవాశాల్లో(ఎజెన్సీ)ని ఆశ్రమ పాఠశాలల్లో బిడ్డల వరుస మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.ఈ పాఠశాలల్లో 25 మందికిపై విద్యార్దులు మృతి చెందితే ప్రభుత్వ మీన మీసాలు లెక్కిస్తుందన్నారు.ఈ



మేరకు పీసీసీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.కురుపాం ఘటన తర్వాతైనా ప్రభుత్వం నిద్రమత్తు వీడకపోవడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. మన్యం జిల్లా హడ్డుబంగి పాఠశాల విద్యార్థిని మృతి కూటమి ప్రభుత్వం చేసిన వరుస హత్యనేన్నారు. .గురుకులాల్లో పిల్లల జీవితాలను గాల్లో దీపాలుగా మార్చారు. ఏజెన్సీ ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా పట్టించుకొనే దిక్కులేదు. చంద్రబాబు 16 నెలల పాలనలో 21 మంది బిడ్డలు చనిపోయారంటే ప్రభుత్వం వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.వారి మృతదేహాలపై పాలన సాగుతున్నట్లు లెక్క అన్నారుజ.వరుస మరణాలు కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.గిరిజన సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు. వసతి గృహాల్లో గిరిశిఖర బిడ్డలకు ఏది పెట్టినా అడగరని ప్రభుత్వానికి అలుసు అన్నారు. ఒక్క రూంలో 100 మందిని కుక్కినా నోరు మెదపరని ధీమాతో ఉన్నారన్నారు. ఇప్పటిదాకా 21 మంది బిడ్డలను పొట్టన పెట్టుకున్నందుకు ఆ కుటుంబాలకు రూ.50 లక్షలచొప్పున పరిహారం అందించాలన్నారు. సంక్షేమ బడుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టండన్నారు. మీ నిర్లక్ష్యంతో బిడ్డలను చంపి ఆ పాపాన్ని మూటకట్టుకోకండని హితవు చెప్పారు.

## తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై కలెక్టర్ సమీక్ష

**గన్నవరం(కృష్ణా), అక్టోబరు 26, ప్రభాతవార్త :** తీవ్రతుఫాన్ 'మొంథా' ముందస్తు జాగ్రత్తలపై కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. ఆదివారం కలెక్టరేట్‌నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా డివిజనల్, మండలస్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్‌కి వరదలకు తేడా ఉందని, వరదలు కేవలం కొన్ని ప్రాంతాలకు పరిమితం అవుతాయని, కాని తుఫాన్ వల్ల జిల్లా మొత్తం ఎఫెక్ట్ అవుతుందన్నారు. ప్రస్తుతం మెంతా తుఫాన్‌ను తీవ్ర తుఫాన్‌గా వాతావరణశాఖ అధికారులు ప్రకటించారని, దీని ప్రభావం జిల్లాపై ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 100కిలోమీటర్లకు పైగా వేగంతో ప్రచండగాలులు వీచే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈనెల 27 వతేదీ నుండి 29వరకు అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పల్లపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పునరావాసశిబిరాలు ఏర్పాటు చేసి తుఫాన్ బాధితులకు ఆహారం, తాగునీరు అందించాలని ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఫ్యాన్లు తగినన్ని మురుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, దోమలు





చల్లపల్లిలో సెల్ టవర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

నివారణకు మస్కిటో కాయిల్స్ సిద్ధంచేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, జనరేటర్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పునరావాసశిబిరాల వద్ద ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్‌కి ఇబ్బందులు లేకుండా సెల్‌ఫోన్‌లు నిరతంరాయంగా పనిచేసేలా సెల్యూలార్ సంస్థల ప్రతినిధులకు పలు సూచనలిచ్చారు. పెట్రోల్‌బంకుల్లో ఆయిల్ నిల్వలు ఉండేలా తగు జగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలకు కాజ్‌వేలు పొంగి పొర్లే అవకాశం ఉందని, ఇటువంటి కాజ్‌వేల వద్ద రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా క్షేత్రస్థాయిలో చల్లపల్లిలో సెల్‌టవర్‌లతోపాటు, జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

## 'మొంథా'ను ఎదుర్కొనేందుకు సిద్ధం


### 144 రిలీఫ్ కేంద్రాలు: కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాను నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో వివరించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సి టివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 25న తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఈ కేంద్రాలను పరిశీలించారని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా కార్యాచరణలోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు. 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. తుఫాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే



తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించామని, అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారికి రవాణా సౌకర్యంతో ఆసుపత్రికి అనుసంధానం పూర్తి చేసినట్లు తెలిపారు. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని, అలాగ్ 40వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచామ న్నారు సోమశిల, కండలేరు ప్రాజె క్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్ టైమ్‌లో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవ ర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశామని చెప్పా రు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ (ఎస్‌డిఆర్ఎఫ్) బృందం, కావలిలో ఒక ఎస్‌డిఆర్ఎఫ్ (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాన్ని సిద్ధంగా ఉంచామన్నారు.

# తిరుమల సమాచారం



## జలాశయాలకు గంగాహారతి

### నిండుకుండలా నీరుచేరడం శుభపరిణామం:టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జలాశయాలకు నీరు రావడం ,నిండుకుండల్లా తలపించడం శుభపరిణామమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. డ్యామ్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ,నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగాన్ని ఆయన అభినందించారు. ఇటీవల కురిసిన వరదలతో తిరుమలలోని ఐదు జలాశయాలకు భారీగా నీరుచేయడం, గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనంలు పూర్తిగా నిండిపోయాయి. ఆదివారం ఉదయం పాపవినాశనమ్ జలాశయంలో గంగమ్మతల్లికి గంగాహారతి ఇచ్చారు. పసుపు,కుంకుమ, పూలు, పండ్లు నివేదించి పూజలుచేశారు. అనంతరం గంగమ్మతల్లికి నమస్కరించుకుని భక్తుల తాగునీటి అవసరాలకు ఎప్పుడూ ధోకాలేకుండా చూడాలని వేడుకున్నారు. కుమారధార, పసుపుధార తీర్థాలు కొంతమేర నిండాల్సి ఉందని తెలిపారు. భక్తులకు అవసరాల కోసం తిరుమలకు 50లక్షల గ్యాలన్లు నీరు కావాలని, కల్యాణిడ్యామ్ నుండి 25లక్షల గ్యాలన్లు వస్తుందన్నారు. జలాశయాలన్నీ నిండటంతో 250 రోజులు నీటిఅవసరాలకు సరిపడే నీటీనిల్వలు తిరుమలలో ఉన్నాయన్నారు. గంగమ్మతల్లి చల్లని దీవెనలతో గంగాహారతి ఇవ్వడం జరిగిందన్నారు. గడచిన 11నెలల్లో టిటిడి ట్రస్ట్‌లకు 918కోట్లు రూపాయలు విరాళాలు వచ్చాయని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు సుబ్రమ ణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్,శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాధం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఉద్యోగులు పాల్గొన్నారు.

## లోకక్షేమం కోసం కార్తికమాస హోమాలు

**తిరుమల,అక్టోబరు26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా చేపట్టిన సుబ్రమణ్యేశ్వరస్వామి హోమం ఆదివారం ఉదయం పూర్తయింది. సోమవారం దక్షిణామూర్తిహోమం జరగనుంది. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా యాగశాలలో పూజ, హోమం, లఘు పూర్ణాహుతి,నివేదన,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. అనంతరం వల్లీదేవసేన



సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ హోమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో కేంద్రబోర్డు పన్నుల డైరెక్టర్ రవి అగర్వాల్



**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** సెంట్రల్ బోర్డ్‌ఆఫ్‌డైరెక్టర్ ట్యాక్సెస్(సిబిడిటి) ఛైర్మన్ రవిఅగర్వాల్ ఆదివారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు పలువురు సినీప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీనటుడు సుధీర్‌బాబు దంపతులు, బలగం డైరెక్టర్ వేణు, సురేఖవాణి కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు.వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి తిరుమలదేవి



**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ తిరుమలదేవి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం ఉదయం మరోసారి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కుప్పంలో రూ. 2203 కోట్లతో కొత్త పరిశ్రమలు

### రేపు సిఎం చంద్రబాబునాయుడుచే వర్చువల్‌గా శంకుస్థాపన



**కుప్పం, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పాన్ని దేశంలోనే ఓ ఆదర్శ నియోజకవర్గంగా మార్చుతానని ప్రకటించి ఆ దిశగా ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పంలో మరోకొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనున్నారు. కుప్పం ప్రాంత అభివృద్ధిలో ఈ చరిత్ర మరోమైలు రాయిగా నిలిచిపోనుంది. ఏకంగా రూ2203కోట్ల రూపాయల పెట్టుబ డులతో ముందుకు వచ్చిన ఏడు పరిశ్రమల నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శ oకుస్థాపన చేయను న్నారు. దీ ంతో కుప్పం ప్రాంతంలో భారీ పరిశ్ర మలు రావడంతో పాటు 22వేలమందికి ఈ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు లభిం చనున్నాయి.

**కుప్పానికి వచ్చిన భారీ పరిశ్రమలు :** ఆదిత్య బిర్లా గ్రూప్ రూ586కోట్ల పెట్టుబడులతో ఐ-ఫోన్ విడిభాగం తయారీకి ముందుకు వచ్చింది.ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ 525 కోట్లతో పరిశ్రమ నిర్మించనుంది. అలాగే ఎస్‌విఎఫ్ సోయా సంస్థ 372.8కోట్లు పెట్టుబడులు పెడుతోంది. మదర్ డెయిరీ సంస్థ 260 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమ ప్రారంభించనుంది. శ్రీజ మిల్క్ డైరీ ప్రొడక్ట్ కంపెనీ 233 కోట్లతో పరిశ్రమ ఏర్పాటుచేస్తోంది. ఇక తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన ఇ -రాయిస్ సంస్థ కుప్పంలో ఎలక్ట్రిక్ ఇ-ఆటోలు,టువీలర్ల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ఈ సంస్థ 200కోట్లు పెట్టుబడి పెడుతోంది. అలాగే అలీప్ సంస్థ 26.7కోట్లతో మహిళా శక్తి భవన్ నిర్మించనుంది. ఈ సంస్థలన్నీ 2027 మార్చి నాటికి తమ ఉత్పత్తులు మొదలుపెట్టేలా యాక్షన్ ప్లాన్ రూపొందించారు.

27 -10 pg4.qxd:27 -10 pg4.qxd 1/1/02 6:01 AM Page 1



వార్త

మనిషి తన ధనాన్ని బుద్ధిగా మార్చుకుంటే దొంగలెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.

న-పాస్కల్

# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం !

ఇంత క్రితమే ఎనిమిది యుద్ధాల్ని ఆపినట్లు ప్రకటించుకున్న ట్రంప్ మహాశయుడుతాజాగా తానే మరో యుద్ధానికి సకలసన్నాహాలు చేస్తున్నారు. ఒక అగ్రదేశం ఓ చిన్న దేశం మీద చేసే సమరాన్ని యుద్ధకాంక్ష అంటారో, ప్రతీకార జ్వాల అనాలో, లేదా వెనిజులాను మందలించడానికే అనుకోవాలో ఈ యుద్ధ పర్యవసానం చెబుతుంది. వెనిజులాలో మాదక ద్రవ్యాల దందా జరుగుతున్నందునే ఆదేశానికి గట్టిగా బుద్ధి చెప్పాలనుకున్నట్లు ట్రంప్ కొద్ది రోజుల క్రితమే బహిరంగంగానే హెచ్చరించారు. ఆయన మెదడులో ఇలాంటి ఆలోచన వచ్చిందంటే అదితక్షణమే అమలు చేయాలనుకుంటారు. ఇప్పుడదే జరిగింది. ప్రపంచంలో ఏ దేశాన్నైనా సుంకాల విధింపు హెచ్చరికలతో గడగడలాడించే ట్రంప్ దేనికీ వెనుకాడడం లేదు. అవతలిది మిత్ర దేశమా? శత్రు దేశమా అని ఆలోచించే పనిలేదు. అమాంతం విరుచుకుపడడమే. అనుకున్నదే తడవుగా ఆయన కరేబియన్ సముద్రంలోకి విమాన వాహన నౌకను పంపారు. అమెరికా తమ దేశంపై యుద్ధాన్ని ప్రకటించి ఆందోళన సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ నెత్తీనోరు మొత్తుకుంటున్నాడు. అయినా ఆ దేశంలో ఉన్న మాదక ద్రవ్య స్మగ్లర్లను మట్టుబెట్టకుండా వెనుకడుగు వేయబోమని పెంటగాన్ నుంచి హెచ్చరిక వెళ్లింది. ఇప్పుడా రెండు దేశాలమధ్య తీవ్రస్థాయి ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ విషయమై మదురో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ అగ్రరాజ్యాం సృష్టించే యుద్ధాన్ని తాను నివారించగలనని బీరాలు పలికాడు. తమ దేశంలో నిజంగానే మాదకద్రవ్య స్మగ్లర్లు ఉంటే వారిని నిర్మూలించేందుకు ప్రయత్నించాలే తప్ప అమెరికాతో తలపడడం దుస్సాహసమే అవుతుంది. దీనికితోడు తాను వెనిజులాపై యుద్ధ ప్రకటన చేయడానికి అమెరికన్ కాంగ్రెస్ అనుమతి అవసరం లేదంటూ ట్రంప్ స్వయంగా చేసిన ప్రకటనను బట్టి అమెరికాను ఎట్టి పరిస్థితుల్లోనూ వెనిజులాపై సమరం తప్పదని అర్థమైపోయింది. ఈ పరిస్థితిలో మరో యుద్ధమో, శాంతిఒప్పందమో ఈ ప్రపంచం ఎదురుచూడనున్నది. లాటిన్ అమెరికాలో 'నార్కో టెర్రరిస్టులపై పోరు పేరుతో ఈ యేడాది మొదట్లోనే ఈ సైనిక ఆపరేషన్‌ను ప్రారంభించారు. అప్పట్నించి వెనిజులాను లక్ష్యంచేసుకుని కరేబియన్ ప్రాంతంలో ఒకవిమాన వాహన నౌక, ఎనిమిది యుద్ధనౌకలు, పలు ఎఫ్ 35 స్టెల్ ఫైటర్ జెట్‌లను మొహరించారు. తాజాగా వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న ట్రైనిడాడ్, టొబాగోతో కలిసి అమెరికా విస్తృత నౌకాదళ విన్యాసాలు నిర్వహిస్తోంది. అంతేకాదు చిన్న పామునైనా పెద్దకర్రతో ఎదుర్కోవాలన్న ధోరణిలో అమెరికా ఈ ఆదివారంనుంచి 30వ తేదీ వరకు యుఎస్‌ఎస్ గ్రేవ్లీ ఆన్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో నిలిపి ఉంచి అమెరికా మెరైన్ల చేత ఆప్రాంత దళాలకు శిక్షణనివ్వనుంది. సైనిక బలగాల రీత్యా వెనిజులా అంత బలమైనది కాదు. ఆ దేశమే సామాజిక ఆర్థిక పతనం అంచున విలవిల్లాడుతోం ది. అక్కడి నుంచి గత కొన్నేళ్లుగా 7.3 మిలియన్‌లకు పైగా ప్రజలు సామూహిక వలసలు వెళ్లిపోయారు. అదే దేశంలో జీవన ప్రమాణాల పతనం కూడా జరిగిందన్న ఆరోపణలున్నాయి. అధిక ద్రవ్యోల్బణ రేటుతో బలహీనపడింది. వ్యవస్థీకృత నేరాలకు వెనిజులా పెట్టింది పేరు. ఆ దేశాన్ని సరైనదారిలో ఆదేశ పాలకులు నడిపించలేకపోతున్నారన్నది అక్షర సత్యం. ఈ నేపథ్యంలో యు.ఎస్ ఈ దేశం మీదెన్నో ఆంక్షలు పెట్టింది. కానీ అమెరికాతో వెనిజులా కలిసి రాలేదు. మాదకద్రవ్య స్మగ్లర్లను ఏరివేస్తే వెనిజులకు అమెరికా నుంచి అవసరమైన ఆర్థిక భరోసా లభించి ఉండేదికానీ అధ్యక్షుడు మదురో ఆ దిశగా ఆలోచించడంలేదు. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలున్న దేశం. గతంలో అమెరికా కూడా ఈ చమురుపైనే ఆధారపడి ఉండేది. కానీ ఇప్పుడు కాదు హ్యూగో ఛావెజ్ అధ్యక్షునిగా ఉన్నప్పటినుంచే అమెరికాకు వెనిజులాకు పొత్తు పొసగలేదు. వెనిజులా సోషలిస్టు దేశంగా పేరుబడింది. అమెరికా పెట్టుబడిదారీ దేశం. అంతేకాదు మదురో ప్రభుత్వాన్ని అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలపై అమెరికా విమర్శించడంలో వారి మధ్య దూరం మరింతగా పెరిగింది. అలావారివి కలవని దారులయ్యాయి. దీనికితోడు ఈ మధ్య జరిగిన పరిణామాల్లో వెనిజులా అధ్యక్షుడు తనకు వ్యతిరేకంగా ప్రజల్లోంచి ఉద్యమాన్ని తెచ్చిన విపక్షనేత మరియా కోరినా మచాడోకి నోబెల్ బహుమతి ఇవ్వడం కూడా మదురోకి రుచించలేదు. ఆమెను ఆ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవతరించిన ఉద్యమకారిణిగానే భావిస్తారు. దాదాపు ఆమె అజ్ఞాతంలో ఉంది. అయితే 'నోబెల్' కోసం పోటీపడిన డొనాల్డ్‌ట్రంప్ చివరకు తనమద్దతుదారుకే ఆ ప్రైజ్ దక్కిందని సరిపెట్టుకున్నారు. కాగా మదురో మాత్రం వెనిజులా సరిహద్దుల్ని మూసివేసి పొరుగు దేశాలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. ఇదంతా మరియా కొరినా మచాడోకి 'నోబెల్'ప్రకటించినందుకే నైజీరియాకు అన్నిరకాలసౌహార్ద సంబంధాలను ఆపేశారు. తన పాలనలో పూర్తిస్థాయి అణచివేతకే మదురో పాల్పడ్డారు. పైగా పెంటగాన్‌కి ఎదురు తిరిగిన కారణంగానే యుద్ధ వాతా వరణం నెలకొంది. అమెరికా మీద తలపడగలమన్న అహంకారంతో మదురో ప్రవర్తించడం వెనిజులా దేశానికి ఏమాత్రం మంచిదికాదు. ఇలా రాగద్వేషాల మధ్య తన సొంత దేశ ప్రజల సంరక్షణను సౌభాగ్యాన్ని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నందున అమెరికా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తిలేదు. మరో యుద్ధాన్ని చూస్తామేమో!

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు. ఎమర్సన్

సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు.



సోక్రటీస్

# భారత్ విదేశాంగ విధానంలో స్పష్టత రావాలి!

*భారత్ తన ప్రాభవాన్ని నిలుపుకోటానికి నైతికంగా విధానపరంగా ముందుండటానికి గల పరిస్థితులు అర్థమయ్యేలా స్పష్టం చేసినప్పుడే భారత విదేశాంగ విధానానికి ఒక అర్థమూ, ప్రయోజనమూ ఉంటుంది. రష్యా చమురు దిగుమతులను కప్పిపెట్టలేం. అదే విధంగా అంతర్జాతీయ విధానాలలో అవలంబిస్తున్న వైఖరిని దాచుకోలేం. ప్రతి సమస్యలనూ హేతుబద్ధతతో విడదీసి తగ్గ రీతిలో భారత్ స్పందన ఉంటుందని తేటతెల్లం చేయాలి. స్పష్టపర్చాలి. అప్పుడే భారత్ పోరాటం ఉగ్రవాదుల మీద, తాలిబన్లను నైతిక విలువలకు కట్టుబడి ఉండే విధంగా మనప్రోత్సాహం మన పాత స్నేహ దేశం రష్యాను వదులుకోలేం అని, చైనా దగ్గరి తనాన్ని సమయానుకూలంగా గుర్తించగలమని అంతర్జాతీయ వ్యవహారాల్లో మన శైలి మనకే సొంతమని గ్లోబల్ వ్యవస్థ గుర్తిస్తుంది. అగ్రరాజ్యాల సరసన నిలబెడ్తుంది.*



రావులపాటి సీతారాంరావు

ప్రసిడెంట్ ట్రంప్ వేస్తున్న రాజకీయ పిల్లి మొగ్గలను బాహాటంగా ప్రపంచ నాయకులు ఎత్తి చూపాలని చాలా మంది పేరు గాంచిన జర్నలిస్టులు, ఎనలిస్టులు భావిస్తున్నారు. సహజంగానే వారు సెన్సేషనల్ విషయాలను ఎత్తిచూపుతారు. అయితే ఒక ప్రపంచ నాయకుడు చరిత్రలో ఇంత వరకూ ముఖ్యమైన రాజకీయ, దౌత్య ప్రకటనలను మార్చి మార్చి చెప్పలేదనేదే వారు సంఘటితంగా చెబుతున్న మాట. భారత్‌కు సంబంధించినంత వరకు విదేశాంగ విధానం, చమురు దిగుమతల విషయంలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా భారత్ ఇక రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకోదని ప్రకటించిన విషయం నమ్మాల్నో, వద్దో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం నిర్దిష్టంగా అవునని, కాదని ఏదీ అనకపోవడంతో సందిగ్ధత నెలకొన్నది. పైగా ట్రంప్ మొహమాటం లేకుండా ప్రధాని మోడీ 'రష్యా నుంచి మేము ఆయిల్ కొనమనిహామీ ఇచ్చారని' చెప్పినా స్పష్టమైన ఖండనలేదు. ట్రంప్ అంతటితో ఊరుకోకుండా ఇక చైనా కూడా రష్యా నుంచి కొనకుండా ఒప్పుకొనే కార్యక్రమం చేయాలని అని అది కూడా తన భుజాలపై వేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తనే ఆపు చేసానని, కాల్పుల విరమణ తన ప్రభుత్వం గంటల తరబడి అర్థరాత్రి చర్చలు చేయటం వల్లనే అని కూడాఅన్నారు. ఈ విషయాన్ని మాత్రం మన విదేశాంగ శాఖ దాదాపు ఖండించినంత పని చేసి ప్రపంచానికి ట్రంప్ వాస్తవాలు చెప్పటం లేదన్న సంకేతం ఇవ్వగలిగింది. అయితే రష్యా దగ్గర భారత చమురు కొనటం కానీ కొనకపోవటం కానీ స్పష్టపర్చకపోవడం వల్ల అనేక సందేహాలకు దారితీస్తున్నది. ఆపరేషన్ సిందూర్ తర్వాత 'సీజ్‌ఫైర్' విషయంలో కానీ రష్యా నుంచి చమురు దిగుమతి విషయంలో కానీ ట్రంప్ చేసిన ప్రకటనలను నిర్ద్వంద్వంగా త్రోసి పుచ్చకపోవడంతో భారత్ ఇరుకున పడ్డట్లు అయింది. భారత్ విదేశాంగ విధానం సున్నిత దశలో ఉంది. ట్రేడ్ అగ్రిమెంట్ల విషయంలో అమెరికాతో ఒప్పందం కుదురుతుందన్న ఆశలో అమెరికాను బాహాటంగా ఖండించలేని పరిస్థితి. ఆసియా ఖండంలో చైనాతో సంబంధాలు మెరుగుపడుతున్న దశలో అమెరికాకు దగ్గరగా ఉన్నట్లు ఇచ్చే ఏ సంకేతం ప్రస్తుత పరిస్థితులలో మేలు చేకూర్చదు. భారత ద్వైద్వీ భావంలో ఉన్నట్లు ప్రపంచ దేశాల్లో అనుమానం బలపడకముందే దౌత్యపరంగా భారత్‌ను సరిగ్గా అర్థం చేసుకొనే పరిస్థితిని, దానికి తగ్గట్లు బలమైన చర్యలు తీసుకోక తప్పదు. ఇటువంటి పరిస్థితుల లోనే విదేశాంగ నిపుణులు సమయోచితమైన సలహాలతో భారత్‌కు నష్టంకలగకుండా గట్టెక్కించాలి. ఆసియాలో బాలెన్స్ ఆఫ్ పవర్‌ను కాదనలేని పరిస్థితిలో భారత్ ఉందని ప్రపంచ దేశాలకు స్పష్టపర్చక తప్పదు. ప్రతి దేశమూ ఇలాంటి పరిస్థితులు ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కొన్న చరిత్ర ఉంది. ఎప్పటికేది అవసరమో అప్పుడు ఆ అవసరానికి అనుగుణంగా ఏ దేశమైనా స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించక తప్పదు. అది దేశానికి సంబంధించిన ధర్మం కూడా. భారత్ సున్నిత పరిస్థితిని అర్థం చేసుకొనేట్లు



విదేశాంగ శాఖ చర్యలు చేపట్టే మిత్ర దేశాలు భారత్ విధానాలను కాదనవు. అమెరికా, చైనాల విషయంలో భారత్ విధానాలకు అనుగుణంగా మిత్ర దేశాలను న్యూట్రలైజ్ చేయక తప్పదు. డొనాల్డ్ ట్రంప్ ఎంత కాదన్నా, తన దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నంలో ఇతర దేశాలకు తిక్క వ్యవహారం అనిపించినా, షాకింగ్ నిర్ణయాలతో దేశంలోని కొందరి గాఢాభిమానాన్ని పొందగల్గుతున్నారు. ఎవరైనా వారి దేశం బాగోగుల కోసం పాటుపడుతున్నప్పుడు ఆ నాయకుడిలోని ఇతర లోపాలను పెద్దగా తప్పుపట్టరు. అలజడులతో, ఘర్షణలతో సతమతమవుతున్న ఇజ్రాయెల్ పాలస్తీన్‌ల మధ్య గాజా ప్రాంతం నిప్పులకొలిమిగా మారింది. చర్చల పేరుతో ట్రంప్ ఆ కుంపటిని ఆర్పే ప్రయత్నం చేస్తున్న వైఖరికి, యు.యస్‌లో రిపబ్లిక్, డెమోక్రటిక్ సభ్యులతోసహా విమర్శించడానికి వెనుకాడక తప్పని పరిస్థితిని కలిగించడం ఇతర దేశాలు కూడా ఆసక్తిగా తిలకిస్తున్నాయి. భారత్ విదేశాంగ శాఖ ఇలాంటి ట్రంప్ తెగింపు చర్యలకు జవాబుగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవటం కష్టమే. భారతదేశంలో ట్రంప్ విధానాలూ, ప్రవర్తన నవ్వు కలిగిస్తున్నా, అంతటి శక్తివంతమైన దేశాధ్యక్షుడి చర్యలను తిప్పికొట్టలేని పరిస్థితి. రష్యా చమురు విధానాలను, భారత్ దిగుమతుల వ్యవహారాన్ని ఒక్కమాటతో పరిష్కరించేదిశగా, విదేశాంగ శాఖ కనుగొనటం కష్టమే. అదే విధంగా టారిఫ్ విషయాలల్లో రోజుకోమాటతో చైనాతో ఒక విధంగా, భారత్‌తో మరో విధంగా కావాలని వ్యవహరించటం కూడా ఇబ్బందికరంగానే మారింది. పైగా భారత్ చైనాతో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకుంటున్న దశలో తొందరపడి చైనాను ఈ రకమైన ట్రంప్ విధానాన్ని తప్పుపట్టి, దూరం చేసుకోలేం. వెనుక గొయ్యి, ముందు నుయ్యి ఉన్న పరిస్థితిని ప్రధాని మోడీ గమనించి నిశ్శబ్ద నిర్ణయాలతో స్పష్టత ఇచ్చే ప్రయత్నం వైపు మొగ్గుచూపొచ్చు. ప్రపంచ దేశాలు, భారత్, పాకిస్థాన్ ఉగ్రవాదుల చర్యలను తిప్పికొట్టిన విధానాన్ని హర్షిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తించి భారత్‌ను అగ్రదేశ స్థాయిలో ఉంచడానికి తలూపే పరిస్థితికి వస్తున్నాయి. ఇజ్రాయిల్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూనే ఇస్లామిక్ దేశాలను దూరం చేసుకోటానికి భారత్ సిద్ధంగా లేదు అన్న వ్యవహార శైలిని విదేశాంగ శాఖ ప్రదర్శిస్తున్నది. పాకిస్థాన్ వెనుక ఉండి, నిన్న మొన్నటి దాకా అన్నిరకాల సహాయ సహకారాలు అందించిన చైనా వైఖరిలో మార్పు, రష్యా, ఉక్రెయిన్ గొడవలను పక్కన పెట్టి భారత్‌కు దగ్గరగా వచ్చేందుకు ప్రదర్శిస్తున్న ఆసక్తి, భారత్‌ను ఇంత కష్టదశలోనూ ఒక మెట్టుపైకి ఎగ్రబాకేట్లు చేసింది. చైనా, రష్యా భారత్ కూటమి ప్రారంభ ఆరంభ దశలో ఉండటంతో అమెరికా వ్యవహారశైలిలో మార్పు తప్పని పరిస్థితి. భారత్ తన ప్రాభవాన్ని నిలుపుకోటానికి నైతికంగా విధానపరంగా ముందుండటానికి గల పరిస్థితులు అర్థమయ్యేలా స్పష్టం చేసినప్పుడే భారత విదేశాంగ విధానానికి ఒక అర్థమూ, ప్రయోజనమూ ఉంటుంది. రష్యా చమురు దిగుమతులను కప్పిపెట్టలేం. అదే విధంగా అంతర్జాతీయ విధానాలలో అవలంబిస్తున్న వైఖరిని దాచుకోలేం. ప్రతి సమస్యలనూ హేతుబద్ధతతో విడదీసి తగ్గ రీతిలో భారత్ స్పందన ఉంటుందని తేటతెల్లం చేయాలి. స్పష్టపర్చాలి. అప్పుడే భారత్ పోరాటం ఉగ్రవాదుల మీద, తాలిబన్లను నైతిక విలువలను కట్టుబడి ఉండే విధంగా మనప్రోత్సాహం మన పాత స్నేహదేశం రష్యాను వదులుకోలేం అని, చైనా దగ్గరి తనాన్ని సమయానుకూలంగా గుర్తించగలమని అంతర్జాతీయ వ్యవహారాల్లో మన శైలి మనకే సొంతమని గ్లోబల్ వ్యవస్థ గుర్తిస్తుంది. అగ్రరాజ్యాల సరసన నిలబెడ్తుంది.

# కాంట్రాక్టు కార్మికులను పట్టించుకునేదెవరు?

ఆళవందార్ వేణు మాధవ్

ఒక డేటా ప్రకారం 2023-24లో భారతదేశ వ్యవస్థీకృత తయారీ రంగంలోని మొత్తం ఉద్యోగులలో కాంట్రాక్ట్ కార్మికులు 42శాతం ఉన్నారు. 1999-2000లో, వ్యవస్థీకృత తయారీ రంగంలో మొత్తం ఉపాధిలో కాంట్రాక్ట్ కార్మికులు 20శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉండేవారు. కాంట్రాక్ట్ లేబర్ అంటే ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్టర్ ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవడమే. ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో కాంట్రాక్ట్ కార్మికుల వినియోగం పెరిగింది. వాహనాల ఉత్పత్తి, నిర్మాణం, మైనింగ్, టెలికమ్యూనికేషన్స్, ఇంధనం, విద్యుత్, నీటి సరఫరా, రిటైల్ సేవలు, ఐ.టి, బిపిఓలు, ఆరోగ్య సేవలు, విద్య మొదలైన సేవలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అనేక బహుళజాతి కంపెనీలలో 50 శాతం కంటే ఎక్కువ మంది కార్మికులు కాంట్రాక్టుపై పని చేస్తున్నారు. వారు వివిధ కాంట్రాక్టర్ ఏజెన్సీల ద్వారా నియమించబడ్డారు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా లేదా ఫిక్స్‌డ్ టర్మ్ ఒప్పందాలపై కాంట్రాక్టుపై కార్మికులను నియమించబడతారు. కాంట్రాక్ట్ కార్మికుల వినియోగాన్ని నియంత్రించే లక్ష్యంతో కాంట్రాక్ట్ లేబర్ (నియంత్రణ, రద్దు) చట్టం 1970 ఆమో దించబడింది. కోర్ కార్యకలాపాలలో భాగం శాశ్వత స్వభావం లేని పనికి మాత్రమే ఉంటుందని చట్టం స్పష్టంగా పేర్కొంది. అయితే, వాస్తవికత ఏమిటంటే ఈ చట్టం బహిరంగంగా ఉల్లంఘించబడుతుంది. కాంట్రాక్ట్ కార్మి



కులను కోర్ కార్యకలాపాలలో శాశ్వత పనికోసం నియమిస్తారు. ఐటీ రంగంలో ఉద్యోగులను ప్రాజెక్ట్ మేనేజర్లుగా ప్రకటించడం ద్వారా వారికి కార్మికులుగా వారి హక్కులను నిరాకరిస్తున్నారు. 2010 నుండి, కేంద్రం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగవ తరగతి ఉద్యోగాలకు సంబంధించిన అన్ని నియామకాలను నిలిపివేసాయి. సాంప్రదాయకంగా నాలుగవ తరగతి ఉద్యోగులు చేసే హౌస్ కీపింగ్, నిర్వహణ, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్ట్ కార్మికులను నియమించడం ద్వారా నిర్వహిస్తున్నారు. ఆరోగ్య, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మిడ్‌డే మీల్ కార్మికులు వంటి అనేక ప్రభుత్వ పథకాలలో పనిచేసే కార్మికులు, జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్ కార్మికులు, విద్యా సంస్థలలో శాశ్వత పనులు చేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఈ కార్మికులందరూ రెగ్యులర్ ఉద్యోగులుగా లభించే అన్ని హక్కులు కోల్పోతున్నారు. కాంట్రాక్ట్ కార్మి కులకు శాశ్వత కార్మికులకంటే తక్కువ వేతనం లభిస్తుంది. వారికి ఇఎస్‌ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, సెలవు బోనస్ అందవు. ప్రమాదంలో మరణిస్తే, మరణించిన కార్మికుడి కుటుంబానికి ఎటువంటి పరిహారం లభించదు. కార్మికుడు అదేపని చేయలేని విధంగా గాయాలు అయితే, కార్మికులకు ఎటువంటి పరిహారం లేదా ప్రత్యామ్నాయ జీవనోపాధి లభించదు. కాంట్రాక్టర్లు నియమించినకార్మికులను తరచుగా అధికారికంగా నమోదు చేయరు, లేదా ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా ఎలాంటి పే స్లిప్ ఇవ్వరు. కాబట్టి ప్రమాదం జరిగిన సమయంలో తాను కాంట్రాక్టర్ చేత నియమించబడ్డానని నిరూపించుకోవడం కార్మికుడికి చాలా కష్టంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెద్ద పరిశ్రమలు, గనులు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, బహుళజాతి కంపెనీలు వాటిలో గత కొన్ని సంవత్స



# ప్రజావాక్కు

### తెలుగుభాష కోసం కృషి చేయాలి

**తెలుగుభాష** మన సంస్కృతికి, మన అస్తిత్వానికి మూలాధారం. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్"గా ప్రసిద్ధి చెందిన ఈ మధుర భాష ద్రావిడ భాషలలో ప్రాచీనమైనది, సాహిత్య సంపదలో సమృద్ధమైనది. అయితే నేటి వేగవంతమైన కాలంలో తెలుగు భాష తన ప్రాధాన్యతను కోల్పోతూ ఉంది. ఇది కేవలం ఒక భాష క్షీణత మాత్రమే కాదు మనసాంస్కృతికవారసత్వానికి ప్రమాదసూచకం. తెలుగు ప్రాధాన్యత తగ్గడానికి ప్రధాన కారణం విద్యారంగంలో ఆంగ్ల మాధ్యమం ఆధిపత్యం. పిల్లలకు ఆంగ్ల మాధ్యమ విద్యనే విజయానికి మార్గమని భావించడం వల్ల తెలుగు మాధ్యమం వెనుకబడింది. తెలుగు పునరుజ్జీవనానికి ప్రజలు, ప్రభుత్వం, విద్యాసంస్థలు కలసి కృషి చేయాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**తెలుగురాష్ట్రాల** ప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనా లపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తుండగా జరిగిన బస్సుప్రమాదం మన అందరిని కలిచి వేసింది. ప్రభుత్వాలు మరోసారి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్ప టికప్పుడు తనిఖీలు చేపటాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఇంటర్ స్థాయిలో అంతర్గత మార్కుల విధానం

**ఇంటర్మీడియట్** స్థాయిలో అన్ని విషయాలకు అంతర్గత మార్కులు ప్రవేశపెట్టే నిర్ణయం విద్యా వ్యవస్థలోఒక ప్రగతిశీలమైన సంస్కరణగా పరిగణించవచ్చు. ఇప్పటి వరకు విద్యార్థుల ప్రతిభను పూర్తిగా తుది పరీక్షల ఆధారంగా మాత్రమే అంచనా వేసే పద్ధతి ఉండేది. ఫలితంగా విద్యార్థులు మార్కులకోసం చివరి క్షణంలో మెకానికల్‌గా చదివే అలవాటు పెంచుకున్నారు. కొత్తవిధానం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, ప్రాజెక్ట్‌లు, అసైన్‌మెంట్‌లు, తరగతిప్రవర్తన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నిరంతర మూల్యాంకనం చేసే అవకాశం లభిస్తుంది.

### దేశానికి యువ నాయకత్వం అవసరం

**డెబ్భైఐదేళ్లు** నిండిన వెంటనే పదవుల నుంచి తప్పుకోవటం బిజెపి అమలు చేస్తున్న నియమం. ఈ నియమాన్ని పాటించి గతంలో కొంత మంది సీనియర్ మంత్రులు పదవుల నుంచి తప్పుకున్నారు. తప్పుకోవటం ఇష్టం లేనివారిని బలవంతంగా తప్పించారు. ఈ విధంగా డెబ్భైఐదేళ్ల యవసు కారణం చూపి ఎంతో మందిని ఇంటికి పరిమితం చేసారు. ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల విషయంలో ఖచ్చితంగా నిక్కచ్చిగా నియమాన్ని పాటించిన వారు మోడీ విషయం వచ్చేసరికి తమకు అలాంటి నియమం ఏదీ లేదని అంటున్నారు.

- శాస్త్రి, హైదరాబాద్

### ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు

**అమెరికాలోనున్న** 50 రాష్ట్రాలలో అక్కడి ప్రజలు లక్షల సంఖ్యలో వీధులలోకి వచ్చి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విమర్శిస్తూ తమ నిరసనను తెలియజేయడం బహుశ అమెరికా చరిత్రలో ఇంతకు ముందెప్పుడు జరిగి ఉండదేమొ. దాదాపు ఏడెనిమిది యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పానని తనకు తానే ప్రశంసలు చేసుకుంటున్న ఆ పెద్దమనిషి తన దేశంలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అలజడులను నివారించకలేకపోవడం ఆశ్చర్యకరం. ఇజ్రాయెల్ గాజా, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రష్యా నుండి భారత్‌కు వచ్చే చమురు దిగుమతులను ఆపేశానన్నాడు. దీనిని భారత్ ధృవీకరించలేదు. ఇదొక అబద్ధం. ఇలా రాసుకుంటూపోతే చాలా ఉన్నాయి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### ట్రావెల్స్ వేగానికి కళ్లెం వేయాలి

**కర్నూల్** జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరమైనది. 19మంది ప్రయాణికులు అన్యాయంగా ప్రాణాలను కోల్పోయారు. దారుణమైన ఈ సంఘటన అందరిని అవేదనకు గురిచేసింది. మన కుటుంబ సభ్యులకు జరిగినంతగా మనసు కృంగిపోతోంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సినబాధ్యత ప్రభుత్వంపై, ప్రజలపైన ఉంది. రాత్రి సమయాల్లో తిరిగే బస్సుల స్పీడ్ ఎక్కువగా అడ్డూ అదుపులేకుండా ఉంటోంది. అంతేకాకుండా బస్సులమధ్య పోటీ వేగంవిషయంలో ఉంటుండడంమరింత ఆందోళనకరం. ప్రైవేట్ ట్రావెల్స్ వేగ నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది.

-డా. తుమ్మలూరు సురేశ్ బాబు, కడప

# లాభాల వేటలో భద్రత మరచిన ప్రైవేటు ట్రావెల్స్!



మన్నారం నాగరాజు

ఈ రోజుల్లో రవాణా రంగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రజల ప్రయాణ అవసరాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో దూరప్రాంతాలకు ప్రయాణించే వారు ప్రైవేట్‌ట్రావెల్స్ బస్సులను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. ఆకర్షణీయమైన డిజైన్లు, లగ్జరీ సౌకర్యాలు, తళతళలాడే లైటింగ్‌తో ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చిన ఈ బస్సులు ప్రజలకు నచ్చుతున్నాయి. కానీ ఈ మెరుపుల వెనుక దాగి ఉన్నప్రమాదం మాత్రం భయంకరంగా మారింది. ప్రైవేట్ బస్సు నిర్వాహకులు ఆదాయంపైనే దృష్టిపెట్టి ప్రయాణికుల భద్రతను పక్కనబెట్టారు. ఈ నిర్లక్ష్యం కారణంగా అనేక విలువైన ప్రాణాలు కోల్పోయే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రైవేట్ బస్సుల నిర్వహకుల ప్రధాన ఉద్దేశ్యం లాభం సంపాదించడమే. బస్సులు నిండుగా నడవడం, రన్నింగ్ ఖర్చులు తగ్గించడం, ఫిట్‌నెస్ పరీక్షలు మినహాయించడం వంటి మార్గాల ద్వారా ఆదాయం పెంచుకోవడమే వారిప్రాధాన్యతగా మారింది. ప్రయాణికుల భద్రత కోసం ఏర్పాటు చేయాల్సిన ఎమర్జెన్సీసిస్టమ్‌లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు లాంటి అంశాలపై ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి కేవలం పుస్తకాల్లోనే మిగిలిపోతున్నాయి. అధికారులు కూడా ప్రమాదం జరిగినప్పుడే మెలుకువ చెంది హడావిడి చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో సాంకేతిక సదుపాయాలు చాలా తక్కువ. ఎమర్జెన్సీ అలారం వ్యవస్థలు లేకపోవడం, మంటలు చెలరేగినప్పుడు ఆర్పే పరికరాలు పనిచేయకపోవడం, బయటపడే తలుపులు జామ్ అవ్వడం వంటి సమస్యలు తరచుగా కనిపిస్తున్నాయి. అధికారుల నివేదికల ప్రకారం, ఎక్కువ శాతం బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు సరిగా ఉండవు. బస్సు మొత్తాన్ని అద్దాలతో మూసేస్తారు. ఒకసారి మంటలుచెలరేగితే ప్రయాణికులు బయటపడే అవకాశం ఉండదు. ఫైర్ రిటార్డెంట్ మెటీరియల్ బదులు సాధారణ ప్లాస్టిక్, ఫోమ్ వాడడం వల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. బస్సులో ప్రయాణికుల భద్రత కోసం అలార్మ్ వ్యవస్థలు, ఎమర్జెన్సీ బటన్‌లు, సెన్సార్‌లు ఉండాలి. కానీ చాలా బస్సుల్లో ఇవి లేవు. ఫలితంగా ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్ లేదా క్లీనర్ మినహా ఎవరూ పరిస్థితిని తెలుసుకోలేరు. ప్రతిబస్సులో ఫస్ట్‌ఇయిడ్ బాక్స్ ఉండడం చట్టపరమైన నిబంధన. కానీ ఆచరణలో మాత్రం చాలా బస్సుల్లో అది లభించదు. కొన్ని బస్సుల్లో ఉన్నా, వాటిలో అవసరమైన మందులు లేకపోవడం సాధారణమే. దీనివల్ల చిన్న ప్రమాదాలకైనా తక్షణచికిత్సలేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటి డ్రైవర్ నిర్లక్ష్యం. ఎక్కువ దూరం నిరంతర డ్రైవింగ్ చేయ డం, నిద్రలేమితో రాత్రి డ్రైవ్ చేయడం, సమయానికి



చేరు కోవాలనే ఒత్తిడి ఇవన్నీ ప్రమాదాలకు దారితీస్తున్నాయి.

ప్రైవేట్ ట్రావెల్స్‌లో డ్రైవర్ ట్రైనింగ్ వ్యవస్థ సరిగా ఉండకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి ఆరోపణలు కూడా వస్తున్నాయి. బస్సుల వేగం 100-120 కిమీ వరకు పెరగడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం ఎక్కువగానే జరుగుతోంది. ఇటీవలి కాలంలో స్లీపర్ బస్సులే ఎక్కువగా ఉన్నాయి. కానీ వీటి నిర్మాణంలోనే అనేక లోపాలు ఉన్నాయి. బస్సులో సన్నని గ్యాలరీలు, కర్టెన్లతో మూసిన కిటికీలు, ఒక్క తలుపు మాత్రమే ఉండడం వంటి సమస్యలు ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం పెంచుతున్నాయి. ఒకవేళ బస్సుఒరిగిపోతే లేదా మంటలు చెలరేగితే ప్రయాణికులు బయటపడే అవకాశం చాలా తక్కువ. బస్సు ఎత్తు ఎక్కువగా ఉండడం వల్ల రెస్క్యూ ఆపరేషన్లు కూడా కష్టతరం అవుతున్నాయి. సాధారణంగా ఒక్కో స్లీపర్ బస్సులో 36 నుండి 40 బెర్తులు ఉంటాయి. వీటిని కలుపుతూ ఉన్న గ్యాలరీలు చాలా సన్నగా ఉండడంవల్ల ప్రయాణికులు సులభంగా కదలలేరు. ఈ కారణంగా ప్రమాదం సమయంలో గ్యాలరీలు అడ్డుపడుతాయి. ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ బస్సులపై నియమితంగా తనిఖీలు చేయాల్సి ఉన్నా, వారు చాలా అరుదుగామాత్రమే చర్యలుతీసుకుంటున్నారు. పండుగల సీజన్‌లో మాత్రమే ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడం సరిపోదు. సాధారణ రోజుల్లో తనిఖీలు జరగకపోవడంతో నిర్వాహకుల నిర్లక్ష్యం బయటపడదు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు లేకపోయినా బస్సులు నడుస్తున్నాయి. బ్రేక్ సిస్టమ్, టైర్లు, ఇంజిన్ స్థితి వంటి అంశాలను క్రమం తప్పకుండా పరీక్షించకపోవడం మరో ప్రధాన లోపం. ఒక్కో బస్సులో గరిష్టంగా 45-50 మందిని మాత్రమే అనుమతిస్తారు. కానీ కొంత మంది నిర్వాహకులు 60 మందికి పైగా ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. దీంతో బస్సు బరువు పెరిగి నియంత్రణ తప్పే ప్రమాదం ఉంటుంది. ఇంకా బస్సు తలకిందులు కావ డం, ఇంధన ట్యాంక్ నుంచి లీకేజీ జరిగి మంటలు చెలరేగ డం వంటి ప్రమాదాలు కూడా జరగొచ్చు. 2013లో మహ బూబ్‌నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన ఒక ట్రావెల్స్ బస్సు ప్రమాదం దేశాన్ని కుదిపేసింది. ఆ ప్రమాదంలో 45మంది ప్రయాణికులు దగ్ధమయ్యారు. తాజాగా కర్నూలు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోవడం ప్రజల ఆవేదనను మరలా తాకింది. ఇరువురి ఘటనల్లోనూ మంటలు చెలరేగి బయటపడేమార్గం లేక ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇదినిర్వాహకుల నిర్లక్ష్యానికి, అధికారుల వైఫల్యానికి నిదర్శనం. ప్రతి ప్రమాదం తర్వాతే అధికారులు మెలకువ చెంది హడావిడి చర్యలు తీసుకుంటారు. కొన్ని రోజులు మీడియా దృష్టిలో ఉండగానే మళ్లీ అన్నీమామూలుగా మారిపోతాయి. భద్రతా ప్రమాణాలు పాటించకపోతే లైసెన్స్ రద్దుచేయాలి. జరిమానాలు విధించాలి, బస్సుల సాంకేతిక సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలి. కానీ ఇవి ఆచరణలో కనిపించడం లేదు. భారతదేశంలో బస్సుల ఫిట్‌నెస్, ఫైర్‌సేఫ్టీ, డ్రైవర్ లైసెన్స్‌వంటి అంశాలకు చట్టపరమైన నియమాలున్నప్పటికీ వాటి అమలు బలహీనంగా ఉంది. ప్రతి ప్రైవేట్ ట్రావెల్స్ వార్షిక సేఫ్టీ ఆడిట్ చేయించుకోవాలి. ప్రతిబస్సులో ట్రాకింగ్, ఫైర్ సెన్సార్‌లు, ఎమర్జెన్సీ బటన్‌లుండాలి. రవాణాశాఖ ప్రత్యేక సాంకేతిక బృందాలతో నెలకు కనీసం ఒకసారి తనిఖీలు చేయాలి. భద్రతా బాధ్యత పూర్తిగా నిర్వాహకులదేకాదు, ప్రయాణికులకూ కొంత బాధ్యతఉంది. బస్సులో ఎక్కడ ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉందో తెలుసుకోవాలి, సేఫ్టీ సూచ నలను గమనించాలి. తక్కువ ధరకు, అప్రూవల్ లేని బస్సు లను ఎంచుకోవడం ప్రమాదానికి దారితీస్తుంది. అందువల్ల ప్రయాణికులు కూడా భద్రతాపరమైన అవగాహనతో నిర్ణ యాలు తీసుకోవాలి. భద్రతా ప్రమాణాల లేమి వల్ల ప్రైవేట్ బస్సులు ప్రాణాల ముప్పుగా మారుతున్నాయి. లగ్జరీ పేరు తో రూపొందిన

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

27-10Pg5.qxd:27-10Pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# జిఎస్‌టి మార్పులతో అందరిలో సంతోషం

## అత్యంత క్రూరంగా నిజాం పాలన
## 127వ మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ
## ఎఐ సాయంతో 11భాషల్లో ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** దసరా, దీపావళి పండుగల వేళ జిఎస్‌టి శ్లాబుల తీసుకొచ్చిన మార్పులు అన్ని వర్గాల్లో తీసుకువచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివర్ణించారు. అలాగే ఈ సీజన్‌లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని ప్రధాని వెల్లడించారు. మన్‌కీ బాత్ 127వఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోందని తెలిపారు. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అరకిలో ఇస్తే అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోందని ప్రధాని అభినందించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరుపుకుంటున్న ఛాత్‌పూజ మహోత్సవం గురించి, మావోయిస్టుల గురించి కూడా ప్రధాని మోడీ మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని మోడీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపిందన్నారు. ఈసారి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు కనిపించాయని వివరించారు.

**31న రన్ ఫర్ యూనిటీలో పాల్గొనండి:** అదేవిధంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. అక్టోబర్ 31న జరగనున్న "రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) కార్యక్రమంలో ప్రతి పౌరుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన నేతగా, పరిశుభ్రత, సుపరిపాలనకు ప్రతీకగా నిలిచారని మోదీ



అభివర్ణించారు. ప్రధానమంత్రి భారత జాతీయ గీతం వందేమాతరం" గురించి ప్రస్తావిస్తూ, 2025 నవంబర్ 7న ఈ గీతం 150వ వార్షికోత్సవం జరగనున్నదని తెలిపారు. ఈ అద్భుతమైన గీతాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీని ఆయన స్మరించారు. "వందేమాతరం మన ఆత్మను ప్రతిబింబించే గీతం, అది ప్రతి భారతీయుడిలో దేశభక్తి జ్వాలను రగిలిస్తుంది," అని మోడీ అన్నారు.

**11 భాషల్లో మోడీ ప్రసంగం:** ఈసారి మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ సందేశాన్ని ఎఐ టెక్నాలజీ సహాయంతో 11 భారతీయ భాషలలోకి అనువదించారు. అంటే ప్రసంగం 11 భాషల్లో వినిపించింది అన్నమాట. ఈ భాషల్లో ప్రసంగం ఎఐ సహాయంతో మలయాళం, తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, గుజరాతీ, బెంగాలీ, తమిళం, మరాఠీ, అస్సామీ, ఒడియాతో సహా మొత్తం 11 భాషలలో మోడీ ప్రసంగం ఒకేసారి వినిపించింది. దీని వలన దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు వారి మాతృభాషలో ప్రధాని సందేశాన్ని వినగలిగారు. పౌరాంగాలను 11భాషల్లోకి అనువదించడానికి ఎఐని ఉపయోగించడాన్ని ప్రధాని ప్రశంసించారు. భవిష్యత్తులో ఎఐ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలతో ప్రసంగాన్ని నడిపించగల సామర్థ్యం ఆధునిక భారతదేశానికి ఉందని ఈ చర్య ద్వారా ప్రభుత్వం ప్రదర్శించింది.

### కుమురం భీం వీరత్వం తెలుసుకోండి

నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధాని మోడీ కొనియాడారు. భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్‌పాలకులు అన్ని దోపిడీ మార్గాలను వాడారు. ఆ సమయంలో దేశభక్తి గల హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగాఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. నిజాం పాలన అత్యంత క్రూరంగా ఉండేది. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనా తీతం. ప్రజల భూములను స్వాధీనం చేసుకున్నారు. భారీగా పన్నులు విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే వారి చేతులను నరికివేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు, ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే భావించేకాలంలో ఆ కుర్రాడు నిజాంఅధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఆ యువకుడు సిద్ధిఖీని మట్టుబెట్టాడు. అరెస్టును కూడా తప్పించుకున్నాడు. అక్కడినుంచి అతడు అసోంకు చేరుకున్నాడు. ఆయువ వీరుడి పేరు కుమురంభీం అని ప్రధాని మోడీ వివరించారు. కేవలం40యేళ్లే బతికినా, ప్రజలపై చెరగని ముద్ర వేశారనిచెప్పారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారని తెలిపారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారన్నారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నానని ప్రధాని మోడీ వెల్లడించారు. మరో ప్రముఖ గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా గురించి ప్రధాని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, గిరిజన సమాజ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం గురించి కొనియాడారు.

## కరూర్ బాధిత కుటుంబాలను నేడు కలవనున్న విజయ్

**చెన్నై, అక్టోబరు 26:** ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే . ఈ ఘటనలో మొత్తంగా 41 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. విజయ్ బాధిత కుటుంబాలను కలిసేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. కానీ కేసులు, అనుమతి నిరాకరణ వల్ల జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి, పరామర్శించడానికి ఆయన ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఓ రిసార్ట్‌లో 50 గదులు బుక్ చేసి మరీ బాధిత కుటుంబాలక కోసం ప్రత్యేక బస్సులను పెట్టారు. వాటిల్లోనే వీరంతా రిసార్ట్ రానుండగా విజయ్ వారందరినీ పరామర్శించనున్నారు. విజయ్ సోమవారం చెన్నై శివార్లలోని ఒక రిసార్ట్‌లో బాధిత కుటుంబాలను కలవనున్నారు. ఈ సమావేశం కోసం టీవీకే పార్టీ ఏకంగా 50 గదులను బుక్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏర్పాటు ద్వారా బాధిత కుటుంబాల ప్రతినిధులను ఒక్కొక్కరినీ విడివిడిగా కలిసి, వారి బాధను పంచుకుని, వ్యక్తిగతంగా సానుభూతి తెలియజేయాలని విజయ్ భావిస్తున్నారు. వాస్తవానికి ఆయన నేరుగా కరూర్ వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించాలనుకున్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా, అలాగే శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులందరినీ చెన్నైకి తీసుకు వచ్చి పరామర్శించేందుకు ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు పార్టీ స్పష్టం చేసింది. మేము సమావేశ స్థలానికి చేరుకోవడానికి టీవీకే పార్టీ వారు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. మా కుటుంబాల నుంచి చాలా మంది సభ్యులు ఈ పరామర్శ కార్యక్రమానికి వెళ్తున్నామని బాధిత కుటుంబానికి చెందిన ఒక సభ్యుడు తెలిపారు.

## మణిపూర్‌లో విజృంభిస్తున్న డెంగ్యూ



**మణిపూర్, అక్టోబరు 26:** మణి పూర్‌లో డెంగ్యూ విజృంభిస్తున్నది. అక్టోబర్ 25నాటికి ఆ రాష్ట్రవ్యాప్తంగా 3,334 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఇంఫాల్ వెస్ట్‌లో అత్యధికంగా 2,323 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇంఫాల్‌తూర్పులో మొత్తం 608 కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో గత 24 గంటల్లో 69 కొత్త కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ తెలిపింది. ఇంఫాల్ వెస్ట్‌లో కొత్తగా 38 కేసులు, ఇంఫాల్ తూర్పులో 21 కొత్త కేసులను గుర్తించినట్లు పేర్కొంది. కాగా, మణిపూర్‌లోని అన్ని జిల్లాల్లో డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్‌లో 96, తౌబాల్‌లో 74, సేనాపతిలో 61, కాక్చింగ్ జిల్లాలో 45 డెంగ్యూ కేసులు నమోదై నట్లు చెప్పారు. ఉఖ్రుల్,చందేల్, తమెంగ్‌లాంగ్, టెంగ్నౌపాల్, కామ్‌జోంగ్, నోనీ, కాంగ్‌పోక్పి, చురచంద్‌పూర్ జిల్లాల్లో 50 కంటే తక్కువ కేసులు ఉన్నాయన్నారు. మరోవైపు జిరిబామ్, ఫెర్జావల్‌లో ఎలాంటి డెంగ్యూకేసులు నమోదు కాలేదని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్ జిల్లాలో డెంగ్యూవల్ల ఒకరు మరణించినట్లు వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు వివరించారు.



## ఐర్లాండ్‌ప్రధానిగా వామపక్ష స్వతంత్ర నేత కేథరీన్ కన్నోలి

**ఐర్లాండ్, అక్టోబరు 26:** ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికలలో వామపక్షవాద స్వతంత్రనేత కేథరీన్ కన్నోలి ఏకపక్షంగా ఘన విజయం సాధించారు. ఆమెకు సిన్ ఫెయిన్‌తోపాటు వామపక్ష పార్టీలన్నీ మద్దతిచ్చాయి. దాంతో ఆమె ప్రత్యర్థి, సెంటర్ రైట్ పార్టీ అయిన ఫైన్ గాయెల్ అభ్యర్థి హీథర్ హంఫ్రేస్ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో కేథరీన్‌కు మొదటి ప్రాధాన్య ఓట్లలోనే ఏకంగా 63 శాతం ఓట్లు దక్కాయి. హంఫ్రేస్ కేవలం 29 శాతం ఓట్లతోనే సరిపెట్టుకున్నారు. కాగా బారిస్టరు అయిన కన్నోలి.. 2016 నుంచి చట్టసభ సభ్యురాలిగా ఉన్నారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆమె బహిరంగంగా వ్యతిరేకించారు. ఇజ్రాయెల్‌ను టెర్రరిస్టు దేశంగా అభివర్ణించారు. రష్యాఉక్రెయిన్ యుద్ధంనేపథ్యంలో ఐరోపా కూటమి సైనికీకరణనూ తప్పుబట్టారు. ప్రస్తుతం ఐర్లాండ్ అధ్యక్షులుగా మైఖేల్ డి హిగ్గిన్స్ ఉన్నారు.

## సతారా డాక్టర్ కేసులో సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

**సతారా, అక్టోబరు 26:** మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గోపాల్ బదానేను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీడ్ జిల్లాకు చెందిన ఒక మహిళా డాక్టర్ సతారాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ఫల్టాన్ పట్టణంలోని ఒక హోటల్ గదిలో ఆమె ఉరివేసుకుని విగతజీవిగా కనిపించారు. తన అరచేతిపై రాసుకున్న సూసైడ్ నోట్‌లో ఎస్ఐ గోపాల్ బడానే తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని, ప్రశాంత్ బంకర్ మానసికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. దీంతో పోలీసులు అత్యాచారం, ఆత్మహత్యకు ప్రేరేపణ కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు మొదట ప్రశాంత్ బంకర్‌ను పుణెలో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కొన్ని గంటలకే ఎస్సై బడానే ఫల్టాన్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. బంకర్‌ను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో ఎస్సై బడానేను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రశాంత్ బంకర్, మృతురాలు నివాసం ఉంటున్న ఇంటి యజమాని కుమారుడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. వేధింపుల గురించి ఆమె గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని బంధువులు ఆరోపించారు. పోస్ట్‌మార్టం డ్యూటీలో ఉన్నప్పుడు మెడికల్ రిపోర్టులు మార్చాలంటూ కొందరు రాజకీయ నేతల నుంచి ఒత్తిళ్లు వచ్చేవని కూడా వారు తెలిపారు. ఈ కేసు ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. గతంలో ఓ సందర్భంలో బీజేపీ మాజీ ఎంపీ రంజిత్‌సింగ్ నాయక్ నింబాల్కర్ ఆమెపై ఒత్తిడి తెచ్చారని శివసేన (యూబీటీ) నేత అంబదాస్ దన్వే ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను నింబాల్కర్ ఖండించారు. ఈ కేసులోకి కావాలనే తన పేరును లాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. మృతురాలు ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, ఎండీ చేయాలని కలలు కన్నారని ఆమె బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంబీబీఎస్ కోసం తీసుకున్న రూ.3 లక్షల అప్పు కూడా ఇంకా తీర్చలేదని వారు తెలిపారు.



## మధ్యప్రదేశ్‌లో అక్రమ ఆయుధాల ఫ్యాక్టరీ



**భోపాల్, అక్టోబరు 26:** ఫామ్‌హౌస్‌లో గుట్టుగా ఆయుధాలు తయారు చేస్తున్నారు. గన్స్‌తో దొరికిన ఒక వ్యక్తి నుంచి సేకరించిన సమాచారంతో అక్రమ ఆయుధ ఫ్యాక్టరీపై రైడ్ చేశారు. పలు పిస్టల్స్‌తోపాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 21న అమల్హరి గ్రామ కూడలి సమీపంలో ఒక వ్యక్తి అక్రమంగా పిస్టల్స్ అమ్మేందుకు వేచి ఉన్నట్లు బరోహి పోలీస్ స్టేషన్ ఇన్ చార్జ్‌కు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని అతడ్ని అరెస్ట్ చేశారు. 32బోర్ పిస్టల్ ఒకటి, మూడు 315బోర్ పిస్టల్స్, మూడు లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఆ వ్యక్తిని పోలీసులు ప్రశ్నించారు. దీంతో రూపవైలోని ఒక ఫామ్‌హౌస్‌ను నెలకు రూ.20,000 చొప్పున అద్దెకు తీసుకుని అక్రమంగా ఆయుధాలు తయారు చేస్తున్నట్లు బయటపడింది. ఈ నేపథ్యంలో పోలీసులు రైడ్ చేశారు. 12 దేశీయ పిస్టల్స్, మూడు లైవ్ కార్ట్రిడ్జ్‌లు, ఆయుధ తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిపుణులైన సిబ్బందిని నియమించుకుని వారికి నెలకు రూ.50,000 చొప్పున చెల్లిస్తూ ఈ తుపాకీ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇది తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. పిస్టల్స్‌ను అసెంబుల్ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే సెప్టెంబర్ 19 నుంచి ఈ ఫామ్‌హౌస్‌లో అక్రమంగా ఆయుధాలు తయారు చేస్తున్నారు. ఇప్పటి వరకు 22 పిస్టళ్లను తయారు చేశారు. ఇందులో ఏడు పిస్టల్స్‌ను అమ్మారు. వీటిని కొనుగోలు చేసిన ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరి సమాచారం సేకరించారు. ప్రధాన నిందితుడైన పేరుమోసిన నేరస్తుడు పరారీలో ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడ్ని పట్టుకోవడం కోసం రూ. 10,000 రివార్డు ప్రకటించారు.

## యమునా మురికినీటితో సిఎం రేఖాగుప్తా నివాసానికి ఆప్ నేతలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది కాలుష్యంపై రాజకీయ వివాదం కొనసాగుతున్నది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ యూనిట్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్ యమునా నది నుంచి మురికి నీటిని ఒక బాటిల్‌లో సేకరించారు. ఆప్ నేతలతో కలిసి సీఎం రేఖ గుప్తా నివాసానికి చేరుకున్నారు. ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ యమునా నదిని శుభ్రం చేసిందని భావిస్తే ఆ బాటిల్ లోని నీటిని సీఎం రేఖ గుప్తా తాగాలని సౌరభ్ భరద్వాజ్ సవాల్ చేశారు. ఛత్ పూజకు ముందు అబద్ధాలను బీజేపీ వ్యాప్తి చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కాగా, బీజేపీ ప్రభుత్వం నెలల తరబడి శుద్ధి చేసిన తర్వాత యమునా నది నీరు ఆచారాలకు అనుకూలంగా ఉన్నదని ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి అనిల్ గుప్తా తెలిపారు. ఆచమనం చేసిన ఆయన ఆ నీటిని తాగారు. ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆప్ ఢిల్లీ యూనిట్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. 'బీజేపీ అబద్ధాల కారణంగా యమునా నదిని సీఎం శుభ్రం చేశారని లక్షలాది మంది పూర్వాంచల్ మహిళలు, చిన్న పిల్లలు భావిస్తారు. ఛత్ పూజ సందర్భంగా ఆ నీటిని తాగుతారు. ఆ తర్వాత ప్రాణాంతక అనారోగ్యానికి గురవుతారు' అని అన్నారు.



## తలసీమా రోగులకు హెచ్ఐవి పాజిటివ్!



**రాంచీ, అక్టోబరు 26:** జార్ఖండ్‌లోని చాయ్‌బసాలో దారుణం వెలుగు చూసింది. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న ఐదుగురు చిన్నారులకు హెచ్ఐవీ పాజిటివ్ నిర్ధారణ కావడం కలకలం సృష్టిస్తోంది. స్థానిక బ్లడ్ బ్యాంక్‌లో రక్తం ఎక్కించుకున్న తర్వాత తలసీమియా వ్యాధితో బాధపడుతున్న తమ ఏడేండ్ల కుమారుడికి హెచ్ఐవీ సోకిందని బాధిత కుటుంబం వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జార్ఖండ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ నిమిత్తం ఉన్నతస్థాయి వైద్య బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ వైద్య బృందం విచారణ జరపగా, మరో నాలుగు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైద్య బృందానికి నేతృత్వం వహిస్తున్న డాక్టర్ దినేశ్ కుమార్ సదర్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసీమియా రోగికి కలుషిత రక్తం ఎక్కించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఈ క్రమంలో బ్లడ్ బ్యాంకును పరిశీలించాం. బ్లడ్ బ్యాంకులో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించామని, దానిపై విచారణ చేస్తున్నామన్నారు. లోపాలను సరి చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామని డాక్టర్ దినేశ్ కుమార్ తెలిపారు.

## 31 కస్టమ్స్ సుంకాల నోటిఫికేషన్ల విలీనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డ్ (సీబీఐసీ) 31కస్టమ్స్ డ్యూటీ నోటిఫికేషన్లను ఏకైక ఏకీకృత నోటిఫికేషన్‌గా విలీనంచేసింది. ఇది వచ్చే నెల 1 నుంచి అమల్లోకి వస్తుందని ఎక్స్ పోస్ట్‌లో తెలిపింది. సరళీకరణ, పారదర్శకత, వ్యాపారం చేయడం సులభతరంగా మార్చడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుత సుంకాల మినహాయింపులు, ప్రయోజనాలన్నీ ఈకొత్త నోటిఫికేషన్‌లో ఉన్నాయి. అదే సమయంలో ఇవన్నీ మరింత నిర్మాణాత్మకంగా, సరళంగా ఉన్నాయి. కస్టమ్స్ విధానాలను హేతుబద్ధం చేయడం లో, వీటిని పాటిం చడంలో వ్యాపారులు, కస్టమ్స్ అధికారులపై భారాన్ని తగ్గించడంలో ఈ చర్య మైలురాయి వంటిది.



## చర్చలు కొలిక్కిరాకుంటే అఫ్ఘాన్‌తో యుద్ధమే

**కరాచి, అక్టోబరు 26:** పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు అత్యంత ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య రెండో విడత శాంతి చర్చలు శనివారం ఇస్తాంబుల్‌లో ప్రారంభమయ్యాయి. అయితే, ఒకవైపు శాంతి చర్చలు జరుగుతుండగానే మరోవైపు పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. చర్చలు విఫలమైతే ఆఫ్ఘనిస్తాన్‌తో బహిరంగ యుద్ధానికి దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. టర్కీ, ఖతార్ దేశాల సంయుక్త మధ్యవర్తిత్వంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. అక్టోబర్ 18,19 తేదీల్లో దోహాలో తొలి విడత చర్చలు జరిగాయి. తాజా చర్చల్లో ఆఫ్ఘనిస్తాన్ తరఫున ఉప అంతర్గత వ్యవహారాల మంత్రి రహమతుల్లా ముజీబ్, అనస్‌హక్కానీ పాల్గొంటుండగా, పాకిస్థాన్ నుంచి ఇద్దరు భద్రతాధికారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈచర్చల ఫలితం వెలువడే అవకాశంఉందని పాక్ రక్షణమంత్రి సియాల్‌కోట్‌లో తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన డైలీ టైమ్స్ కథనం ప్రకారం, చర్చలు విఫలమైతే ఆఫ్ఘనిస్థాన్‌తో బహిరంగ యుద్ధం తప్పదని, అయితే రెండు పక్షాలు శాంతినే కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ దేశంపై దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థను తమ భూభాగం నుంచి పూర్తిగా ఏరివేయాలని ఆఫ్ఘనిస్థాన్‌కు పాకిస్థాన్ గట్టిగా తేల్చిచెబుతోంది. ఈ విషయంలో ఆఫ్ఘన్ నుంచి కచ్చితమైన, ధ్రువీకరించదగిన హామీని పాక్ కోరుతున్నట్లు అక్కడి ఖిడాన్‌ఖి పత్రిక పేర్కొంది. అలాగే, చర్చల పురోగతిని పర్యవేక్షించేందుకు టర్కీ, ఖతార్‌లతో కూడిన తృతీయ పక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఇస్లామాబాద్ ప్రతిపాదిస్తోంది. గత కొద్దివారా లుగా డ్యూరాండ్ లైన్ వద్ద ఇరు దేశాల సైనికుల మధ్య పలుమార్లు ఘర్షణలు జరగడంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి తోడు, ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ ఇటీవల ఢిల్లీలో పర్యటించడం పాకిస్థాన్‌కు ఆగ్రహం తెప్పించింది. ఈ నేపథ్యంలోనే, కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని తాలిబన్ సుప్రీంలీడర్ హిబతుల్లా అఖుంద్జాదా ఆదేశించడం ఇస్లామాబాద్‌కు కొత్త తలనొప్పిగా మారింది. పాకిస్థాన్‌లో చిత్రాల్‌నదిగా, ఆఫ్ఘనిస్తాన్‌లో కునార్‌నదిగా పిలిచే ఈనదిపై డ్యామ్‌లు నిర్మిస్తే నీటి ప్రవాహంపై ప్రభావం పడుతుందని పాకిస్థాన్ ఆందోళన చెందుతోంది.

## అమెరికా కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోంది: వెనుజులా అధ్యక్షుడు మదురో



**కేరకాస్, అక్టోబరు 26:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో వెనుజులాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో కరిబియన్ సముద్రజలాల్లో డ్రగ్స్‌ను తరలిస్తున్న పడవలు, జలాంతర్గాములపై అగ్రరాజ్యం దాడులు ముమ్మరం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద వాహకనౌక 'యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్'ను వెనుజులా సమీపానికి తీసుకెళ్లడం ద్వారా ఆ దేశంపై ఒత్తిడి తీవ్రతరం చేసింది. ఈ పరిణామాలను వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్రంగా ఖండించారు. అమెరికా ప్రభుత్వం తనపై యుద్ధం చేస్తోందని ఆరోపించారు. 'ట్రంప్ యంత్రాంగం కొత్త,శాశ్వత యుద్ధాన్ని సృష్టిస్తోంది. మాదకద్రవ్యాల విషయంలో అతిశయోక్తులతో కూడిన, అసభ్యకరమైన, నేరపూరితమైన, తప్పుడు కథనాలను అల్లుతోంది. మా దేశం కొకైన్ పత్రాలను ఉత్పత్తి చేయదు' అని మదురో జాతీయ మీడియాలో ప్రసంగించారు. వెనుజులాకు చెందిన వ్యవ స్థీకృత నేరాల ముఠా 'ట్రెన్ ది అరాగ్వా'కు మదురో నాయకుడని ట్రంప్ ఇటీవల ఆరోపించారు. మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడం లేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవెట్టి వెల్లడించారు.

## పాక్‌పై ట్రంప్ మళ్లీ పొగడ్తలు

**కౌలాలంపూర్, అక్టోబరు 26:** ఆసియాన్ సదస్సు కోసం కౌలాలంపూర్ చేరుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మలేసియాలో ఘనస్వాగతం లభించింది. స్వాగతం సందర్భంగా ట్రంప్ రెడ్ కార్పెట్‌పై అనూహ్యంగా డ్యాన్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ట్రంప్‌తోపాటు మలేసియా అధ్యక్షుడు అన్వర్ ఇబ్రహీం కాలు కదిపారు. ఆదివారం రోజు థాయ్‌లాండ్ - కాంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, పాక్ ఆర్మీ చీఫ్, ప్రధానమంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే, గత 8 నెలల్లో తాను ఆపిన 8 యుద్ధాల్లో థాయ్‌లాండ్- కాంబోడియా యుద్ధం కూడా ఒకటని ట్రంప్ చెప్పారు. సగటున ప్రతినెలా ఒక యుద్ధాన్ని తాను ఆపానన్నారు. పాక్-అఫ్గానిస్థాన్ సైనిక ఘర్షణ ఒక్కటే మిగిలిందని, త్వరలోనే దాన్ని కూడా ఆపుతానని అమెరికా ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. థాయ్‌లాండ్-కాంబోడియా యుద్ధాన్ని ఆపినందుకు గర్వంగా ఉందని, శాంతిఒప్పందంకుదిరినందున ఆ రెండుదేశాలు ఇకపై స్నేహపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు.


## సంక్షిప్తంగా..

### అణుశక్తి క్షిపణిని పరీక్షించిన రష్యా



**మాస్కో, అక్టోబరు 26:** రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం వచ్చి చేరనుంది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్' క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు దేశాధినేత పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ వాటిని స్వయంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన ఓ సమావేశంలో మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు.

### పారిస్‌లో ప్రియురాలితో జస్టిన్ ట్రూడో



**ఒట్టావా, అక్టోబరు 26:** కెనడా మాజీప్రధాని జస్టిన్ ట్రూడో, అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్ లో ఉన్నారంటూ వార్తలు వస్తున్నవేళ తాజా వారిద్దరూ కలిసి ఓపార్టీలో పాల్గొన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పారిస్‌లోని థియేటర్ నుంచి శనివారం రాత్రి ట్రూడో కేటీపెర్రీ చేతిలో చేయి వేసుకొని బయటకు వస్తున్న దృశ్యాలు కనిపించాయి. అక్కడ జరిగిన ఓ మ్యూజికల్ షోకు వీరు హాజరైనట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కేటీ పెర్రీ 45వ పుట్టినరోజు సందర్భంగా వీరు అక్కడికి వెళ్లినట్లు సమాచారం. ఈ యేడాది జూలైలో ట్రూడో-పెర్రీలు మాంట్రియల్‌లోని ఓ రెస్టారెంట్‌లో తొలిసారి కనిపించారు. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ట్రూడో-కేటీలు దీనిపై ఇప్పటివరకూ స్పందించలేదు. కొద్దిరోజుల క్రితం ఓఖరీదైన నౌకపై వీరు అత్యంత సన్నిహితంగా విహరించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### బిష్ణోయ్ గ్యాంగ్ అనుచరుడిని భారత్‌కు రప్పించిన సిబిఐ

**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** వ్యవస్థీకృత నేరాలపై భారత ఏజెన్సీలు ఉక్కుపాదం మోపాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలున్న కీలక గ్యాంగ్‌స్టర్ లఖ్వీందర్ కుమార్‌ను అమెరికా నుంచి భారత్‌కు దర్యాప్తు అధికారులు రప్పించారు. ఢిల్లీ విమానాశ్రయంలో అడుగుపెట్టిన వెంటనే హర్యానా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. లఖ్వీందర్‌పై హర్యానాలో హత్యాయత్నం, బెదిరించి డబ్బులు వసూలు చేయడం, అక్రమ ఆయుధాలు కలిగి ఉండటం వంటి పలు తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. ఈ కేసుల నేపథ్యంలో అతడు విదేశాలకు పారిపోయాడు. దీంతో హర్యానా పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు, సీబీఐ ఇంటర్‌పోల్ ద్వారా 2024 అక్టోబర్ 26న అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. సీబీఐ, విదేశాంగ శాఖ, హోం మంత్రిత్వ శాఖల సమన్వయంతో అమెరికా అధికారులతో సంప్రదింపులు జరిపి లఖ్వీందర్‌ను భారత్‌కు బహిష్కరించేలా చర్యలు తీసుకున్నాయి.

### అంకెల్లోనే బిలియనీర్.. క్షణకాలంలోనే మాయం



**భోపాల్, అక్టోబరు 26:** మధ్యప్రదేశ్‌కు చెందిన నోటరీ, ప్రైవేటు స్కూలు యజమాని వినోద్ డోంగ్లే తలరాత రాత్రికి రాత్రే మారిపోయింది. ఆయన డీమ్యాట్ ఖాతాలోని ఓ కంపెనీ షేర్ల విలువ రూ.2,817 కోట్లకు చేరినట్లు చూపించింది. అయితే, ఈ ఆనందం కాసేపటికే ఆవిరైపోయింది. అప్పటి వరకు ఒక్కో షేరు రూ.2.14 కోట్లు చొప్పున 1,312 షేర్ల విలువ రూ.2,817 కోట్లుగా చూపించగా కాసేపటికే ఆ అంకెలన్నీ మాయమై పాత విలువనే చూపించాయి. ఒక్కో షేరు 63 పైసల చొప్పున రూ.826.56 పైసలుగా చూపించింది. హర్సిల్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ షేర్ల విషయంలో వినోద్ డోంగ్లేకు ఈ విచిత్ర అనుభవం ఎదురైంది. కాసేపే అయినా అంకెల్లో తను బిలియనీర్‌ను అయ్యానని వినోద్ డోంగ్లే సంతోషం వ్యక్తం చేశారు.

### ఎప్పటికైనా అమెరికా అధ్యక్షురాలినవుతా: కమలా హ్యారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 26:** అమెరికా అధ్యక్ష పదవిపై మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను మరోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం లేకపోలేదని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో అమెరికా అధ్యక్షురాలిగా ఒక మహిళ వైట్‌హౌస్‌లో ఉండడం ఖాయమని, బహుశా అది నేనే కావచ్చు అన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమలా హారిస్ మాట్లాడుతూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ఫాసిస్ట్ ధోరణితో వ్యవహరిస్తారని హెచ్చరించానని, ఇప్పుడు అదినిరూపితమైందని ఆమె అన్నారు. నా మనవరాళ్లు వారి జీవితంలో ఖచ్చితంగా ఓ మహిళా అధ్యక్షురాలిని చూస్తారని ఆమె పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ చేసే విషయంపై ఇంకా నిర్ణయంతీసుకోలేదని, రాజకీయాల్లో భవిష్యత్తు ఉందని ఇప్పటికీ నమ్ముతున్నానని హారిస్ పేర్కొన్నారు.

## తుపాన్ సమయంలో వ్యాధుల నియంత్రణకు

# మూడు అంచెల వ్యూహం!

### సంసిద్ధత, ప్రతిస్పందన, ఇతర చర్యలపై కొత్త విధానాలు

### మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ చర్యలు



విశాఖ సముద్ర తీరప్రాంతంలో తుపాన్ హెచ్చరికలు చేస్తున్న జీవీఎంసీ అధికారులు

విజయవాడ, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాన్ వంటి ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా ప్రామాణిక నిర్వహణ విధానాలు (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్) రూపొందించింది. తుపాన్ రాక ముందు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రులవారీగా సంసిద్ధత ఎలా ఉండాలి? వచ్చినప్పుడు వైద్యులు ఎలా స్పందించాలి? అనంతరం వ్యాధులు ప్రజలకుండా, పునరావాస, ఇతర చర్యలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో తీసుకోవాలన్న దాని గురించి 7 పేజీల్లో వైద్య శాఖ వివరించింది. రాష్ట్రానికి మొంథా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పూర్వ ఉత్తర్వులను సమీక్షి ంచి, డిజాస్టర్ మేనేజ్మెంటు (విపత్తు నిర్వహణ), వాతావరణ కేంద్రం అధికారులతో సంప్రదించి రూపొందించిన ప్రామాణిక నిర్వహణ విధానాల్లో.. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ, జిల్లా, భోదనాసుపత్రుల వరకు సంస్థాగతంగా తీసుకోవాల్సిన చర్యలు వైద్య ఆరోగ్య శాఖ వివరించింది. మంత్రి సత్యకుమార్ ఆమోదంతో వీటిని జిల్లాలకు వైద్య ఆరోగ్య శాఖ పంపింది. వీటిని తప్పకుండా అనుసరించాలని జిల్లా అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు.

#### పీహెచ్సీల్లో యాంటీ స్నేక్ వీనమ్, ర్యాబిస్ వ్యాక్సిన్లు సిద్ధంగా ఉండాలి

ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా యాంటీ బయాటిక్ మందులు, యాంటి స్నేక్ వీనమ్, 100 యాంటీ ర్యాబిస్ డోస్ లు నిల్వ ఉంచుకోవాలని తెలిపింది. ముఖ్యగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీ స్నేక్ వీనమ్ 30 వయల్స్ కనీసం 500 మందికి సరిపడా యాంటీ బయాటిక్ మందులు, ఓఆర్ఎస్ ఫ్లూయడ్స్ 500 ప్యాకెట్లు/ 200 బాటిల్స్ చొప్పున ఉండాలని స్పష్టంచేసింది. అనుపత్రుల సామర్థ్యానికి తగ్గట్లు అనుసరించాల్సిన విధానాల గురించి కొత్త ఎస్ఓపీలో వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. అలాగే... బాధిత ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ, అంటు వ్యాధులు ప్రబలకుండా, నీరు కలుషితం కాకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఆయా శాఖలతో సమన్వయం ఎలా ఉండాలన్న దానిపై కూడా ప్రామాణిక విధివిధానాల్లో వివరించింది.

#### రాష్ట్ర నోడల్ ఆఫీసర్గా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

'ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై పర్యవేక్షణ, సమన్వయ అధికారిగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి వ్యవహరిస్తారు. రాష్ట్ర సర్వైలెన్స్ ఆఫీసర్ అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎపిడమిక్ సెల్ 24 గంటలపాటు పనిచేయాలి. తుపాన్ సమయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర సెల్లో ఉన్న సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితుల గురించి తెలుసుకుంటూ సదరు శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు వైద్యసేవలను చేరువ వేయాలి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్తో డిస్ట్రిక్ట్ ఎపిడమిక్ కంట్రోల్ రూం అనుసంధానం జరగాలి. భారతీయ వాతావరణ శాఖ నుంచి వచ్చే తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా ఎపిడమిక్ కేంద్రాల్లో ఉండే వారు తమ పరిధిలోని వారితో సంప్రదిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి.

#### వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి

అసుపత్రుల్లో వైద్యులు, ఇతర పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఆయా ప్రాంతాల్లోని గర్భిణులు, వృద్ధులు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కలిగిన వారి వివరాలు సిద్ధం చేసుకోవాలి. తుపాన్కు, ప్రసవ అంచనా తేదీకి మధ్య 15రోజుల వ్యవధి కలిగిన గర్భిణుల వివరాలు సిద్ధంచేసుకోవాలి. తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా కనీసం 2 రోజుల ముందు దగ్గర్లోని ఆసుపత్రులకు వీరిని తరలించేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలి. ప్రతి 50వేల జనాభాకు ఒక ఐడీఎస్పీ (సర్వైలెన్స్) అధికారిని అందుబాబులో ఉంచాలి. అనుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, పారా మెడికల్, అంబులెన్సుల సిబ్బందిని సమన్వయం చేసుకునేలా వాట్సన్ గ్రూపులు ఏర్పాట్లు చేసుకోవాలి. సీహెచ్ఓలు, ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎం.లు ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. మంచినీరు, పారిశుధ్యం, ప్రాథమిక చికిత్సల గురించి వివరించాలి. సైక్లోన్ షెల్టర్లలో ఏర్పాటుచేసే వైద్య శిబిరాల్లో ఒక వైద్యుడు, సీనియర్ నర్సు, కనీసం ఇద్దరు సారా మెడికల్ సిబ్బంది ఉండాలి. 108, 104, 102 అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంధన సమస్య తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి. తుపాన్ బాధిత ప్రాంతాల్లోని వారిని అవసరాలకు తగ్గట్లు సమీపంలోని సీహెచ్సీ వంటి ఆసుపత్రులకు తరలించేందుకు వీటిని రెడీ చేయాలి.

#### వైద్య సేవలు వెంటనే అందించేలా సిద్ధంగా ఉండాలి

తుపాన్ సమయంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలి. బాధిత ప్రాంతాలను గుర్తించి రోగులకు వైద్య సేవలు అందించాలి. సైక్లోన్ షెల్టర్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. ప్రతి 6 గంటలకు క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షి స్తూ వచ్చిన వివరాలకు అనుగుణంగా వైద్య సేవలు కొనసాగాలి. వరదలు సంభవించే ప్రాంతాల్లో బోటు క్లినిక్కులను సైతం సిద్ధంచేయాలి. మత్స్య శాఖ వారితో సంప్రదించి ఇందుకు సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలి. తుఫాన్ కారణంగా నీరు కలుషితమయ్యే అవకాశాలున్నందున క్లోరిన్ మాత్రలు, జీచింగ్ పౌడరును స్థానికులకు అందించాలి. పంచాయతీ, గ్రామీణ నీటి పారుదల శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియ జరగాలి. విద్యుత్తు సరఫరాకు అవరోధం ఏర్పడితే వెంటనే ఆసుపత్రుల్లో జనరేటర్ వినియోగించేలా ముందస్తు చర్యలు ఉండాలి. కనీసం 3 రోజుల పాటు జనరేటర్ వినియోగానికి తగ్గట్లు ఇంధనం నిల్వలో ఉండాలి. ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ప్రతి స్పందన)లు సిద్ధంగా ఉండాలి. జిల్లా కేంద్రం మంచి వచ్చే అదేశాలకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాలకు ఈ టీంలు వెళ్లాలి. డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తిచెందకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

## పాలిటెక్నిక్ సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా

గుంటూరు విద్య, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఈనెల 27, 28తేదీల్లో నిర్వహించాల్సిన పాలిటెక్నిక్ డిప్లొమా సప్లిమెంటరీ పరీక్షలు (సి-16,సి-20 స్కీములు) ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సూచనల మేరకు వాయిదా వేయబడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణా మండలి (ఎస్బిటిఈటి -ఏపి) కార్యదర్శి తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలు త్వరలో ప్రకటించబడతాయని, అభ్యర్థులు ఎస్బిటిఈటి అధికారిక వెబ్సైట్ ఎస్బిటిఈట్.ఏపి.జివోవి. ఇన్ను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని కార్యదర్శి సూచించారు.

## విద్యుత్ ఉద్యోగులకు సెలవులు రద్దు



గుంటూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో విద్యుత్ ఉద్యోగులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానం




కోవూరు (నెల్లూరు), అక్టోబరు 26 ప్రభాతవార్త: సమాజ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోవూరు పోలీస్స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు ఎనలేనివన్నారు. ఒక యూనిట్ రక్తంతో మరో ముగ్గురు ప్రాణాలను రక్షించవచ్చనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు, సీఐలు సురేంద్రబాబు, శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న ఎస్సైలతో పాటు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్రెడ్డి, సీనియర్ నాయకులు జెట్టి మదన్మోహన్రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ శ్యామ్ సుందర్రెడ్డి, బాల రవి, సీహెచ్ పెంచలయ్య, చిన్నయ్య, రమేష్ యాదవ్, ఐదు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ హయాంలో మార్కెట్ కమిటీలు నిర్వీర్యం

### మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ విమర్శలు

రాజమహేంద్రవరం, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని, మురుగు కాలువలు, పంట కాలువాలలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులు ఆరోపించారు. ఆదివారం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో నరసాపురం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇవ్వవలసిన రూ.1645 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతుకు ఏడాది వరకు డబ్బులు చెల్లించేవారు కాదని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలలో రైతుల ఖాతాలో సొమ్ము జమచేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. చైర్మన్గా జక్కం శ్రీమన్నారాయణ ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులందరికీ బొమ్మిడి నాయకర్, పొత్తూరి రామరాజులు అభినందనలు తెలిపారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో రైతుల సంక్షేమం కోసం ఈ కమిటీ కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్, విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ సూచించారు.

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీత మహాలక్ష్మి, పీతల సుజాత, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరాజులు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారక రామారావు, బందెల రవీంద్ర తదితరులు మాట్లాడారు. జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున



## రక్తదానం గొప్పదానం

సంగం (నెల్లూరు), అక్టోబరు 26 ప్రభాతవార్త:సంగం మండలకేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పోలీసులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదానమని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆత్మకూరు డివిజన్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసం సమయాల్లో ప్రజలు ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క రక్తదానానికి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్చంధంగా రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ పావనీ, డిఎస్పి వేణుగోపాల్, తాళ్లూరు గిరినాయుడు, కాటమరెడ్డి రవీంద్రరెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు బాణా శ్రీనివాసులు రెడ్డి, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, డైరక్టర్లు పట్టాభిరామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, గునుపూడి గిరి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, జెండాదిబ్బ నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి

### చైర్మన్ సాయి సహా 15 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం

శ్రీకాళహస్తి, అక్టోబరు 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్గా నామినేట్ చేసిన జనసేనకు చెందిన కొట్టె సాయి ప్రసాద్ ఆలయంలోని మహిమాన్విత అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీగా విచ్చేసారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఎమ్మెల్యేలు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ శాసనసభ్యుడు ఎస్సివి నాయుడు హాజరయ్యారు. ఆలయంలో మహిమాన్వితమైన అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రమాణం చేయాలని నిర్ణయించారు. దాంతో కొంత గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఇక్కడ స్థలం తక్కువ కావటం అక్కడ నుంచి రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలకు వెళ్ళు భక్తులకు అంతరాయం కల్గింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా అధికారులు, పాలకుల సమన్వయ లోపం స్పష్టంగా కనబడింది. దాంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో 16 మంది సభ్యులను నియమించారు. వారిలో ఈ నెల 24న బిజెపి సభ్యురాలు కోలా విశాలాక్షి, తెలుగుదేశం సభ్యులు వాకచర్ల గుర్రప్ప, గోపినాథ్, లక్ష్మమ్మ ప్రమాణం చేయగా ఆదివారం తెలుగుదేశం పార్టీకి చెందిన బీలా స్రవంతి (ఎలమంచిలి), చిన్నప్రోలు లక్ష్మినారాయణ (పుట్టపర్తి), కుసుమ కుమారి.కె (ఒంగోలు), కొమ్మనబోయిన రజని (చీరాల), కొప్పర్ల నాగరాజు (చింతలపూడి), కొమ్మురి విజయమ్మ



చైర్మన్గా సాయి, సభ్యులుగా ప్రమాణం చేయిస్తున్న ఇఓ బాపిరెడ్డి

(నెల్లూరు సిటి), రుద్రాక్షల కౌసలమ్మ (వెంకటగిరి), కల్కై సావిత్ర (రాజంపేట), పెనగలూరు హేమావతి (కడప), జనసేనకు చెందిన దండి రాఘవయ్య (శ్రీకాళహస్తి), పగడాల మురళి (తిరుపతి)లు ప్రమాణ స్వీకారం చేసారు. తెలంగాణకు చెందిన ప్రకాష్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఎక్స్ అఫీషియో సభ్యుడుగా ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన సంబంధం గురుకుల్కు అవకాశం కల్పించారు. కొత్త బోర్డు గతంలో పని చేసిన వాకచర్ల గుర్రప్పశెట్టి, సంబంధం గురుకుల్లు ఉన్నారు. ఆదివారం సభ్యులచే ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి పర్యవేక్షణలో ఒకేసారి ప్రమాణం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం ఆదివారం సమావేశం హాలులో మొదటి సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. అలాగే కలసికట్టుగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలించాలని సూచించారు.

## ఆర్పిఎఫ్ నియామకాలలో మార్పులు

### రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీ

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త: భారతీయ రైల్వేలో చేపట్టబోయే ఆర్పిఎఫ్ కానిస్టేబుల్స్, సబ్ ఇన్స్పెక్టర్ నియామకాల వయోపరిమితిని శారీరక కొలతలను పెంచుతూ రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇటీవల రైల్వే రక్షక దళం (ఆర్పిఎఫ్) క్యాడర్ నియామకాల ప్రక్రియను సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్సెస్లో విలీనం చేసిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి దేశవ్యాప్తంగా ఖాళీలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సి) ఏటా నిర్వహించే నియామకాల ద్వారా ఆర్పిఎఫ్ ఖాళీలను సైతం ఎస్ఎస్సి భర్తీ ప్రక్రియ ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో భాగంగా ఆర్పిఎఫ్ నియామకాల నిబంధనలను "ఆర్పిఎఫ్ అమెండ్మెంట్ రూల్స్ 2025" సవరిస్తూ ఈమేరకు రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. తాజాగా అమలులోకి వచ్చిన ఈవిధానం మేరకు ఎగ్జిక్యూటివ్ క్యాడర్ కానిస్టేబుల్ పోస్టుల అభ్యర్థుల వయోపరిమితి 18-23 సంవత్సరాలు గాను, ఎత్తు 170 సెంటిమీటర్లకు పెంచారు. అలాగే నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ కానిస్టేబుల్ పోస్టులకు అభ్యర్థి కనీస ఎత్తును 165 సెంటిమీటర్లు. ఇక ఛాతీ కొలతలు 85/ 80 సెంటీమీటర్లు, ఈరెండు క్యాడర్లలో ఎలాంటి మార్పులు లేవు.

## కాకినాడ- మైసూరు మధ్య బై వీక్లీ ఎక్స్ప్రెస్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని కాకినాడ మైసూరుకాకినాడ మధ్య ప్రత్యేక బై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. నెంబర్ 07033 ప్రత్యేక రైలు నవంబర్ 03 నుంచి 28 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నెంబర్ 07034 బై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు నవంబర్ 4 నుంచి 29 వరకు ప్రతి మంగళ, శనివారాలలో మైసూరు నుండి బయలుదేరి మరుసటి రోజు కాకినాడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్, సేడం, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ, కెంగేరి, మాండ్యా స్టేషన్లలో నిలుస్తాయి.

# అంకితభావంతో పనిచేద్దాం



### పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తెద్దాం

### జనసేన కార్యకర్తల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్

శ్రీకాళహస్తి, అక్టోబరు 26 ప్రభాతవార్త: జనసేన పార్టీ అంటే క్రమశిక్షణకు మరో పేరు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారు, మనందరం అంకిత భావంతో పనిచేసి పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్ఎస్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జనసేన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడు తూ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనటానికి శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా కొట్టె సాయికి వరించిందంటే ప్రతి ఒక్కరు పార్టీలో గుర్తింపుకు నిదర్శనమన్నారు. ఎక్కడ ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా వెళ్ళి సమీక్షిస్తున్నారని వివరించారు. పదవులు అవకాశాన్ని బట్టి వస్తాయని ఎవ్వరూ బాధ పడకూడదన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తలు పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. జనసేన ఎమ్మెల్యేలు జంగాలపల్లి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, ప్లానింగ్ వర్కింగ్ కమిటి చైర్మన్ పగడాల మురళి, శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి, రాజారెడ్డి, కిరణ్ రాయల్, తాతం శెట్టి నాగేంద్ర, బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, గరికపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్

జగ్గయ్యపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రముఖ సినీనటులు సుమన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈకార్యక్రమంలో ముఖ్య, విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. పట్టణశివారులోని పివిఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో తపోవన్ స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ జరిగింది. సభలో ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నేటితరం బాలలు క్రీడల్లో, ముఖ్యంగా కరాటే వంటి ఆత్మరక్షణ కళల్లో ముందుకు రావటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాలను పెంపొందించటం అవశ్యమన్నారు. కార్యక్రమంలో కర్రసాము ప్రదర్శన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ బాలలను విశేషంగా ఆకర్షించారు. స్కూలు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మందడపు సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సినీ ప్రముఖులు సుమన్ తల్వార్ మాట్లాడుతూ కరాటే ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు చక్కగా శిక్షణ ఇస్తున్న తపోవన్ విద్యాలయ కరాటే టీచర్ పూజను ప్రత్యేకంగా అభినందించారు. చివరగా బెల్ట్ ఎగ్జామ్లో పాల్గొన్న విద్యార్థులకు సుమన్ బెల్ట్స్, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా ప్రతాప్కుమార్, తపోవన్ విద్యాలయ డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ, స్థానిక సిఐ పి వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుపై పోలీసులను అభినందించిన సుమన్ జగ్గయ్యపేట పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని నాలుగు పోలీస్స్టేషన్ల పరిధిలో ప్రజల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రముఖ సినీనటులు సుమన్ ప్రశంశించారు. ఆదివారం జగ్గయ్యపేట పట్టణానికి విచ్చేసిన సుమన్ పోలీసు అధికారుల అభ్యర్థనతో స్థానిక పోలీస్స్టేషన్ను సందర్శించారు. దొంగతనాలు, ఎలాంటి నేరాలు జరిగినా వాటిని రికార్డుచేసి కోర్టుకు అవసరమైన సాక్ష్యాలను, నేర పరిశోధన త్వరితగతిన పూర్తిచేసే వీలు కలుగుతుందని సుమన్ అన్నారు. ఇలా ముఖ్యమైన వీధుల్లో కెమెరాలు ఏర్పాటు చేయటం తనకు ఎంతో ఆశ్చర్యాన్ని సంతోషాన్ని కలిగించాయని స్పందన తెలియజేస్తూ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజులను అభినందించారు.



27 -10pg 9 cheli 2.qxd:27 -10pg 9 cheli 2.qxd 1/1/02 6:30 AM Page 1





# కంటిచూపు లేకపోయినా..

**ఆమె కళ్లతో ఈ ప్రపంచాన్ని చూడలేదు. కానీ మనుషులను బాగా అర్థం చేసుకోగలదు. వారి మనసులను తెలికపరిచే చక్కటి పాటలను పాడ గలదు.** ప్రతి మదిలో భక్తిభావాన్ని రగల్చగలదు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల కంచుకోటలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆ బాలికను అందరూ 'సుక్మా లతా మంగేష్కర్' అని పిలుస్తుంటారు. ఆమె పేరు సోధి వీరే. పుట్టిన కొన్నేళ్లకే ఆమె కంటిచూపును కోల్పోయింది. పేదరికం కారణంగా తల్లిదండ్రులు వెంటనే వైద్యం చేయలేకపోయారు. దీంతో సోధి వీరేకు శాశ్వతంగా కంటిచూపు దూరమైంది. ఆకార్‌కు చెందిన గురుకుల పాఠశాలలో ఆమెను చదివించారు. అక్కడ సాధారణ విద్యతో పాటు సంగీతాన్ని నేర్పించారు. అక్కడే పాటలు, గేయాలను అద్భుతంగా ఆలపించడాన్ని సోధి నేర్చుకున్నారు. ప్రస్తుతం సుక్మాలోని పీఎం శ్రీ స్కూల్‌లో ఆమె ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. కష్టాలను ఎదుర్కొంటూ, పేదరికం, వైకల్యంతో పోరాడుతున్నప్పటికీ సోధి వీరే ఎన్నడూ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోలేదు. పోలంపల్లి చుట్టూ ఉన్న అడవులు ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట. ఈ అడవుల్లో గతంలో ఎన్నో ఎన్కౌంటర్లు జరిగాయి. రక్తపాతం సంభవించింది. తుపాకీ కాల్పుల మోతలవల్ల ఇక్కడి ప్రజల మనసుల్లో భయాలు నాటుకుపోయాయి. ఈ భయాలు, ఆందోళనలను పటాపంచలు చేసే మహత్తర అస్త్రంగా సోధి వీరే గొంతుక మారింది. 'ఆవో గాయే' మహిమా భోలేనాథ్ కీ లాంటి ఎన్నో భక్తి గీతాలతో గ్రామస్థులను ఆమె చైతన్యవంతం చేస్తున్నారు. ఈ పాటలు విన్నవారు ఎవరైనా సరే సోధి వీరేకు కంటిచూపు లేదంటే అస్సలు నమ్మరు. మ్యూజిక్ టీచర్ కావాలనేది సోధి వీరే జీవిత లక్ష్యమని, ఆమెకు సంగీతపరంగా మరింత శిక్షణ అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానికులు సహకారాన్ని అందించాలని వారు నిర్ణయించారు.

# అవరోధాలను నిరోధించి, అపరాజితగా నిలిచి..

**రావణుడ్ని సంహరించి రాములోరు సీతమ్మను గెలుచుకున్నది విజయ దశమి నాడే! అర్జునుడు గాండీవం ధరించి.. కురు సేనలను తరిమికొట్టి కురుక్షేత్ర సంగ్రామ విజయానికి నాంది పలికిందీ విజయ దశమి రోజే! ఇదే విజయ దశమి సందర్భంగా ఈ ఆడబిడ్డ గొప్ప గెలుపును అందుకుంది. ఈ విజయ తీరానికి ఆమె అలవోకగా చేరుకోలేదు! ఎదురైన ప్రతి ఆటంకాన్నీ దీక్షగా దాటింది. అవకాశం వచ్చిన ప్రతిసారీ పట్టుదలతో ప్రయత్నించింది. అవరోధాలను నిరోధించి, అపరాజితగా నిలిచి.. డీఎస్పీగా గెలిచిన అల్లెపు మోనిక విజయగాథ ఇది..**

ములుగుకు పద్నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మల్లంపల్లి. మోనిక అదే ఊళ్లో ఓ ప్రైవేట్ బడిలో పది దాకా చదివింది. ఆమె తండ్రి సమ్మయ్య పంక్చర్ షాప్ నడుపుకొంటాడు. తల్లి సరోజన సాధారణ గృహిణి. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు. తాము ఎంత కష్టపడ్డా పిల్లలు బాగా చదువుకోవాలని వాళ్ల ఆరాటం. అందుకు తగ్గట్టే మోనిక, ఆమె చెల్లెలు మానస చక్కగా చదివేవారు. టెన్త్ తర్వాత హనుమకొండలో ఇంటర్ ఎంపీసీలో చేరింది మోనిక. 985 మార్కులతోని కాలేజ్ టాపర్‌గా నిలిచింది. 'మా మేనమామలు సాఫ్ట్‌వేర్ ఫీల్డులో పని చేస్తున్నారు. వాళ్ల పనిగంటలు, టార్గెట్‌లు తెలుసు. జీతం ఎక్కువే! కానీ, సంతోషం తక్కువ. గవర్నమెంట్ జాబ్‌లో ఒత్తిడి ఉన్నా సంతృప్తి ఉంటుంది. నాకు గుర్తింపు రావాలంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే మార్గం అనుకున్నా! అదే చెబితే.. ఇంట్లోవాళ్లూ అందుకు ఒప్పుకొన్నార్తు అని నేడు తాను అందుకున్న విజయానికి భూమికను చెప్పుకొచ్చింది మోనిక.

**లక్ష్యం దిశగా....** సివిల్స్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న మోనిక.. డిగ్రీలో ఆర్ట్స్ తీసుకోవాలనుకుంది. ఆ విషయం తెలిసి.. అందరూ ఇంజినీర్లు అయితుంటే.. ఆర్ట్స్ చదివి ఏం చేస్తవ్? అని ఎందరో వింతగా చూశారు. అర్జునుడు పక్షి కన్నునే గురి చూసినట్టు.. మోనిక తన దృష్టంతా సివిల్స్‌పైనే సారించింది. మేనమామ సలహాతో డిగ్రీ కోసం హైదరాబాద్ బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీలో జాయిన్ అయ్యింది. నగరంలో చదువంటే.. ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అమ్మానాన్నకు భారమవుతానా అనుకుంది. బిడ్డ దిగులు చూసి.. భరోసా ఇచ్చారు తల్లిదండ్రులు. మా రెక్కలు ఆడినంత కాలం.. నువ్వు ఎగురుతూనే ఉంటావు తల్లీ అన్నారు. ఈ ఆటంకాన్నీ అధిగమించింది. హాస్టల్‌లో ఉంటూ.. కాలేజీకి వెళ్లేది మోనిక. బిడ్డకు ఏనాడూ కష్టం రావొద్దని.. రెక్కలు ముక్కలు చేసుకునేవాడు సమ్మయ్య. ఎకరం కన్నా తక్కువ ఉన్న చెలకలో సరోజన చెమట చిందించేది. బిడ్డ చదువు ఆగిపోవద్దనే ఆరాటంతో పోరాటమే చేశారిద్దరూ! బిడ్డల కోసం చాల కష్టపడేది. ఏదైనా ఇబ్బందైతే నా అన్నలు, తమ్ముళ్లు ఆదుకునేటోళ్లు. ఈ అక్కకే కాదు.. అక్క బిడ్డలకూ అండైనరు అంటుంది సరోజన. ఆ సాయం చేసిన తన అక్క, చెల్లె బిడ్డలే సరోజనకు ఆదర్శం. చక్కగ చదువుకోవడం వల్లనే కదా.. మంచి ఉద్యోగాలు చేస్తున్నారు



అనుకునేది. తన బిడ్డ కూడా వాళ్లలా ఉన్నతంగా ఎదగాలని ఆశపడేది.

**ఏడాది పోరాటం.....** కాలేజీలో అయితే చేరింది.. కానీ, ఇక్కడ మోనికకు పెద్ద అవరోధమే ఎదురైంది. చిన్నప్పటి నుంచి తెలుగు మీడియం చదివిన ఆమెకు.. ఇంగ్లిష్‌లో పాఠాలు బోధిస్తుంటే అర్థం కాక దుఃఖమొచ్చేది. క్లాస్‌మేట్స్‌తో కలవడానికీ మొహమాటపడేది. వాళ్ల కమ్యూనికేషన్ స్కిల్స్ చూసి.. తనూ అలా మాట్లాడాలనుకునేది. కానీ, ఇంగ్లిష్ అంతగా రాకపోవడంతో ఆత్మనూన్యతకు లోనయ్యేది. పాఠంలో ఏదైనా డౌట్ వచ్చినా.. వచ్చీరాని ఇంగ్లిష్‌తో క్లాస్‌లో అడగలేక, అర్థమైందన్నట్టుగా తలూపేది. ఓ ఆరు నెలలు పుస్తకాలతో కుస్తీ పట్టింది. అర్థం కాని విషయాలను హాస్టల్‌మేట్స్‌ని అడిగి తెలుసుకునేది. క్లాస్‌లో కాకుండా.. లెక్చరర్ ఒంటరిగా ఉన్నప్పుడు వెళ్లి తన సందేహాన్ని వెలిబుచ్చేది. చదువుపై మోనిక కనబరిచే శ్రద్ధ చూసి అధ్యాపకులూ ప్రోత్సహించేవారు. మా ఎకనామిక్స్ లెక్చరర్ ఆలిస్ మేడం నాలో సబ్జెక్ట్ ఉందని ఎంతగానో ఎంకరేజ్ చేసేది. ఎన్నాళ్లని ఇంగ్లిష్‌కు భయపడటం అనుకున్నా. హాస్టల్ ఫ్రెండ్స్‌తో మాట్లాడి ఇంగ్లిష్ నేర్చుకున్నా. ఆ భాష మీద గ్రిప్ వచ్చాక.. సబ్జెక్టులపై పట్టు సాధించగలిగాను. ఓ ఏడాదిపాటు కష్టపడ్డాన్న అని తన వెనుకబాటుని గెలిచిన తీరును చెప్పుకొచ్చింది మోనిక. ఎదిగిన ఆడపిల్ల ఇంటి దగ్గర కనిపించగానే.. పెండ్లి ఎప్పుడు చేస్తరు? ఇంకో బిడ్డ కూడా ఎదుగుతున్నది.. తొందరపడండి అన్న మాటలు మొదలయ్యాయి. వారికి సరోజన మంచి సమాధానం చెప్పేది. నా బిడ్డలకు ఉద్యోగాలొచ్చినాంకనే పెండ్లి చేస్తా! అది సదువుకుంటాంది. మంచి ఉద్యోగం చేస్తనంటాంది. అది ఏదో సాధించాలని కలలు కంటాంది. నా బిడ్డ గెలిచిన తర్వాతనే పెండ్లి సంగతి అని అందరి నోళ్లూ మూయించింది. తండ్రి కూడా అదే మాటమీదున్నడు. తల్లిదండ్రుల అండదండలు మోనికకు వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చాయి. సివిల్స్ అనే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలంటే.. ముందుగా గ్రూప్స్ సాధించాలని నిశ్చయించుకుంది.

**కలలు పండిన రోజు...** హైదరాబాద్‌లో కోచింగ్ సెంటర్లు మళ్లీ తెరిచేదాకా ఇంట్లోనే ప్రిపేర్ అయింది మోనిక. 2022లో గ్రూప్స్ నోటిఫికేషన్ వచ్చింది. పట్టుదలతో చదివి గ్రూప్స్‌ని సాధించింది. మేం చదువుకోలే. మీరైనా మా కలలు నెరవేర్చండి అన్న సరోజన మాటను ఇద్దరు బిడ్డలు నిజం చేశారు. మోనిక గ్రూప్స్‌లో విజయం సాధించింది. డీఎస్పీగా ఎంపికైంది. ఎంబీఏ చదివిన చిన్న బిడ్డ ఐటీ కంపెనీలో కొలువు సాధించింది. ఇక్కడితో నా విజయం పరిపూర్ణం కాలేదంటున్నది మోనిక. సివిల్స్ సాధించి.. కలెక్టర్ కావాలన్నదే తన లక్ష్యం అని నిండు విశ్వాసంతో చెబుతున్నది. ఆడపిల్ల చదువుకి కావాల్సింది డబ్బు కాదు. పట్టుదల ముఖ్యం. అమ్మానాన్నల అండదండలతోనే ఈ విజయం సాధ్యమైంది. వాళ్ల కండ్లల్లో ఆనందం చూసి గర్వంగా ఫీలవుతున్నాఅంటున్న మోనికను ఎన్నెన్నో ఆటంకాలు పలకరించాయి. అన్నిటినీ అధిగమించి ఆమె సాధించిన గెలుపు మరెందరో ఆడబిడ్డలకు విజయ దిశను చూపిస్తుంది అనడంలో సందేహం లేదు!

# టీ బదులు ఇది తాగండి !



**వేపుడు కూరలు తినొద్దు, కాయగూరలను ఉడికించి తాలింపు పెడితే మంచిది అంటున్నారు ఆహార నిపుణులు. అలా కూరగాయల్ని ఉడికించాక.. ఆ నీటిని పారబోస్తున్నారా! ఆ నీళ్ల తాగటం వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో తెలుసా..**

- కూరగాయలు ఉడికించిన నీళ్లలో చిటికెడు ఉప్పు కలిపి తాగారంటే శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందుతాయి. ఇంకా రుచిగా ఉండాలంటే కాస్తంత మిరియాల పొడి జోడిస్తే సరి.
- ఈ నీరు తేలిగ్గా జీర్ణమై వెంటనే శక్తి కలుగుతుంది.
- వెచ్చగా ఉన్నప్పుడు తాగితే.. అలసట పోయి ఉత్సాహంగా ఉంటుంది. కాఫీ, చాయ్‌లకు బదులు ఈ నీటిని తాగటం అలవాటు చేసుకుంటే ఆరోగ్యం సురక్షితం.

4.బరువు తగ్గాలనుకునేవారికి ఈ నీరు తాగడంలా పనిచేస్తుంది.

- గోరుచిక్కుడు, క్యారెట్, క్యాబేజ్, క్యాలీఫ్లవర్, బీట్రూట్, దోస, స్థిర కొద్దికొద్దిగా చేర్చి ఉడికించి తాగితే మరింత ఉపయోగం. రక్తహీనత నుంచి బయటపడొచ్చు.
- ఆ నీటిని అలాగే తాగటం ఇష్టం లేకపోతే.. సూప్, పులుసు, నూడుల్స్, పాస్తా, ఫ్రైడ్ రైస్ వంటి వాటిలో ఉంటాయి.

# మెనోపాజ్‌కి మరో కోణం !




పెరిగే బరువు, వేడి ఆవిర్లు, సరిగా నిద్ర పట్టకపోవడం.. మెనోపాజ్ అనగానే గుర్తుకొచ్చేవే ఇవి. ఇక మారిపోయే భావోద్వేగాలు సరేసరి. అనుభవించేవారికే తెలుస్తుంది. ఆ ఇబ్బంది ఏమిటో? అందుకే ఈ దశను మహిళల జీవితంలో ఓ సవాలుగానూ చెబుతారు. అయితే దీన్నీ ఒకసారి సానుకూలంగా ఆలోచించి చూద్దామా? మామూలు రోజుల్లో ఎలాగున్నా.. పీరియడ్స్‌లో పనిచేయడం ఎంత ఇబ్బందిగా ఉంటుందో కదా! వస్తే ఒక గోల. సమయానికి రాకపోతే అదో భయం. ఇక ఆ సమయంలో ఉండే నొప్పి, చికాకు సంగతి సరేసరి. భావోద్వేగాలన్నీ చుట్టుముడతాయి. పీరియడ్ మైగ్రేన్ ఉన్నవారి సంగతైతే చెప్పనక్కర్లేదు. ఎక్కడికి వెళ్తున్నా ప్యాడ్ మోసుకెళ్లాలి. వేడుకలు, పండగల వేళ వచ్చిందా.. సంబరాలు, పూజలన్నింటికీ దూరంగా ఉండాల్సిందే. మెనోపాజ్‌తో నెలసరి గొడవ వదిలిపోతుంది. అంటే ఈ సమస్యలన్నీ పోయినట్లేగా! వేడుకేదైనా ఎప్పుడైనా సిద్ధమైపోవచ్చు. పెళ్లి కాకముందు చదువు, ఉద్యోగాలంటూ పరుగు. పెళ్లయ్యాక ఇంటి బాధ్యతలు, పిల్లల చదువులతో తీరికుండదు. మెనోపాజ్ దశకు చేరుకునేసరికి పిల్లలు వాళ్ల పనులు వారు చేసుకునే స్థాయికి చేరుకుంటారు. అంటే మనకోసం సమయం దొరికినట్టే. ఇప్పుడైనా ఇతరుల కోసం ఆలోచించక 'నాకేం కావాలి' అని ఆలోచించండి. ఒక అధ్యయనం ప్రకారం ఈ సమయంలో మహిళలు ఇంతకాలం తమలో గూడుకట్టుకున్న అసంతృప్తిని బయటపెడుతుంటారట. మీకూ అలా అనిపించిందా చేయండి కానీ..నచ్చినట్టుగా ఉండండి. నచ్చింది చేయండి. భావోద్వేగాలూ అదుపులో ఉంటాయి. మీకూ సంతృప్తి. యవ్వనంలో ఏదైనా చేసేయగలమన్న ధైర్యం ఉంటుంది. ఆ భావన మెనోపాజ్ కూడా కలిగిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. తిరిగి కెరియర్‌లో చేరతారా? వ్యాపారం ప్రారంభిస్తారా? ఒంటరి ప్రయాణాలను ఆస్వాదిస్తారా.. ఎందుకని చేసేయండి. యాభైల్లో రాణిస్తున్నవారి జాబితాలో మీరూ చేరొచ్చు.

# చెలి చిట్కా

- తోడు పెట్టిన పెరుగు మరీ ఎక్కువ పులియకుండా ఉండాలంటే.. అందులో చిన్నగా తరిగిన రెండు కొబ్బరిముక్కలు వేయాలి. అలానే ఇడ్లీ, దోశ పిండి త్వరగా పులిసిపోకుండా ఉండేందుకు పిండిలో ఒకటో, రెండో తమలపాకులు వేస్తే సరిపోతుంది.
- బియ్యం, మైదా, శనగపిండితో ఎక్కువగా స్నాక్ ఐటమ్ చేస్తా కదా.. అవి కరకరలాడాలంటే బాగా వేడి వేడి నూనెలో కాకుండా కొంచెం చల్లారిన నూనెలో నెమ్మదిగా వేయించుకుంటే సరిపోతుంది.

# మొటిమలు, బ్లాక్‌హెడ్స్ పోవాలంటే..



జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అయితే జామకాయలే కాదు.. జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో మొటిమలు, బ్లాక్‌హెడ్స్ సమస్యలకు చెక్ పెట్టచ్చంటున్నారు నిపుణులు.

**మొటిమల నివారణకు....** మొటిమల సమస్యతో బాధపడే వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే......** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్, వీటికి జామాకు, కలబందతో చెక్ పెట్టచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతే మొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.









# టపాసులు కాదండోయ్ !

ఇంటింటా దివ్వెల కాంతులు, వీధివీధిలో టపాసుల హోరు. పండుగ అందచందాల్ని వర్ణించడానికి మాటలు సరిపోతాయా? భూచక్రాలు, విష్ణుచక్రాలు, చిచుబుడ్లు, మతాబులు, కాకర పూవొత్తులు, సీమ టపాకాయాలు, రాకెట్లు.. ఎన్నెన్ని వెలుగులు ఎంతెంత ధ్వనులు.. వాటి మీద మోజు కొద్దీ స్వీట్లూ, చాక్లెట్లను క్రాకర్స్‌లా చేశారు. నచ్చితే మీరూ ఇలాంటివి కొనుక్కోండి.













# గోవర్ధనపూజ

ఆధ్యాత్మికం

**రైతుల పండుగ ఇది**

ద్వాపరయుగంలో ప్రారంభమైన పూజ, అంతకు ముందు ఈ పూజను 'ఇంద్రయాగం' అనేవారు. ఇదా పేరుకు ఇంద్రయాగం కానీ ఏ విధమైన యాగాలు నిర్వహించరు. ఇంద్రుని షోడశోపచాలతో పూజించి నివేదనలు సమర్పిస్తారు. కార్తీకమాస ఆరంభంలో ఈ పూజ నిర్వహిస్తారు. ఈపూజకు ఆరాధ్యదైవం ఇంద్రుడు. ఇంద్రుడు తూర్పుదిక్పాలుడు. వర్షకారకుడు, వర్షాలు కురిస్తే పంటలు బాగా పండుతాయి. అందుకే ఈ పండుగనాడు ఇంద్రుని పూజిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఈ పండుగనాడు పలురకాలైన తీపి పదార్థాలు, రుచిగల వంటకాలు, అన్నపురాశులు.. గుట్టలు గుట్టలుగా వండి ఇంద్రునకు నివేదనగా సమర్పిస్తారు. అందుకే ఈపూజకు 'అన్నకూటం' అని మరొక పేరుకూడా ఉంది. శ్రీకృష్ణుడు, శ్రీమహావిష్ణువు అవతారమని ఇంద్రునకు తెలిసినా.. మానవుడుగా జన్మించాడు కనుక శ్రీకృష్ణుడు కూడా తనను పూజించాలని భవించాడు ఇంద్రుడు. అది గ్రహించిన శ్రీకృష్ణుడు, ఇంద్రుని గర్వం అణచాలని సంకల్పించాడు. ఎప్పటిలాగే ఇంద్రయాగం చేసేరోజు రానే వచ్చింది. గోకులంలోని వారంతా ఇంద్రుని పూజించడానికి సర్వం సిద్ధంచేసారు. అప్పుడు శ్రీకృష్ణుడు వారందరినీ పిలిచి, గోవర్ధన పర్వతాన్ని చూపిస్తూ ఈ రోజు నుంచి ఇంద్రుని పూజించడం మానేయండి. మనందరికీ పంటలు.. మన పశువులకు మేత ఇచ్చేది. ఈ గోవర్ధన పర్వతమే. కనుక నేటినుంచి ఈ పర్వతాన్నే పూజిద్దాం అన్నాడు. గోకులంలో వారందరకూ శ్రీకృష్ణుని మాటంటే వేదం. ఎందుకంటే శ్రీకృష్ణుడు ఎన్నో సందర్భాలలో, ఎందరో రాక్షసుల బారి నుంచి గోకులవాసులను కాపాడాడు. అందుచేత గోకుల ప్రజలంతా శ్రీకృష్ణుని మాట గౌరవించి ఇంద్రుని పూజించడం మాని గోవర్ధనపర్వతాన్ని పూజించడం ప్రారంభించారు. ఈ సంగతీ నారదుని ద్వారా తెలుసుకున్న ఇంద్రుడు కోపిగించి.. గోకులం మీద రాళ్లతో కూడిన భయకరమైన వర్షాన్ని కురిపించాడు. గోకుల వాసులంతా శ్రీకృష్ణుని శరణుకోరారు. శ్రీకృష్ణుడు వెంటనే గోవర్ధన పర్వతాన్ని తన చిటికనవ్రేలు మీద ఎత్తి, గొడుగులా పట్టుకుని తనవారినందరినీ గోవర్ధన పర్వతం కిందకు రమ్మనాడ్నడు. అందరూ గోవర్ధన పర్వతం కిందకు చేరారు. ఇంద్రుడు అలా ఏడు రాత్రులు, ఏడు పగళ్ళు రాళ్ళవాన కురిపిస్తూనే ఉన్నాడు. అప్పటికీ ఇంద్రుని గర్వం నశించి, అతనే స్వయంగా శ్రీకృష్ణుని దగ్గరకు వచ్చి శరణుకోరారు. శ్రీకృష్ణుడు ఇంద్రని క్షమించాడు. నాటి నుంచి ఇంద్రయాగం గోవర్ధనపూజగా మారిపోయింది.

27-10pg10exHMNWJQEACRPB.qxdo/:27-10pg10exHMNWJQEACRPB.qxd 1/1/02 6:35 AM Page 1



# ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్

## భారత్ మహిళల టీమ్‌కు టైటిల్



**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్, అండర్ 23లో భారత మహిళల జట్టు చరిత్రలో తొలిసారిగా టైటిల్ కైవసం చేసుకుంది. భారత్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ బృందం జపాన్‌ను ఓడించి ఈ టైటిల్‌ను దక్కించుకుంది. ఐదు కాంస్య, రెండు రజత పతకాలతో భారత మహిళల జట్టు మొత్తం 121 పాయింట్లు సాధించి, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన జపాన్‌ను నాలుగు పాయింట్ల తేడాతో ఓడించింది. మహిళల పోటీల చివరి రోజున హన్సిక లాంబా, సరిక రజత పతకం గెలుచుకున్న తర్వాత భారత్ అగ్రస్థానానికి చేరుకుంది. మహిళల 53 కిలోల ఫైనల్‌లో పోటీ పడిన లాంబా, ఛాంపియన్‌షిప్‌లలో భారత్‌కు తొలి రజతాన్ని అందించింది. బంగారు పతక పోరులో ఆమె జపాన్‌కు చెందిన హరునా మోరికావా చేతిలో 0-4 తేడాతో ఓడిపోయింది. దాదాపు 30 నిమిషాల తర్వాత, సరికా భారత్ ఖాతాలో మరో రజతం చేరింది. మహిళల 59 కిలోల ఫైనల్లో ఆమె జపాన్‌కు చెందిన రుకా నటమి చేతిలో 1-3 తేడాతో ఓడిపోయింది. మహిళల ఫ్రీస్టయిల్‌లో భారతదేశం తరపున పతకాలు గెలుచుకున్న ఇతర క్రీడాకారులలో నిషు (55 కిలోలలో కాంస్యం), నేహా (57 కిలోలలో కాంస్యం), పుల్కిత్ (65 కిలోలలో కాంస్యం), సృష్టి (68 కిలోలలో కాంస్యం), మరియు ప్రియ (76 కిలోలలో కాంస్యం) ఉన్నారు.

## మహిళల ఆసియా ఛాంపియన్‌షిప్..

# షైనా, దీక్షకు టైటిల్స్




**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్-2025లో షైనా, దీక్ష అండర్ 15 అండర్ 17 మహిళల సింగిల్స్ టైటిళ్లను గెలుచుకున్నారు. ఆదివారం జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత యువ క్రీడాకారిణిలు షైనా మణిముత్తు, దీక్షా సుధాకర్ వరుసగా అండర్15, అండర్17 విభాగాలలో ఈ టైటిళ్లను దక్కించుకున్నారు. ఫైనల్లో షైనా 21-14, 22-20తో జపాన్‌కు చెందిన చిహారు టొమిటాపై విజయం సాధించింది. అలాగే దీక్ష 21-16, 21-9 తేడాతో తన స్వదేశానికి చెందిన లక్ష్య రాజేష్‌ను ఓడించి భారతదేశానికి తొలి అండర్17 సింగిల్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. రజతం గెలిచిన లక్ష్యపై దీక్ష విజయంతో, అండర్17 విభాగంలో భారత్ 10 ఏళ్ల బంగారు పతక కరువుకు తెరపడింది. అలాగే షైనా ఆసియా అండర్15 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న భారతదేశపు నాల్గవ మహిళా సింగిల్స్ క్రీడాకారిణిగా నిలిచింది. కాగా భారత పురుష షట్లర్లు సెమీఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోయిన తర్వాత పురుషుల అండర్17, సింగిల్స్, డబుల్స్ విభాగాలలో రెండు కాంస్య పతకాలను సాధించారు. దీంతో భారత్ టోర్నమెంట్‌ను ఐదు పతకాలతో ముగించింది. వీటిలో 2 బంగారు, 1 రజతం మరియు 2 కాంస్య పతకాలు ఉన్నాయి.




## ఆస్ట్రేలియన్ పారా బ్యాడ్మింటన్..

# ప్రమోద్‌కు 2 స్వర్ణాలు

### సుకాంత్‌కు స్వర్ణం, రజతం


**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్-2025 లో ప్రమోద్ భగత్ రెండు స్వర్ణాలు సాధించగా, సుకాంత్ కదమ్ ఒక స్వర్ణం, ఒక రజతంతో మెరిశాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్‌లో ప్రమోద్ తన స్వదేశీయుడు మనోజ్ సర్కార్‌ను వరుస సెట్లలో (21-15, 21-17) ఓడించి క్లినికల్ ప్రదర్శన ఇచ్చాడు. పురుషుల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్ఎల్4 ఫైనల్‌లో సుకాంత్ కదమ్‌తో జతకట్టి భగత్ తన రెండవ స్వర్ణ పతకాన్ని సాధించాడు. అద్భుతమైన మూడు సెట్ల మ్యాచ్‌లో (21-11, 19-21, 21-18) భారత ద్వయం ఉమేష్ విక్రమ్ కుమార్-సూర్యకాంత్ యాదవ్‌లను ఓడించింది. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4లో సూర్య కాంత్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో (21-23, 21-14, 19-21) అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సుకాంత్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. వరుస కాగా ఇప్పటికే కమాండింగ్ ప్రదర్శనలతో మానసి జోషి 2 స్వర్ణ పతకాలను గెలుచుకుంది. మహిళల సింగిల్స్ ఎస్ఎల్3ను ఆస్ట్రేలియాకు చెందిన సెలిన్ వినోట్‌పై గెలుచుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యు5ను రుథిక్ రఘుపతితో కలిసి గెలుచుకుంది. పురుషుల డబుల్స్ ఎస్‌యు5లో రుతిక్ భాగస్వామి చిరాగ్ బరేతతో కలిసి ఇంగ్లాండ్‌కు చెందిన రాబర్ట్ డోనాల్డ్-సీన్ ఓఖిసుల్లివన్‌లను వరుస సెట్లలో ఓడించి స్వర్ణం సాధించారు. పురుషుల డబుల్స్ ఎస్‌హెచ్6లో శివరాజన్ సోలైమలై మరియు సుదర్శన్ ముత్తుస్వామి వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్నారు.

# ఆస్ట్రేలియా సిరీస్: టీం ఇండియాకు గుణపాఠం

## మ్యాచ్ నేర్పిన ఐదు అంశాలు




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌ను 1-2 తేడాతో కోల్పోయినా, ఈ సిరీస్ టీమ్ ఇండియాకు అనేక పాఠాలు నేర్పింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ సాధారణ శైలిలో బ్యాటింగ్, ఆకర్షణీయమైన ఇన్నింగ్స్ ద్వారా తమ సామర్థ్యం ఏపాటిదో చెప్పకనే చెప్పారు. ఫలితంగా మూడవ, చివరి వన్డేలో భారత్ ఆసీస్‌ను 9 వికెట్ల తేడాతో 69 బంతులు మిగిలి ఉండగానే ఓడించింది. భారత్ ముందు 237 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా రోహిత్, కోహ్లీ దానిని చిన్నదిగా చూపించడానికి అవకాశానీన వదిలిపెట్టలేదు. రోహిత్ 125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సులతో 121 పరుగులు, కోహ్లీ 81 బంతుల్లో 74 పరుగులు, ఏడు ఫోర్లు బాది భారత్‌ను ఈ జోడీ గెలిపించింది. అయితే, ఈ సిరీస్ నుండి టీమ్ ఇండియా చాలా నేర్చుకుంది. ఈ సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రాను టీమ్ ఇండియా స్పష్టంగా కోల్పోయింది. ఫాస్ట్ బౌలింగ్ లైనప్‌ను ఎవరూ నడిపించలేదు. మహమ్మద్ సిరాజ్ కూడా తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. అందువల్ల, బుమ్రా లేకపోయినా భారత్ పెద్ద జట్లపై బలంగా రాణించాల్సి ఉంటుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌ల్లోనూ శుభ్‌మాన్ గిల్ ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేదు. అతని వన్డే కెప్టెన్సీ బ్యాటింగ్‌తో అంత బాగా లేదు. అందువల్ల, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి పెద్ద స్కోరు సాధించే అవకాశం ఉన్నందున, అతను ముందుకు సాగడానికి బ్యాట్స్‌మన్‌గా బాగా రాణించాల్సి ఉంది. ఇక విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను జట్టు నుండి తొలగించడంపై నిరంతరం పుకార్లు వస్తున్నప్పటికీ, వారు లేకుండా టీం ఇప్పటికీ అసంపూర్ణంగా అనిపిస్తుంది. ఈ సీనియర్ ఆటగాళ్ళు ఇతర ఆటగాళ్లకు చాలా నేర్పుతారు. అయితే, రాబోయే టోర్నమెంట్‌కు ముందు రోహిత్, విరాట్ కోల్పోవడం జట్టు అనుభవాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అలాగే ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో భారత్ లోయర్ మిడిల్ ఆర్డర్ కూడా రాణించలేకపోయింది. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీష్ కుమార్, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్ళు బ్యాట్‌తో బాగా రాణించగలరు. కానీ వారు ప్రదర్శన ఇవ్వడంలో విఫలమయ్యారు. అందువల్ల, వారు కొంత బాధ్యత తీసుకుని రాణించాల్సి ఉంది.



## యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో

# గుకేష్, దివ్య డబుల్ స్వర్ణం

### నిహాల్ వ్యక్తిగత గోల్డ్ మెడల్

**న్యూఢిల్లీ:** యూరోపియన్ చెస్ క్లబ్ కప్-2025లో భారత గ్రాండ్‌మాస్టర్లు దొమ్మరాజు గుకేష్, దివ్య దేశ్‌ముఖ్ రాణించి, ఒక్కొక్కరు రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. ఓపెన్ విభాగంలో దొమ్మరాజు బోర్డు నంబర్ 1లో జట్టు టైటిల్, వ్యక్తిగత స్వర్ణాన్ని గెలుచుకోగా, దేశ్‌ముఖ్ మహిళల జట్టు టైటిల్, బోర్డు నంబర్ 2లో స్వర్ణాన్ని గెలుచుకుంది. టీమ్ సూపర్ చెస్ తరఫున ఆడుతున్న గుకేష్ ఐదు పాయింట్లలో 4 పాయింట్లు సాధించి రెండు డ్రాలు, మూడు విజయాలు సాధించి తన జట్టును విజయపథంలో నడిపించాడు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ టోర్నమెంట్‌ను మూడవ రౌండ్ నుండి ప్రారంభించగా, అతని జట్టు 14/14 స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక దివ్య సెర్కిల్ డి ఎచెక్స్ డి మోంటే-కార్లో జట్టు తరపున 14 లో 13 స్కోరుతో టైటిల్ గెలుచుకున్నారు. రెండవ బోర్డులో దివ్య ఆరు రౌండ్లలో 4.5 పాయింట్లు సాధించి టోర్నమెంట్ సమయంలో 2500 రేటింగ్ అవరోధాన్ని అధిగమించింది. మరో చోట, భారత్‌కే చెందిన నిహాల్ సరిన్ కూడా వ్యక్తిగత బంగారు పతకాన్ని సాధించాడు. బయేగాన్ పెండిక్ చెస్ స్పోర్ట్స్ క్లబ్ తరపున నాల్గవ బోర్డులో ఆడుతూ, అతను ఏడు రౌండ్లలో ఐదు పాయింట్లు సాధించాడు.

# యుఎస్ ద్రవ్యోల్బణంతో పడిలేచిన పసిడి ధరలు!

వాణిజ్యం



**ముంబయి, అక్టోబరు 26:** తొమ్మిది వారాలుగా లాభాల బాటలో పయనిస్తున్న పసిడి జోరుకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. బంగారం ధరలు ఇప్పటికే అత్యధిక స్థాయికి చేరాయన్న అంచనాలతో మార్కెట్లో దిద్దుబాటు జరగడంతో ఈ వారం ధరలు భారీగా నష్టపోయాయి. దీంతో తొమ్మిది వారాల లాభాల పరంపరకు తెరపడింది.అయితే అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనాల కంటే సానుకూలంగా రావడంతో పసిడి నష్టాల నుంచి కొంతమేర కోలుకుంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఈ ఏడాది రెండుసార్లు తగ్గించే అవకాశాలున్నాయన్న అంచనాలు బలపడ్డాయి. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గితే, ఎలాంటి వడ్డీ ఆదాయం లేని బంగారం వైపు పెట్టుబడిదారులు మొగ్గుచూపుతారు. ఇది పసిడి ధరకు మద్దతుగా నిలిచింది. మరోవైపు, వచ్చే వారం జరగనున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. ఒకవేళ ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరితే, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతాయి. ఫలితంగా సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఆగస్టు మధ్యలో రికార్డు స్థాయిలో ఔన్సుకు 4,381.52 డాలర్లకు చేరిన బంగారం, ఆ మరుసటి రోజు నుంచే పతనాన్ని ప్రారంభించింది. ఇదే సమయంలో గోల్డ్‌బ్యాక్డ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)ల నుంచి నిధులు భారీగా బయటకు వెళ్లాయి. ప్రస్తుత దిద్దుబాటు స్థిరపడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడంతో మార్కెట్లో అస్థిరత కొనసాగవచ్చు అని శాక్సో క్యాపిటల్ మార్కెట్స్ స్ట్రాటజిస్ట్ చారు చనానా తెలిపారు. పసిడి ధర 4,148 డాలర్ల వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని, మళ్లీ బుల్ ర్యాలీ మొదలవ్వాలంటే 4,236 డాలర్ల స్థాయిని స్పష్టంగా దాటాల్సి ఉంటుందని ఆమె వివరించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర 57 శాతం పెరిగింది. న్యూయార్క్‌లో స్పాట్ గోల్డ్ 0.3 శాతం నష్టపోయి ఔన్సుకు 4,113.05 డాలర్ల వద్ద ముగిసింది. ఈ వారంలో మొత్తం 3.3 శాతం నష్టాన్ని నమోదు చేసింది. గత వారం ఔన్సుకు 54 డాలర్లకు పైగా రికార్డు సృష్టించిన వెండి కూడా ఈ వారం 6 శాతం పైగా నష్టపోయింది.




# నవంబరు నుంచి అమలులోకి వస్తున్న మార్పులివే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కొత్త నెల నవంబర్‌లోకి అడుగు పెట్టనున్న క్రమంలో కొత్త నిబంధనలు, మార్పులు, సవరణలు అమలులోకి వస్తున్నాయి. నవంబరు 1వ తేదీ నుంచే చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి నెలా 1వ తేదీన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు సమీక్షిస్తాయి. గత మూడు నెలల నుంచి 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ వచ్చింది. ఈసారి నవంబర్ 1వ తేదీన సైతం 14 కిలోల వంట గ్యాస్, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు ఉండవచ్చు. వాటితో పాటు సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలను సైతం సవరించే అవకాశాలు ఉన్నాయి. కచ్చితంగా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ క్రెడిట్ కార్డ్ యూజర్లకు షాకిచ్చింది. క్రెడ్, మొబిక్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా చేసే ఎడ్యుకేషన్ చెల్లింపులపై కొత్త ఛార్జీలు విధిస్తోంది. థర్డ్ పార్టీ యాప్స్‌తో స్కూల్స్, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేమెంట్లు చేస్తే 1 శాతం ఛార్జ్ పడుతుంది. అలాగే రూ.1000 ఆపైన వాలెట్ లోడింగ్ చేస్తే 1 శాతం ఛార్జ్, కార్డ్ టు చెక్ చెల్లింపులకు రూ.200 వరకు ఛార్జీలు వర్తించనున్నాయి. బ్యాంకింగ్ సవరణ చట్టం 2025ని నవంబర్ 1వ తేదీ నుంచే అమలులోకి తీసుకొస్తున్నారు. ఇకపై బ్యాంక్ ఖాతాదారులు తమ ఖాతాలు, లాకర్లు, సేఫ్ కస్టడీలకు నలుగురు నామినీలను ఎంచుకోవచ్చు. అలాగే ఎవరికి ఎంత వాటా ఇవ్వాలి అనేదిసైతంనిర్ణయించుకోవచ్చు. మొదటి నామినీమరణిస్తే ఆటోమేటిక్‌గా రెండో నామినీకి అధికారం వస్తుంది. బ్యాంకింగ్ చట్టాల్లో పారదర్శకతను పెంచేందుకు ఈ నలుగుల నామినీల రూల్స్ తీసుకొస్తున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పెట్టుబడిదారుల రక్షణ,పారదర్శకతను పెంచేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఎఎంసి ఉద్యోగి లేదా వారి బంధువులు రూ.15 లక్షలకు మించి లావాదేవీలు చేస్తే ఆ వివరాలను సదరు కంపెనీ కంప్లైయన్స్ ఆఫీసరుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఈదశ పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేస్తుందని, అవకతవకలు జరగకుండా నిరోధిస్తుందని సెబీ చెబుతోంది. ఆధార్ జారీ సంస్థ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధార్ కార్డ్ అప్డేట్ ప్రక్రియను సులభతరం చేసింది. ఆధార్ కేంద్రానికి వెళ్లకుండానే పేరు, అడ్రస్, డేట్ ఆఫ్ బర్త్, మొబైల్ నంబర్ వంటివి ఆన్‌లైన్ ద్వారా ఇంటి నుంచే అప్డేట్ చేసుకోవచ్చు. బయోమెట్రిక్ వివరాల కోసం అయితేనే ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. కొత్తవ్యవస్థను తీసుకొచ్చింది. దీనిప్రకారం మీవివరాలను పాన్, పాస్ పోర్ట్, రేషన్‌కార్డు, స్కూల్ రికార్డులవంటి ప్రభుత్వ డేటాబేస్‌లతో ఆటోమేటిక్‌గా ధ్రువీకరిస్తుంది. దీంతో నేరుగా పత్రాలు అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు.




# ఇక వెండిపైనా తనఖా రుణాలు!

### వచ్చే ఏప్రిల్‌నుంచి అమలులోకి

**ముంబయి, అక్టోబరు 26:** బంగారంపై రుణాల మాదిరిగానే ఇకపై వెండిపై కూడా రుణాలు లభించనున్నాయి. భారత రిజర్వుబ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంటున్నది. కొత్త మార్గదర్శకాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్బీఐతాజా ఆదేశాలప్రకారంవాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సిఎస్) వెండి నగలు, ఆభరణాలు, కాయిన్స్‌ను తనఖా పెట్టుకుని రుణాలు మంజూరు చేయవచ్చు.అయితే వెండికడ్డీలు, ఇటిఎఫ్‌లపై రుణాలు ఇవ్వరాదని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి గరిష్టంగా 10 కేజీల వరకు వెండిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు. అలాగే 500 గ్రాముల బరువులోపు సిల్వర్ కాయిన్స్ తాకట్టు పెట్టుకోవడానికి అనుమతిఉంది. రుణ పరిమాణం వెండి ప్రస్తుత మార్కెట్‌విలువ ఆధారంగా నిర్ణయించబడుతుందని పేర్కొంది. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీకి రూ.1.70 లక్షల వద్దఉంది. కొన్ని నెలలక్రితం రూ.2 లక్షల మార్క్ దాటిన సంగతి తెలిసిందే. వెండిని కేవలం ఆభరణాలకే కాకుండా పారిశ్రామిక రంగాల్లోనూ విస్తృతంగా వినియోగిస్తున్నారు. వెండి మార్కెట్ పెరుగుదల నేపథ్యంలో ఆర్‌బిఐ నిర్ణయం ఆర్థిక రంగంలో కొత్త వెసులుబాటు అని భావిస్తున్నారు.

# మరోసారి తెరపైకి ప్రభుత్వ బ్యాంకుల విలీనం




**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల విలీనం మరోసారి వినిపిస్తోంది. మలివిడత విలీన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు సేవలందిస్తున్నాయి. అయితే వీటిలో నుంచి నాలుగు బ్యాంకులను విలీనం చేసి ప్రభుత్వ బ్యాంకుల సంఖ్యను 8కి పరిమితం చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. దీంతో నాలుగు బ్యాంకులు కనుమరుగు కానున్నాయి. దశాబ్దాలుగా సేవలందించిన ఆ బ్యాంకుల పేర్లు కనిపించవు. ప్రస్తుతం ఉన్న 12 బ్యాంకుల్లో నాలుగింటిని పెద్ద బ్యాంకుల్లో విలీనం చేయాలని కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. విలీనం చేసే బ్యాంకుల జాబితాలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఒబి), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బివోఎం) ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బ్యాంకులను దేశంలోని పెద్ద బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి వాటిల్లో కలిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ విలీన ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు తమకు ప్రభుత్వం నుంచి ఏ సమాచారం అందలేదని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి.బ్యాలెన్స్ షీట్ల బలోపేతం కోసమే ఈ మేరకు బ్యాంకుల విలీనానికి కేంద్రం మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక బ్యాంకులో మరో బ్యాంకును విలీనం చేయాలా వద్దా అనే నిర్ణయం దీర్ఘకాలిక దృక్పథంతో తీసుకోవాల్సి ఉంది. ఈ విషయంపై ఇప్పటి వరకు అధికారికంగా చర్చలు జరగలేదు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి సైతం అలాంటి ప్రతిపాదనలు ఏవీ రాలేదు. ఇప్పటి వరకు అయితే బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేసుకోవడంపైనా బ్యాంకులు దృష్టి సారిస్తున్నాయి. అయితే సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా కనీస ప్రజల వాటా సాధించేలా కొన్ని బ్యాంకులు ప్రభుత్వ వాటాను తగ్గించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మరొకరు చెప్పారు.



# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

### 702.280 బిలియన్ డాలర్లకు చేరిక

**ముంబయి, అక్టోబరు 26:** విదేశీ మారకపు నిల్వలు మరోసారి ప్రకాశించాయి. ఈనెల 17తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ డాలర్లుపెరిగి మొత్తం 702.280 బిలియన్ డాలర్లకు విదేశీ కరెన్సీ ఖజానాచేరింది. బంగారంనిల్వలు పెరుగుదల కారణంగానే ఈ వృద్ధి నమోదయిందని ఆర్బీఐ వెల్లడించింది. 2024 సెప్టెంబరు చివరిలో నమోదయిన 704.885 బిలియన్ డాలర్ల విదేశీ నిల్వలే ఇప్పటివకూ జీవితకాలగరిష్టంగా ఉన్నాయి. ఆర్బీఐగణాంకాలప్రకారం ప్రస్తుత సమీ క్షలో ఉన్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 1.692 బిలియన్ డాలర్లుతగ్గి 570.411 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 6.181 బిలియన్ డాలరు పెరిగి 18.546 బిలియన్ డాలర్లకుచేరాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్తిక అనిశ్చితిలు, ఫెడ్‌రిజర్వు ఫండ్‌రేట్ల తగ్గింపు వల్ల బంగారం సురక్షిత ఆస్థిగా భావించి పెట్టుబడులు పెడుతుండటంతోనే బంగారం డిమాండ్ భారీస్థాయిలో పెరిగింది.

# ఎంక్యాప్ టాప్‌టెన్‌లో నంబర్‌వన్ రిలయన్స్!




**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** దేశంలోని టాప్ పది మార్కెట్ విలువలున్న కంపెనీల్లో ఏడు కంపెనీల విలువలు 1,55,710.74 కోట్లు పెరిగాయి. సెలవులతో వారం రోజులు తగ్గినా ఈ దిగ్గజాలు టర్నోవర్ మాత్రం పెరిగింది. రిలయన్స్, టాటాకు చెందిన టిసిఎస్‌లు భారీగా లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46,687.03 కోట్లుపెరిగి రూ.19,64,170.74 కోట్లకు చేరింది. ఇక టిసిఎస్ మార్కెట్ టర్నోవర్ కూడా 36,126 కోట్లుపెరిగి రూ.11,08,021.21 కోట్లకు చేరింది. ఇక ఇన్ఫోసిస్ 34,938.51కోట్లుపెరిగి రూ.6,33,712.38 కోట్లకుచేరితే భారతీయ స్టేట్‌బ్యాంకు 13,892.07 కోట్లుపెరిగి 8,34,817.05 కోట్లకు చేరింది. బజాజ్ ఫైనాన్స్ 11,947.17 కోట్లుపెరిగి రూ.6,77,846.36 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్‌కూడా 9779.11కోట్లుపెరిగి రూ.11,57,014.19 కోట్లకు చేరితే జీవితబీమా సంస్థ 2340.25 కోట్లుపెరిగి మార్కెట్ విలువలు 5,62,513.19 కోట్లకు చేరాయి. ఇక ఐసిఐసిఐబ్యాంకు మార్కెట్ విలువలు మాత్రం 43,744.59కోట్లు క్షీణించి రూ.9,82,746.76 కోట్లకు చేరింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ విలువలు రూ.20,523.68 కోట్లు క్షీణించి రూ.5,91,486.10 కోట్లకుచేరితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు రూ.11,983.68 కోట్లు క్షీణించి రూ.15,28,227.10 కోట్లకు చేరాయి. టాప్ పది సంస్థల్లో రిలయన్స్ అగ్రగామిగా నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, ఐసిఐసిఐబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనిలీవర్, ఎల్‌ఐసిలు నిలిచాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తం

### - రాష్ట్ర ప్రత్యేక అధికారి వినయ్ చంద్

**నక్కపల్లి ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి అండగా నిలబడాల్సిన అవసరం మనందరికీ ఉందని అనుక్షణం గ్రామస్థాయి అధికారి దగ్గర నుంచి మండల స్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి ,రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి వినయ్ చంద్ సూచించారు. ఎస్. రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు అందరితో చర్చించారు. ముందుగా మండలంలో ఉన్న పరిస్థితులు మత్స్యకార గ్రామాల్లో ఉన్న పరిస్థితులు ఆర్డీవో వివి రమణ తెలియజేశారు. అనంతరం గ్రామాలకు రహదారులు సక్రమంగా ఉన్నాయా.. లేవా.. మత్స్యకారులకు వేటకు వెళ్లకుండా సమాచారం అందజేశారా.. లేదా.. అవసరమైన మంచినీటిని సిద్ధం చేశారా.. లేదా.. అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా.. లేదా.. ప్రధానంగా విద్యుత్తు సౌకర్యానికి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారా.. లేదా.. అనే విషయాలపైన పూర్తిస్థాయిలో ఆయా విభాగాలకు చెందిన అధికారులతో చర్చించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు. అందరూ అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మండల స్థాయి అధికారులతో మాట్లాడిన వినయ్ చంద్ మాట్లాడుతూ 28వ తేదీ రాత్రి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే పరిస్థితులు ఉన్నాయని, ప్రధానంగా మత్స్యకారులు ఏ ఒక్కరు కూడా వేటకు వెళ్లకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో మీరా కుమారి, డిప్యూటీ ఎంపీడీవో, వ్యవసాయ, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

# నేడు కార్తీక మొదటి సోమవారం

### - శోభాయ మానంగా అలంకరించిన ఆలయాలు
### - వేకువజామునుండే భక్తుల రద్దీని తట్టుకునే విధంగా ఏర్పాట్లు

**విశాఖపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాలు ముస్తాబయ్యాయి. ఎక్కడ ఎవరికీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. ఆలయాలు శోభాయమనంగా విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. వేకువజాము నుండే స్వామివారికి అభిషేకాలు ప్రారంభం కావడంతో భక్తులు స్వామి గారి దర్శనం కి వస్తారని వారికోసం భారీ కార్డు లు కూడా ఏర్పాటు చేశారు. అభిషేకాలు, దర్శనాల కోసం వచ్చే భక్తులు, విఐపిల కోసం వేరువేరుగా దర్శనాల లైన్లు ఏర్పాటు చేశారు. ప్రముఖ ఆలయాలు వద్ద పోలీసులు కూడా బంధవస్తు నిర్వహించనున్నారు.





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

# ముస్తాబవుతున్న విశాఖ

### జోరుగా అభివృద్ధి పనులు
### - సిఐఐ పార్ట్నర్‌షిప్ సమ్మెటకు సిద్ధమవుతున్న నగరం
### - ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జాతీయ కంపెనీలతో సంప్రదింపులు
### - సిఐఐ సదస్సు రండి అంటూ ఆహ్వానిస్తున్న ప్రభుత్వాలు

**విశాఖపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నగరం ముస్తాబ్ అవుతుంది. నవంబర్ 14 ,15 తేదీన ఏయూ గ్రౌండ్స్ లో నిర్వహించబోయే సిఐఐ సదస్సు కోసం నగరంలో ఉండే పార్కులు రోడ్డు ప్రక్కన ఉన్న గోడలకు బొమ్మలు, మెయిన్ రోడ్ లో ఉన్న గ్రీన్ మ్యాట్ లో కొత్త కొత్త మొక్కలు, గోడలకు రంగులు వేస్తున్నారు. వీటితోపాటు తాటి చెట్ల పాలెం నుండి స్టేషన్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించి రెండువైపులా గోడ కట్టి మట్టి వేసి మొక్కలను వేసేందుకు సిద్ధం చేస్తున్నారు. సంపత్ వినాయక రోడ్డులో వాటర్ ఫౌంటెన్ కట్టి అందులో వినాయకుని ప్రతిమను పెట్టారు. చూపర్లను ఆకట్టుకునే విధంగా తయారు చేస్తున్నారు. బీచ్ రోడ్డు లోగల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద పాత మొక్కలను తొలగించి కొత్తగా మొక్కలను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు పలు మెయిన్ రోడ్లను గుంతలతో ఉన్న రోడ్లను కొత్త రోడ్లను వేస్తున్నారు. ముఖ్యంగా నగరం అంతా ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నవంబర్ 14 ,15 తేదీల్లో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో జరిగే సిఐఐ సదస్సులో అనేక దేశాల నుండి గ్లోబల్ ఇన్వెస్టర్స్ తో పాటు గ్లోబల్ లీడర్లు,

మిగతా 10..లో





# ప్రధాన భూమిక పోషిస్తున్న వైద్యాధికారులు

### - 100 పడకలు లేకున్నా.. నెలలో 100 ప్రసవాలు
### - చరిత్ర సృష్టించిన చింతూరు సిహెచ్‌సి
### - ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో 100 పడకల జీవో
### - అల్లూరి జిల్లా లో అన్ని ఆసుపత్రులకంటే టాప్

**చింతూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి చరిత్ర సృష్టించింది. నెల రోజుల్లో 100 ప్రసవాలు చేసి రికార్డు సృష్టించారు అక్కడ పనిచేస్తున్న వైద్యాధికారులు.100 పడకల ఆసుపత్రికి కాకుండా 100 ప్రతివాలను నెల రోజుల్లో పూర్తిచేసి చరిత్ర సృష్టించడం ఓ గొప్ప అంశం. ఆసుపత్రి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా 100 ప్రసవాలు అక్టోబర్ నెల లో అవ్వడం తో ఈ రికార్డు ను చింతూరు సి. హెచ్ సి సొంతం చేసుకుంది. పదేళ్ల క్రితం రాష్ట్ర విభజన తరువాత విలీన మండలాలైన చింతూరు కూనవరం ఎటపాక, వరరామచంద్రాపురం మండలాలకు వైద్య సేవలు అందని ద్రాక్షా గానే మారింది. దాంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా చింతూరు, కూనవరం కేంద్రాల్లో నూతన ఆసుపత్రుల భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి చింతూరు ఆస్పత్రి దినదినాభివృద్ధి చెందుతూ నేడు చరిత్రలు సృష్టించే స్థాయికి ఎదిగింది . ఆసుపత్రి ప్రారంభం నుండి సివిల్ ఆసుపత్రి గా ఉన్న చింతూరు ఆసుప్రత్రి 2018 నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ అయ్యింది. స్పెషలిస్ట్ వైద్యులను వైద్య ఆరోగ్య శాఖ నియమించడంతో ఈ ఆసుపత్రిలో అన్నీ రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో విలీన మండలాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో కి వచ్చాయి. చింతూరు ఆసుపత్రి లో ఇద్దరు గైనకాలజిస్తులు, ఆర్థోపెడిక్ ఒకరు, జనరల్ ఫిజిషియన్ ఒకరు, చెవి ముక్కు, గొంతు వైద్యులు, పిల్లల వైద్యులు, అనస్థీసీయా(మత్తు డాక్టర్), ఇద్దరు జనరల్ వైద్యులను నియమించడంతో ప్రజలకు మంచి సేవలు అందే అవకాశం వచ్చింది. ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించి 2023లో లో డాక్టర్ ఎం. వీ. కోటిరెడ్డి సూపరింటెండెంట్‌గా



మిగతా 10..లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో 27,28,29 తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు, పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు ప్రయాణాలు రద్దు చేసు కోవాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని, గాలులు వీచే సమయంలో చెట్ల కింద హోర్డింగ్‌ల సమీపంలో ప్రజలు నిలబడరాదని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రం లోకి వేటకు వెళ్ల వద్దని, వేటకు వెళ్లిన వారు తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలు నష్ట పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో, కొండ వాలు ప్రాంతాలలో, నది ఒడ్డున నివసించేవారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బీచ్‌లలో స్నానాలకు దిగవద్దని కోరారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దుమొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో 27వ తేదీ కలెక్టరేట్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. విద్యా సంస్థలకు శెలవు.. మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్వాడీలకు 27,28 తేదీలలో సెలవులుగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రకటించారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు.. తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా లో వర్షాలు, గాలులు ఇతర ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 0891 2590102 నకు గాని, 0891 2590100 నకు గాని ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## వీఎంఆర్డీఏ"ది డిక్" మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నకు టెండర్ మరో వారం పొడిగింపు

**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



నగరంలోని సిరిపురం జంక్షన్‌లో వీఎంఆర్డీఏ నిర్మించిన "ది డిక్" మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, వాణిజ్య సముదాయంలోని పార్కింగ్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కు గతంలో పిలిచిన టెండర్ సమయ వ్యవధిని మరొక్క వారం(ఈ నెల 31వ తేదీ వరకు) పొడిగిస్తున్నట్లు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.పొడిగింపు అంశాన్ని సంబంధిత గుత్తేదారులు గమనించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## సింహాద్రప్పన్నా.. ఎవరొచ్చినా.. ఇన్చార్జుల పాలనలోనే మీకు సేవలు..!

### - మరోమారు డిప్యూటీ కమిషనర్ సుజాతకు ఈవోగా అదనపు బాధ్యతలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయిన సింహాద్రి అప్పన్న స్వామి ఇన్ చార్జుల పాలలోనే తరిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. పట్టుమని సంవత్సరం ఉండే శాశ్వత ఈవోలను నియమకం చేసే దిక్కు లేకుండా పోయింది. ప్రభుత్వాలు మారినా.. సింహాద్రి అప్పన్న పాలనను పట్టించుకునే నాధుడే కరువేయ్యారు. ఇదిలా వుండగా..గత కొంతకాలంగా ఇన్చార్జిగా ఉన్న దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ (రాజమండ్రి) వి. త్రినాధ రావు స్థానంలో విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ సుజాతనికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ దేవదాయ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆమె సింహా చలం ఇన్చార్జ్ ఈవోగా బాధ్యతలను స్వీకరించారు. గడిచిన ఆరేళ్లుగా రెవిన్యూ శాఖ నుండి డిప్యూటేషన్లు, దేవాదాయ శాఖ నుంచి ఇన్చార్జులను నియమిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. వేల కోట్ల రూపాయల ఆస్తులు భూత గాదాలతో ఒక్కరి బిక్కిరి అవుతున్న దేవస్థానానికి శాశ్వతమైన ఈవో లేకపోవడం విమర్శలకు తావిస్తుంది. దేవాదాయ శాఖ అధికారుల పదోన్నతుల వ్యవహారం న్యాయస్థానంలో ఉండడం, ప్రధాన దేవాలయాల హెదాకు తగ్గ అధికారులు లేకపోవడం పెద్ద సమస్యగా పరిణమించింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులను డిప్యూటేషన్ పై తీసుకురావడం అనివార్యంగా మారింది. ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ హెదా కలిగిన సుజాతను ఈఓ గా నియమించినప్పటికీ త్వరలోనే రెవెన్యూ శాఖ నుండే మరోసారి డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని డిప్యూటేషన్ పై తీసుకువచ్చే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుంది.

## మద్యం దుకాణ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి

### - నూతన ఉపాధ్యక్షులు కుచ్చర్లపాటి రవి వర్మ

**అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా వైన్స్ షాపు యజమానుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం అనకాపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షులుగా నర్సీపట్నంకు చెందిన కుచ్చర్లపాటి రవి వర్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవి వర్మ మాట్లాడుతూ, "ప్రస్తుతం జిల్లాలో ప్రతి మద్యం దుకాణ యజమాని భారీ నష్టాల్లో కూరుకుపోయారు. మా నూతన కమిటీ, యజమానులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. ముఖ్యంగా, ఎమ్మార్పీ పై 20 శాతం కమీషన్ ఇప్పించేలా ప్రభుత్వాన్ని ఒప్పించి, యజమానులకు న్యాయం జరిగేలా చూస్తాం. మద్యం దుకాణదారుల ఇతర సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో పనిచేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**నూతన కార్యవర్గ వివరాలు..**

నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా కె. వేణు గోపాల్, అధ్యక్షులుగా కొణతాల వాసు, ఉపాధ్యక్షులుగా కుచ్చర్లపాటి రవి వర్మ, కార్యదర్శిగా కమల్ కొయిలాడ, సంయుక్త కార్యదర్శులుగా యెజెర్ల నవీన్ రాజు, కోనే వీర్రాజు, భూపతిరాజు వర్మ కోశాధికారిగా మద్దాల భీమేష్, చీఫ్ అడ్వైజర్ గా ఏవీఎన్ గోవిందరావు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ, యజమానులందరి సహకారంతో వారి హక్కుల సాధన కోసం పనిచేస్తుందని నూతన అధ్యక్షులు కొణతాల వాసు తెలిపారు.

### ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ఆధ్వర్యంలో..

## రామ్ నగర్‌లో ఉచిత హోమియో శిబిరం

**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



నగరంలోని హోమియో వైద్యులు రాంనగర్ లో విశాఖ సేవా సదన్ స్కూల్‌లో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరం కు 28వ వార్డ్ కార్పొరేటర్ పల్లా దుర్గారావు ముఖ్య అతిథిగా విచ్చేసి. శిబిరంను ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబు మొదటి పేషెంట్ కు హోమియో మందు వేశారు. సంస్థ అధ్యక్షులు డా.పి. రాఘవేంద్ర రావు హోమియో వైద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డా. జి. రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సీతల్ మదన్ లు హోమియో పై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో డాక్టర్ షీతల్ మదన్, డా.బి.వి. అభిలాష్, డాక్టర్ ఐ.గోవింద రావు, డా పి బి కే సతీష్, డాక్టర్ వి.మల్లికార్జున రావు, డాక్టర్.కె.రాధిక, డాక్టర్ వాకా సునీత లు ఆ సేవా సీదన్ స్కూల్ విద్యార్థులు, జనరల్ వ్యాధులు, శిశు, స్త్రీ వ్యాధిగ్రస్తులు సుమారు 120 మందిని పరీక్షించి, ఒక నెల రోజులకు సరిపడా హోమియో మందులను పంపిణీ చేసారు. కార్యనిర్వాహక కార్యదర్శి డా వి. సునీత శిబిరం నిర్వహణలో తోడ్పడ్డారు. తదుపరి శిబిరాన్ని శీతాకాలపు వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఏజెన్సీ లో నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పి.రాఘవేంధ్ర రావు ప్రకటించారు.



10..లో

## సింహాద్రప్పన్న స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు దంపతులు


### - నిత్య అన్నప్రసాద నిధికి రూ. 2,00,032 విరాళం అందజేత

# గాజువాక ముద్దు బిడ్డ యువనేత తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డికి జన నీరాజనాలు

### - అతిరధుల నడుమ అట్టహాసంగా జన్మదిన వేడుకలు
### - గజమాలతో సత్కరించిన మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు,అభిమానులు, స్నేహితులు
### - కాబోయే ఎమ్మెల్యే అంటూ దద్దరిల్లన ప్రాంగణం

**గాజువాక, ప్రభాతవార్త**

గాజువాక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, గాజువాక ముద్దు బిడ్డ, యువనేత తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అతిరధుల నడుమ అట్టహాసంగా జరిగాయి. బీసీ రోడ్ వైకాపా కార్యాలయంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, బంధువులు, స్నేహితులు హాజరై దేవన్ రెడ్డికి శాలువ కప్పి,గజమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ మంత్రి మంత్రులు,గుడివాడ అమర్నాథ్, పసుపులేటి బాలరాజు, జిల్లా వైకాపా అధ్యక్షులు కెకె రాజు, మాజీ ఎమ్మెల్యేలు



మిగతా 10..లో





Main tab page 8_Main tab page 8.qxd 10/27/2025 1:03 AM Page 1



మొదటిపేజీ తరువాయలు

## ముస్తాబవుతున్న విశాఖ

ఇంటర్నేషనల్ లో ప్రముఖ కంపెనీల సీఈవోలు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, భారతదేశంలో ఉన్న ప్రముఖ కంపెనీ యజమానులు వారి సిబ్బంది ఈ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్నారు. ఇప్పటికే గూగుల్ రాకతో విశాఖ పట్నం అంటే ప్రపంచ దేశాలలోనే ఒక గుర్తింపును తెచ్చుకుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మరింత రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని కంపెనీలకు ఆహ్వానం





పలుకుతున్నారు. ఇందు మేరకు ఇప్పటికే నారా లోకేష్ పది రోజులుగా ఆస్ట్రేలియాలోనే ఉండి దగ్గర ఉండే అన్ని కంపెనీల ప్రముఖులతో సంప్రదింపులు చేసి సీఐ ఐ సదస్సుకు ఆహ్వానిస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దుబాయ్ వెళ్లి అక్కడినుండి కూడా కొన్ని కంపెనీ సీఈఓలతో సంప్రదింపులు చేసి విశాఖలో జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానం పలికారు. అన్ని కంపెనీలకు ఆహ్వానం పలికేందుకు ఒక కమిటీని కూడా రాష్ట్ర ప్రభుత్వం వేసింది.ఎంతో ప్రతిష్టాత్మకంగా అసలు ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్ర మానికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుంది.మరోవైపు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఫ్లీట్ రివ్యూ కూడా ఉండడంతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు సహకరిస్తున్నారు.


## ప్రధాన భూమిక పోషిస్తున్న వైద్యాధికారులు

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టడంతో ప్రజలకు అన్నీ రకాల వైద్య సేవల పై అయన ప్రత్యేక దృష్టి సారించారు. ప్రసవాలు పెంచడం,అన్ని రకాల ఆపరేషన్ లు చింతూరు లో జరిగే విదంగా ప్రయత్నించడం తో ఆసుపత్రి లో రోజు వారి ఔట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ సేవలు బాగా పెరిగాయి. ముఖ్యం గా ప్రసవాలు ఎక్కువగా పెరిగేందుకు చర్యలు తీసుకున్నారు. సూపరింటెండెంట్ డా. ఎం వీ కోటిరెడ్డి, మత్తు డాక్టర్ కావడం, గైనకాలాజిస్ట్ లు డా. ఎం వీ రమణారావు, డా శశికళ సమిష్టి కృషి తో ప్రసవా ల పెంపుకు కృషి చేసారు. దాంతో అక్టోబర్ నెల లో 100 ప్రసవాలా టార్గెట్ ను సాధించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ఎక్కువ ప్రసవాలు జరిగి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందంజ లో ఉంది. చింతూరు ఆసుపత్రి లో 2025జనవరి నుండి అయిన ప్రస వాలు.చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఈ ఏడాది జనవరి నుండి అక్టోబర్ నెల వరకు అయిన ప్రసవాల వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 64, ఫిబ్రవరి 48,మార్చి 50, ఏప్రిల్ 68, మే 48, జూన్ 54, జులై 50,ఆగష్టు 92, సెప్టెంబర్ 95, అక్టోబర్ 100 అయ్యాయి. అంతేగాక ఎస్. ఎన్ సీ యూ చిన్న పిల్లల యూనిట్ లో ప్రత్యేకంగా వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. చింతూరు ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్య సేవలకోసం కోసం ఏర్పాటైన నావజాత శిశు కేంద్రం ( ఎస్ ఎన్ సీ యూ) లో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఏడాది లోపు ఉన్న చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్యాధికారి డా. మహేష్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా శిశు మరణాలను తగ్గించేందుకు ఈ యూనిట్ ఉపయోగ పడుతుంది. చిన్న పిల్లల వైద్య సేవల కోసం పిడియాట్రీషియన్, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండడం విశేషం. నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి. నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల ప్రజలకు ఇదే ప్రధాన ఆసుపత్రి. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో స్పెషలిస్ట్ వైద్యులతో పాటు స్కానింగ్, ఎక్స రే, అన్ని రకాల రక్త పరీక్షలు, డా. ఎన్టీఆర్ వైద్య సేవలు, డయాలసిస్ సేవలు, ఎన్ ఆర్ సీ కేంద్రం, ఎస్ ఎన్ సీ యూ కేంద్రం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, డీసీ హెచ్ ఎస్ డా. నీలవేణి డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డా. పుల్ల య్య సహకారం తో ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ పోస్టులు, సిబ్బంది పోస్టులు ఇంకా భర్తీ చేయాల్సి ఉంది. చింతూరు ప్రభుత్వలో ఖాళీ గా ఉన్న స్పెషలిస్ట్ వైద్యాధికారుల పోస్ట్ లు భర్తీ చేయాలి. ప్రస్తుతం జనరల్ ఫిజిషియన్, ఈ ఎన్ టీ, ఆర్థోపెడిక్, పెడియాట్రిక్ వైద్య పోస్టులు భర్తీ చేస్తే ఇంకా ప్రజలకు వైద్య సేవలు అందించ వచ్చు. 100 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ఇటీవల 100 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ గా ప్రభుత్వం మంజూరు చేసింది దీంతో ఇక్కడ ప్రజల కు త్వరలో నే ఇంకా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

## యువనేత తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డికి జన నీరాజనాలు




తిప్పల గురుమూర్తి రెడ్డి, వాసుపల్లి గణేష్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పా రావు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, పుడా రవి, సతీష్ వర్మ, కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాల తో జీవించాలని,రాజకీయంగాఉన్నతశిఖరాలకి చేరుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని పలు వార్డులలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం



చారు. పేదలకు,వృద్ధులకు,చీరలు, రోగులకు,అనాధలకు పండ్లు,బట్టలు పంపిణీచేసారు. పలు చోట్ల రక్త దాన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ మంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడలలో నడుస్తూ,పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ గాజువాక వైకాపా సమన్వయ కర్తగా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాసమస్యలను పోరాడుతు తండ్రికి తగ్గ తనయుడుగా యువనేత గా ఎదుగుతున్న తిప్పలదేవన్‌రెడ్డి కి అభినందనలు తెలియజేసారు. కాబోయేఎమ్మెల్యేఅంటూ అభిమానులు, పార్టీ శ్రేణులు,ప్రజలు నినాదాలుచేసారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ తమకుటుంబంపై నియోజకవర్గం ప్రజలుచూపుతున్న అభిమానానికి తాము ఎప్పుడు కృతజ్ఞులుగా ఉంటామని అన్నారు. అదేఅభిమానం కొనసాగించాలని రానున్న ఎన్నికల్లో వైకాపాకు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతీ ఒక్కరికి గాజువాక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సింహాద్రిప్పన్న స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు దంపతులు

**సింహాచలం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సింహాచలంలో ఆదివారం చీపురుపల్లి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు తమ సతీమణి కిమిడి విజయలక్ష్మీ , కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్ నాయుడు కూడా వారితో పాటు ఉన్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన కళావెంకటరావు దంపతులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్ రావు, అర్చక స్వాములు, పి.ఆర్.ఓ. భాయడు తదితరులు సంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం పలికారు. కళావెంకటరావు దంపతులు ముందుగా పవిత్రమైన కప్పస్తంభ ఆలింగనం సేవలో పాల్గొని, అనంతరం స్వామివారి దర్శనము, దర్శనానంతరం వేదపండితులు వేదమంత్ర ఘోషల మధ్య నాదస్వర మంగళవాయిద్యాల మధ్య వేదమంత్రాలతో వారికి వేదాశీర్వచనము అందించారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, దంపతులకు స్వామివారి పవిత్ర ప్రసాదాలను అందజేశారు.

**నిత్య అన్నప్రసాదం నిధికి రూ. 2,00,032 విరాళం..**

కిమిడి కళావెంకటరావు దంపతులు తమ మనవడు నిఖిలన్స్ సాయి కళ చంద్ర నాయుడు, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాదం నిధికి రూ.2,00,032 భారీ విరాళాన్ని అందించారు. మనవడు నిఖిలన్స్ సాయి కళ చంద్ర నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా రూ.1,00,016... కిమిడి కళావెంకటరావు దంపతులు తరపున: రూ.1,00,016

**మొత్తం విరాళం రూ.2,00,032**

ఈ విరాళం మొత్తాన్ని దేవస్థానం డొనేషన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి రసీదు తీసుకున్నారు. అనంతరము ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వారికి నిత్య అన్నప్రసాదం బాండును అంద జేశారు. స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ఇంతటి గొప్ప విరాళాన్ని అందించినందుకు దేవ స్థానం అధికారులు కిమిడి కళావెంకటరావు దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్యసాయి మందిరంలో... సామూహిక వ్రతాలు

**గొలుగొండ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలో ఏ ఎల్ పురం ఉన్న శ్రీ సత్య సాయి సేవా సమితి ఆదివారం ప్రత్యేక సామూహిక వ్రతాలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పాత కృష్ణా దేవి పేట రామాలయ ప్రాంగణంలో సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నజిల్లా ఆధ్యాత్మిక విభాగం శ్రీ లక్ష్మీ,, రామా మణి,విద్యావిభాగ జిల్లా మహిళా సమన్వయకర్త మహేశ్వరి భక్తులు అందరితో సాయి వ్రతాలు జరిపించారు. జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు వ్రతం యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త కామరాజు నామ సంకీర్తన విశిష్టత తెలియజేశారు. శివరామకృష్ణ రాజు మాట్లాడుతూ స్వామి వారు ఎల్లప్పుడూ మన వెంట ఇంటా, జంటా, ఉంటూ మనల్ని సంరక్షిస్తార అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది భక్తులు వ్రతాలు ఆచరించారు. అనంతరం 5 గురు నారాయణలు కు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ శివకుమార్,జోన్ ఫోర్ ఇంచార్జీ సత్యనారాయణ ,జిల్లా గ్రామ సేవ ఇన్చార్జి సుధాకర్,కొంకసింగి కన్వీనర్ సత్యనారాయణ,గైవిరంపేట కన్వీనర్ రమణ ,గాడి శ్రీనివాసరావు,యూత్ సేవాదళ్ లోవరాజు,కిరణ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంతంలో హెచ్చరిక బోర్డులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులు సముద్రలోకి వేటకు వెళ్లకూడదని, సందర్శకులు ఎవరు కూడా తీర ప్రాంతానికి రాకూడదని సూచిస్తూ తీర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ సూచనల మేరకు సీఐ ఎల్. రామకృష్ణ ,ఎస్సై విభీషణరావు సిబ్బంది కలిసి తుఫాను పరిస్థితిలపై తీరప్రాంతాల్లో మత్స్యకారులకు పూర్తిస్థాయి వివరాలు తెలియజేసేందుకు ఆదివారం పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడారు బోట్లు ఒడ్డుకు చేర్చుకోవాలని, ఏ ఒక్కరు కూడా సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని, ప్రభుత్వానికి ప్రజలకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు.

## అందరూ అప్రమత్తంగా ఉండాలి: ప్రత్యేక అధికారి విజయ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ సూచించారు. ఆదివారం సాయంత్రం ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. తుఫాన్ పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యలు విషయమై సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను నేపథ్యంలో పూర్తి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ప్రధానంగా మత్స్యకారుల గ్రామాల్లో వేటకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అనేదానిపై పూర్తిస్థాయిలో చర్చించారు .అన్ని గ్రామాల్లో దండోరా ద్వారా తెలియజేయాలని సూచించారు. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి రెవెన్యూ కార్యదర్శిలకు తుఫాన్ జాగ్రత్త చర్యలపై అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తెలియజేయాలని మత్స్యకార గ్రామాల్లో పర్యటించిన ఆయన ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్తు సిబ్బంది తో పాటు మంచినీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, వైద్య సిబ్బంది గ్రామాల్లో అనుక్షణం జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎంఈఓ లు నరేష్, దొర, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, జయప్రకాష్, పివిపి రాజశేఖర్, కిరణ్, నరసింహారావు, సత్యం తదితరులు ఉన్నారు.

## సహాయ చర్యలకు ముందస్తుగా వాహనాల వివరాల సేకరణ

**పాయకరావుపేట, అక్టోబర్,ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఏర్పడి నమొంథా తుఫాను ప్రమాద బాదిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు వీలుగా మండల వ్యాప్తంగా గల పలు గ్రామాల్లో ఉన్న జెసిబిలు,ట్రాక్టర్లు ఆటోలు సహ ట్రక్కుల వివరాలను కూడా ముందస్తుగా సేకరించినట్లు స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.రానున్న మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావంతో అధికంగా కురవనున్న వర్షాలు సహ ఈదురు గాలుల నేపథ్యంలో ముందస్తు సహాయ చర్యలలో భాగంగా మండలంలోని తీర ప్రాంత గ్రామాల వాసులను అప్రమత్తం చేస్తున్నట్లు ఆదివారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. అత్యంత ప్రమాదకరంగా భావిస్తున్న మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే మండల కేంద్రంలో తుఫాన్ కంట్రోల్ రూమ్ ను నెలకొల్పడంతో పాటు తుఫాను ప్రభావిత గ్రామ వాసుల నుంచి సమాచార సేకరణ కోసం పగలు ఇద్దరు,రాత్రి ఇద్దరు వంతున సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.దానితో పాటు తుఫాన్ కంట్రోల్ రూమ్ వద్ద హెల్ప్ లైన్ నెంబర్ ను కూడా మండల వాసులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు.తుఫాను ప్రమాదాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా మండలంలో ముందస్తుగా గజ ఈతగాళ్ల సేకరించి ఉంచినట్లు తెలిపారు. తీరంలో పొంచి ఉన్న మొంథా తుఫాన్ ప్రమాద సహాయక చర్యలకు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉండాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## తుఫాను పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి అక్టోబర్ 26, ప్రభాతవార్త**



తుఫాను పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం ఆయన శారదా నది పరివాహక ప్రాంతాలైన వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, దిబ్బపాలెం తదితర గ్రామీణ ప్రాంత ప్రజలకు వద్దకు వెళ్లి పలు సూచనలు చేశారు. బలమైన ఈదురు గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తుఫాను ప్రభావంతో శారదా నది అత్యంత ప్రమాదభరితంగా నీరు ప్రవహించే అవకాశాలు ఉన్నందున అటువైపు రైతులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గట్లు బలహీన పడినట్లయితే తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అధికారి యంత్రాంగం అంతా ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎటువంటి అవసరమైన తక్షణ సహాయానికి తమను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా సమస్యాత్మక గ్రామాల్లో మరియు ఈ క్రింది పేర్కొన్న రోడ్డుపైన చెట్లు పడి ట్రాఫిక్ అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున, పోలీసు వారు నిరంతరం గస్తే నిర్వహిస్తూ తక్షణమే స్పందించే విధంగా అన్ని డిపార్ట్మెంట్ లు అనగా రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, రోడ్లు మరియు భవనాలు, మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లను సమన్వయ పరుస్తు త్వరగా పరిష్కారం చేస్తారని తెలిపారు.

## తుపాన్ వల్ల రెండు రోజులు పాఠశాలలకు సెలవులు. యం. ఇ ఓ.

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



మొందా తుపాన్ వల్ల 28, 29 తేదీలు రెండు రోజులు పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తూ ఆదివారం రాత్రి ఆదేశాలు జారీ చేసినట్లు యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర తెలిపారు. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు ఈ ఆదేశాలను అమలు చేయాలన్నారు. రెండు రోజులు పాటు తల్లిదండ్రు లు ఇంటికే పరిమితం చేయాలన్నారు.

## వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - 7780292811 టెలి కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన జిల్లా కలెక్టర్

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**

మొంథా తుఫాను నేపథ్యంలో జిల్లాలో మోస్తారు నుండి భారీ వర్ష వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదని, ఇందుకోసం ముందుగా గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా అధికారులకు శాఖల వారీగా విధులను కేటాయించడం జరిగిందని, అధికారులకు అప్పగించిన బాధ్యతలను తూ.చ పాటించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదీ లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 27 నుంచి జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున జిల్లాకు ప్రత్యేక అధికారిగా వినయ్ చంద్ ఐ ఎ ఎస్ వారిని నియమించారన్నారు. వారు ఉదయం ఇచ్చిన సూచనలు అధికారులకు వివరించారు. కంట్రోల్ రూమ్ నెంబర్ : 7780292811కి ఫోన్ చేసిన వెంటనే సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.శాఖల వారిగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని అప్రమత్తంగా ఉడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, ఎస్పీ అమిత్ బర్దార్, రంపచోడవరం, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత సబ్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, తాజాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యలతో పీఎం జన్మన్ గృహ బిల్లులు ఆలస్యం

### - జీ.కే వీధి గృహ నిర్మాణ శాఖ ఏఈ లక్ష్మీ విమల

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 27 (ప్రభాతవార్త**



మండలంలోని పీఎం జన్మన్ గృహలబ్ధిదారుల బిల్లులను సాంకేతిక కారణాలతో గృహ నిర్మాణ బిల్లులు ప్రభుత్వం నిలుపుదల చేసిందని దానికి కారణంచేత మండలంలోని పీఎం గృహ నిర్మాణ బిల్లులు ఆలస్యం అవుతాయని గూడెం కొత్త వీధి గృహ నిర్మాణ శాఖ లక్ష్మి విమల తెలిపారు.

## ఉత్తమ కాఫీ రైతు అవార్డు అందుకున్న అడపా లక్ష్మీ

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలానికి చెందిన కాఫీ ఉత్తమ రైతులకు పద్మ శ్రీ ఐవీ సుబ్బారావు రైతు నేస్తం మరియు ముప్పవరపు పౌండేషన్ సంయుక్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు అందిస్తున్న పురస్కారాలలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీకి చెందిన నిట్టమామిడిపాలెం గ్రామ కాఫీ రైతు అడపా లక్ష్మికి ఆదివారం స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ కాఫీ రైతు అవార్డు అందచేయడం జరిగింది.కాఫీ ఉత్తమ రైతు అవార్డు అందుకోవడం పై పలువురు అభినందనలు తెలిపారు.

## పోరాటాలతోనే అంగన్వాడి మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్పు

**అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



పోరాటాల తోనే మినీ అంగన్వాడి సెంటర్లు ను, మెయిన్ సెంటర్ లుగా మార్పు చేశారని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే భాగ్యలక్ష్మీ అన్నారు. ఆదివారం అరకులోయ గిరిజన సంఘం భవనంలో నాగమ్మ అధ్యక్షతన మినీ అంగన్వాడీల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులు పాటు ఐక్యంగా జరిపిన సమ్మె కారణంగానే మినీ అంగన్వాడీలు సమస్యల పరిష్కరించుకున్నారని తెలిపారు. జీతాల పెంపు వంటి సమస్యపై భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. బెదిరింపులకు బెదరకుండా పట్టుదలతో ఐక్యంగా ఉద్యమించి విజయం సాధించిన మినీ అంగన్వాడీలకు ఉద్యమ అభినందనలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయాలని, అంగన్వాడి కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం వేతనాల పెంపు హామీని అమలు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న మినీ అంగన్వాడీలు కు పదోన్నతి లభించలేదని, అందరి కి పదోన్నతి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, సిఐటియు అరుకులోయ మండల కన్వీనర్ జె భగత్ రాం, దుంబ్రిగూడ ప్రాజెక్టు నాయకులు పవిత్ర, సత్యవతి, అరుకు ప్రాజెక్ట్ నాయకులు లక్ష్మి, పి. గౌరమ్మ, భాను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీ.కే వీధి సీఐ వరప్రసాద్ నే కొనసాగించాలని గిరిజన నాయకుల డిమాండ్

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 26 ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి సిఐ వరప్రసాద్ ను జీ.కే వీధి సీఐగా కొనసాగించాలని తెదేపా మరియు సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలలో సకాలంగా ప్రజల సమస్యలను తెలుసుకుని,వాటిని ఉన్నతాధికారులకు సమయానుగుణంగా పరిష్కరించడంలో విశేష కృషి చేసినందుకు అయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా రహదారుల పునరుద్ధరణ, మండల కేంద్రం ఏర్పాటుకు చక్కని సూచనలు ఇవ్వడం వంటి అంశాల్లో వరప్రసాద్ నాయకత్వం కనిపించిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన అధికారులు కొంత ఇబ్బందులు కలిగించవచ్చని ఆందోళన వ్యక్తం చేసి, వరప్రసాద్ కనీసం మరొక ఆరు నెలలపాటు జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కొనసాగాలని కోరారు.ఈ డిమాండ్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, తెదేపా నాయకులు పోతురాజు కృష్ణ, భైశెట్టి సుందర్రావు, తగ్గి చంటిబాబు, సీపీఐ మండల కార్యకర్త కవర్ల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి : తహసిల్దార్ హెచ్. అన్నాజీరావు

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 26 ప్రభాతవార్త**



రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందనీ ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని ప్రజలకు గూడెం కొత్త వీధి తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావుతెలిపారు.వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన పక్షంలో తక్షణ సహాయం కోసం మీ గ్రామ వీఆర్వో లను సంప్రదించాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవు,అందరూ తమ హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ శాఖ,పోలీసు శాఖ మరియు స్థానిక అధికారుల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టబడుతున్నాయి.

## మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలసేకరణ

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 26 ప్రభాతవార్త**



వైయస్సార్సీపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాలు మేరకు అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనలతో గూడెం కొత్త వీధి వైసీపీ సీనియర్ నాయకులు పలాసి చిన్నారావు,మామిడి గోపాల్,దేశగిరి మురళి,దేశగిరి వీరన్న పడాల్ ఆధ్వర్యంలో ఆదివారం రింతాడ పంచాయితి అసరాడ గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం నిర్వహించి ఈ నెల 28 దిన పాడేరులో జరిగే ప్రజ పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మామిడి గోపాల్, దేవరాజు చిన్నతల్లి,దేసగిరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కైలాస భూమికి రహదారి ఏర్పాట్లకు ముందుకు వస్తున్న దాతలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగిలో కైలాస భూమి ( హిందూ స్మశానవాటిక ) కి వెళ్ళడానికి. రహదారి ఏర్పాటు పనులు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఆదివారం పనులను ప్రారంబించారు. సీసీ రహదారి కోసం గ్రావెల్ ను పెదిరెడ్ల సత్తిబాబు ఏర్పాట్లు చేశారు. చాలామంది రైతులు రహదారి పనులకు సహకరించడం జరిగిందని పెద్దిరాజు అన్నారు. ఈకార్యక్రమంలో నక్క రాజు, వరద సత్తిబాబు అద్దేపల్లి చిన్నారావు, అద్దేపల్లి శివ తాటికొండ తాతారావు, చాలా మంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై ఎక్స్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్న ఖాతాదారుడుపై కేసునమోదు

**అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**




ప్రభుత్వం పై ఎక్స్ ద్వారా ఓ ఖాతాదారుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ అరకులోయ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అరకు సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎక్స్ లో పప్పు దృశివుడు అనే ఖాతా ద్వారా గత నెలలో పక్క రాష్ట్రానికి చెందిన ఒక స్కూలు వీడియోను, అరకలోయ లోని స్కూలుకు సంబంధించినదిగా పోస్ట్ చేశారని, దీని ద్వారా ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాగే ఖాతాలో అశ్లీల పదాలు, ఫోటోలను పోస్ట్ చేసి, ప్రజాశాంతిని భంగం కలిగించడానికి ప్రయత్నిస్తున్నట్లు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రాజు ఇతర నాయకులు తమకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు. సదరు పోస్టులను తొలగించడానికి ఎక్స్ కి లేఖ పెడతామని, పోస్ట్ చేసిన వ్యక్తిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలియజేశారు . ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ కుమార్ , టిడిపి దుంబ్రిగుడ మండల అధ్యక్షుడు ఆనంద్, పెదలబుడు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ విజయనిర్మల, నాయకులు భీమన్న తదితరులు ఉన్నారు.



## శ్రమదానం చేసిన జన సైనికులు

ఆనందపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఆనందపురం మండలం మామిడిలోవ గ్రామంలో ఆదివారం జన సైనికులు శ్రమదానం చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న మంచి నీటి ట్యాంక్ క్రింది భాగంలో చెత్త, మట్టి పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. భీమిలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు కోరుకొండ శివాజీ ఆధ్వర్యంలో జన సైనికులు శ్రమ దానం చేసి చెత్తా చెదారాలను తొలగించారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### రూపాకుల రవికుమార్, కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 29వ వార్డు, దండు బజార్, సచివాలయ ఆవరణలో, అల్లూరి సీతారామరాజు స్థానిక సేవా యాత్ర ,నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ వైద్యుల సహకారంతో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రవికుమార్ ప్రసంగిస్తూ, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగు, డయేరియా, వైరల్ ఫీవర్, నుంచి ఉపశమనము పొందుటకు వైద్యులను సంప్రదించి మందులు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రముగా ఉంచుకోవాలని కోరారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రి లలో మౌలిక వసతులు, భాగాలలో కావలసిన ఆక్సిజన్, వెంటిలేటర్స్, మెడిసిన్స్ అందుబాటులో ఉంచుతున్నారని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి ఉపాధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, సీనియర్ నాయకుడు పల్లా చలపతిరావు, మైనార్టీ మోర్చా ప్రతినిధి సిహెచ్. రాజబాబు, ఓమ్మి అప్పారావు మహిళా నాయకురాలు పల్ల లక్ష్మి, సుజాత, కేజీహెచ్, గాయత్రి విద్యా పరిషత్, వైద్యులు రోగులకు బిపి, మధుమేహం, మొదలగు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

## మారండి.. లేదంటే అరదందాలే..!

### రౌడీ షీటర్లకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్ -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే

### సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్-1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ ఇన్చార్జ డీసీపీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఏసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి శ్రీనివాసరావు, వెస్ట్ ఏసిపి పృధ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు..అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు,అప్పలనాయుడుల ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సరైన నడవడికతో ఉండాలని ఎలాంటి ఆసాంఘీక కార్యకలాపాలు చేయుద్దని హెచ్చరించారు. నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రౌడీషీటర్లంతా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండేలా ప్రతీ ఒక్కరూ ఆదివారం పోలీస్ స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు.జీవించడానికి సదరు వ్యక్తులంతా ఏయే వృత్తుల్లో ఉన్నారు అనే విషయాలను నమోదు చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు ఎటువంటి శాంతి భద్రతల సమస్య సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు..

### రౌడీ షీటర్లకు త్రీ టౌన్ టౌన్ సీఐ పైడయ్య కౌన్సిలింగ్ ..

సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లకు త్రీ టౌన్ సిఐ పైడయ్య రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని హెచ్చరించారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందన్నారు. విశాఖను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లకు,రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు త్రీ టౌన్ సిఐ పైడయ్య ప్రభాత వార్తకు తెలిపారు.

## ఘనంగా గాజువాక వైసీపీ ఇన్చార్జ్ దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలు






గాజువాక,అక్టోబర్ 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గాజువాక ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గజమాలతో, సాలువా, పుష్పగుచ్ఛములతో, కేకును కట్ చేయించి దేవన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఉపాధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాస్ రాజు, చిట్టి బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు, సీనియర్ నాయకులు వెలుగుల పరుశురాముడు, మాటూరి శ్రీనివాసరావు, డాక్టర్ ప్రకాష్ రత్నం, జనార్దన్, రమణారెడ్డి, వెంకటప్పారావు, లారా, నజీర్, శ్రీను, మున్నా, నాగరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర అలలకు చిక్కిన బాలుడిని కాపాడిన లైఫ్‌గార్డులు


( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సరదాగా స్నానానికి బీచ్ లోకి దిగి అలలకు చిక్కిన బాలుడి ప్రాణాలను లైఫ్‌గార్డులు కాపాడారు. ఆదివారం ఉదయం ఆర్కే బీచ్ కాళీ మాత ఆలయం వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన మజీదీప్ (15), స్నేహితుడు నిఖిల్‌తో కలిసి బీచ్ లోకి వెళ్లి స్నానం చేస్తుండగా సముద్ర కెరటాలకు కొట్టుకుపోయాడు. అక్కడే ఉన్న స్థానిక పోలీసులు, జీవీఎంసీ లైఫ్‌గార్డులు వెంటనే స్పందించి బాలుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. అయితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతుండటంతో ఆ బాలుడిని 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్‌కు తరలించారు. సకాలంలో స్పందించి బాలుడి ప్రాణాలు కాపాడిన లైఫ్‌గార్డులను బీచ్ రోడ్డులోని సందర్శకులు అభినందించారు.

## సర్వీసు రోడ్డులో నీరు తొలగింపుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

ఆనందపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:




ఆనందపురం మండలంలోని వెల్లంకి సర్వీస్ రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీటిని మోటార్లతో పాటు ట్యాంకర్ల ద్వారా తరలించి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆదేశాలతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే స్థానికంగా ఉన్న రెండు చెరువుల్లో పూర్తిగా నిండిపోయిన నీటిని వేరే మార్గం ద్వారా తరలించడంలో భాగంగా ఆదివారం ఆధునిక పనిముట్లు వాడి నీరుపోయే గెడ్డ వద్ద పెద్దపెద్ద రంధ్రాలు వేయించి నీటిని బయటకు పంపించారు. ప్రస్తుతం ఈ సర్వీసు రోడ్డు తాత్కాలికంగా మెరుగైనప్పటికీ శాశ్వత పరిష్కారం కోసం మార్గాలను అధికారులు అన్వేషిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి : చిన్మయి మిషన్ రఘువీరానంధ స్వామిజీ



గాజువాక,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

షీలానగర్,వెంకటేశ్వర కాలనీ, బీవీకే స్కూల్ లో చిన్మయి మిషన్ ఆత్యాత్మిక గురు పూజ్యశ్రీ రగువీరానంద స్వామీజీ పర్యవేక్షణలో జిల్లా స్థాయి భగవద్గీత పఠనం పోటీలు ఘణంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్టు,గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు బివికె స్కూల్ ప్రిన్సిపాల్ ప్రజ్ఞ లు పాల్గొని మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత ద్వారా మానవులు ధర్మ మార్గంలో ఏ విధంగా జీవించాలనేది " గీతోపదేశం " ద్వారా తెలియజేశారు అని అన్నారు. భారతీయులు ప్రతి ఒక్కరూ తప్పకుండా భగవద్గీత పఠనం చేయాలని కోరారు. చిన్మయి మిషన్ ప్రతినిధి పూజ్యశ్రీ రగువీరానంద స్వామిజీ మాట్లాడుతూ తమ సంస్థ ప్రతినిధులు గత ఆరు నెలలుగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో వున్న 65 పాఠశాలల్లో 6500 మంది విద్యార్థులకు భగవద్గీత పఠనం పోటీలు నిర్వహించామని తెలిపారు. అందులో 160 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల ఫైనల్స్ కి ఎంపికైనట్లు తెలిపారు. వీరికి బివికె స్కూల్ లో ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు సర్టిఫికెట్లు అతిథుల చేతులమీదుగా అందజేసామని తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జయంతి,ఉపాధ్యక్షులు ఎన్.వి స్వామి గూటూరు.శంకరరావు, కానూరు అప్పలరాజు,యువశ్రీ, విద్యార్థుల, భారతి,సరోజిని, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కాపులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి :కే.ఆర్.పి.ఎస్




గాజువాక ,అక్టోబర్ 26,ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపంలో రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిలుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చనమల్ల ప్రసాదరావు, శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు , అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై ఏడు శాతం వున్న కాపుతో పాటు ఉప కులాలైన తూర్పుకాపు,మున్నూరు కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పన్నెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ త్వరలో దేశ ప్రధాని నరేంద్ర మోదీని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలసి వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది విజయవాడలో ఇరవై లక్షల మందితో బారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా ప్రతి ఉమ్మడి జిల్లాలో ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి రావాలన్నా కాపుల ఓట్లే కీలకం అన్న విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని అన్నారు. దివంగత కాపు నాయకులు మిరియాల వెంకటరావు, వంగవీటి మోహన రంగా, పిల్లా వెంకటేశ్వరరావుల ఆశయాలకు అనుగుణంగా పని చేసి కాపులందరినీ ఒక తాటిపైకి తీసుకొస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాసరావు,గడసాల అప్పారావు, గంధం వెంకటరావు,కర్రి.వెంకటరమణ, కరణం కనకారావు,సలాది వెంకటరమణ,గుడివాడ అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## టాబ్లెట్లు మింగిన చిన్నారిని కాపాడిన మెడికవర్ వైద్యులు

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త




రెండుసంవత్సరాల చిన్నారి పొరపాటున సుమారు 20 ఐరన్ టాబ్లెట్లు మింగడంతో వెంటనే తల్లిదండ్రులు భయంతో విశాఖపట్నం మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకువచ్చారు. అప్పటికే చిన్నారి అలసటగా, నీరసంగా ఉండి మరియు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతోంది. వెంటనే డాక్టర్ సాయి సునిల్ కిశోర్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, ఆధ్వర్యంలో అత్యవసర వైద్య బృందం వెంటనే చికిత్స ప్రారంభించారు. రక్తపరీక్షల్లో ఐరన్ స్థాయిలు ప్రమాదకరంగా ఉన్నట్లు తేలింది. పిల్లలో తీవ్రమైన మెటబాలిక్ ఆసిడోసిస్ కూడా గుర్తించారు. వెంటనే పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కు తరలించి, ప్రత్యేక 'కీలేషన్ థెరపీ' ద్వారా శరీరంలో అధిక ఐరన్‌ను తొలగించారు. మెడికవర్ డాక్టర్ సాయి సునిల్ కిశోర్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ మాట్లాడుతూ "ఐరన్ టాబ్లెట్లు అధిక మోతాదులో తీసుకుంటే పిల్లల్లో కాలేయం వైఫల్యం, తీవ్రమైన జీవక్రియ ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతాయని అన్నారు. డాక్టర్ సాయి సునిల్ కిశోర్ ఆధ్వర్యంలోని 24 గంటల పీడియాట్రిక్ ఎమర్జెన్సీ బృందం అత్యంత సంక్లిష్టమైన చిన్నారుల అత్యవసర పరిస్థితులను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు...గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక,అక్టోబర్ 26,ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి తండ్రి కి తనయుడు అని,నిత్యం ప్రజల మధ్య నిలిచే ప్రజా సేవకుడు అని 65వ వార్డ్ మహిళా నేత జుట్టు లక్ష్మి తెలిపారు. ఆదివారం గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బీసీ రోడ్డు వైకాపా క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో 65వ వార్డ్ వై ఎస్ ఆర్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డ్ మహిళా నేత జుట్టు లక్ష్మి మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకుడు దేవన్ రెడ్డి అని అన్నారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని,రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 65వ వార్డ్ వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.



## రోడ్లు వేయించండి మహాప్రభో

### రామకృష్ణాపురం వాసులు ఆందోళన

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామ ప్రజలు గ్రామంలో రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని, వర్షాకాలంలో రోడ్లు లేక ప్రమాదాలకు గురవుతున్నామని అధికారులు, ప్రజాప్రతి నిధులు చొరవ తీసుకొని రోడ్లు వేయించాలని డా.బి.ఆర్ అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు వంకర బాబురావుతో పాటు గ్రామస్తులు వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలో 38 లక్షలతో రోడ్లు, మరో 38 లక్షలతో కల్వర్టు బ్రిడ్జ్ నిర్మాణం చేయగా మిగిలి ఉన్న రోడ్లకి 38 లక్షలు ఎస్టిమేషన్ వేసి టెండర్ పిలవడం జరిగిందని కానీ ఎలక్షన్ కోడ్ రావడంతో రోడ్ ఆగిపోయాయని.. ఎలక్షన్ జరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచినా ఇప్పటికీ రోడ్లు వెయ్యలేదని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు (యుజిడి) పూర్తిచేసి యు జి డి మాన్యువల్ మూతలు రోడ్డు పైకి వేసి వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నామని, అనేక సార్లు స్థానిక వార్డు కార్పొరేటర్ను విజ్ఞప్తి చేసినా ఫలితం లేక పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక కార్పొరేటర్ స్పందించి నిలిచిపోయిన రోడ్లను మొదలుపెట్టి రోడ్లు వేస్తారని కోరుతున్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై గ్రామాల్లో ప్రచారం



అనందపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఆనందపురం మండలంలోని ముకుందపురం, రామునేనిపేట, బోని గ్రామాలలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాల జ్ఞాన ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు త్రినాధరావు మాట్లాడుతూ భగవద్గీత జ్ఞానం ప్రతి మనిషికీ సంబంధించినదని ఇప్పటికీ ఐదు వేల సంవత్సరాల పూర్వం భగవద్గీత జ్ఞానం వెలువడిందని అప్పట్లో అందరూ భూమిమీద ఒకే సమాజంగా ఉన్నారని, ఏ మతాలు లేవని అందువలన భగవద్గీత జ్ఞానం ప్రతి వ్యక్తికి సంబంధించినది అని అందరూ తెలుసుకోవాల న్నారు. సకల జీవరాసులకు భగవద్గీతను శ్రీకృష్ణ భగవానుడు బోధించారని అందువల్ల ప్రతి ఒక్కరూ చదివి అందులోని శ్రీ కృష్ణుడి భావాన్ని గ్రహించాలని చెప్పారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, వి.భవాని, కె.రాజు కె.లక్ష్మి, సత్యంలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నేడు సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్ రద్దు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నేడు నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం'(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) రద్దు చేయబడిందని సీపీ శంఖబ్రత బాగ్చి ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ స్టేడియంలో కెమెరా దొంగిలించిన నేరస్థుడు అరెస్టు

### గాండీవం యాప్ ద్వారా దొంగను గుర్తించిన పోలీసులు -రూ. మూడు లక్షల విలువచేసే కెమెరా, మెమరీ కార్డ్ స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎసిపీ నరసింహామూర్తి

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఏసీఏ విడిసిఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో కెమెరాను దొంగలించిన నేరస్తుడిని గాండీవం యాప్ ద్వారా పోలీసులు చాకచక్యంగా గుర్తించారు.. ఆదివారం మధ్యాహ్నం పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ద్వారకా జోన్ ఏసిపి, ఇన్చార్జి క్రైమ్ ఏసిపీ అన్నెపు నరసింహామూర్తి వివరాలను వెల్లడించారు.. కొమ్మిరెడ్డి ఫణి చేతన్ మేఘనాధ్ మయిటీ టైగర్ స్పోర్ట్స్ నందు వీడియో గ్రాఫర్ గా చేస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు 23వ తేదీన మధురవాడలోని పిఎం పాలెం క్రికెట్ స్టేడియంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్-2025 ఫైనల్ మ్యాచ్ వీడియోగ్రఫీని కవర్ చేస్తూన్నారు.. మ్యాచ్ అనంతరం అతను తమకు కేటాయించిన రూమ్ నందు కెమెరాలను పెట్టి టీం ముగింపు వేడుకలో పాల్గొనుటకు మైదానంలోకి వెళ్ళాడు. అనంతరం కొంత సమయానికి ముగింపు తర్వాత రూమ్ కి వచ్చి చూసుకొనే సరికి లెన్స్, మెమరీ కార్డ్ , బ్యాటరీతో ఉన్న తన కంపెనీ కెమెరాను ఎవరో గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పీఎంపాలెం క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు..క్రైమ్ డిసిపి లతా మాధురి, ఇన్చార్జ జోన్ వన్ క్రైమ్ ఎ సి పి నరసింహ మూర్తి ఆదేశాల మేరకు నార్త్ సుబ్డివిజన్ క్రైమ్ సీఐ బి ఎస్ ఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో పీఎం పాలెం క్రైమ్ ఎస్ఐ రంబ. శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పడి రంగంలోకి దిగారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. కెమెరాలు, ప్రైవేట్ కెమెరాల సహాయంతో నిందితుడు ఫోటో ను గాండీవం యాప్ ద్వారా గుర్తుంచి చివరికి నిందితుడు ఆదివారం ఏసిఏ విడిసిఏ ఇంటర్నేషనల్ స్టేడియం లో జరుగు క్రికెట్ మ్యాచ్ వద్దకు నిందితుడు వస్తునట్టుగా సమాచారం తెలుసుకొన్నారు.ఈ మేరకు స్టేడియం దగ్గరలో నిఘా వేసి నిందితుడు మహబూబియా కాలనీ, సిందునూర్, కర్ణాటకకు చెందిన మహమ్మద్ ముస్తాక్ హుస్సైన్(33) ను అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడిని నుండి సోనీ ఏ7 2 కెమెరా విత్ కెనాన్ లెన్సర్, మెమరీ కార్డ బ్యాటరీను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ బి.యస్.యస్ ప్రకాష్, ఎస్ఐ ఆర్.శ్రీనివాస్‌రావు, ఎఎస్ఐ గోవిందరాజు, పిసిలు బి.రవికుమార్, వి.చంద్రశేఖర్,కె.నాగేశ్వరరావులను ఉన్నతాధికారులు అభినందించారు.

## పిపిపి విధానంతో అభివృద్ధి చేస్తున్న వైద్య కళాశాలలపై వైకాపా విష ప్రచారం



గాజువాక,అక్టోబర్ 26,ప్రభాతవార్త

పిపిపి మోడల్ లో నిర్మించే మెడికల్ కాలేజీల్లో ఫ్రీ సీట్లు పెరుగుతాయని ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గాజువాక నియోజక వర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో గాజువాక టీడీపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పీపీపీపై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదల పిల్లలు డాక్టర్లు కావాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని వైకాపా తప్పు ద్రోవ పడుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఏనాడూ పట్టించుకోని జగన్ మోహన్ రెడ్డి వైద్య కళాశాలలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు . పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేక విషయం చిమ్ముతుందన్నారు.పీపీపీ మోడల్‌లో పేద పిల్లలకు కళాశాలలలో ఫ్రీ సీట్లు పెరుగుతాయని, విద్యార్థులకు డాక్టర్ అయ్యే కలను నెరవేర్చుకొనే అవకాశాన్ని వైకాపా చెడగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో 65వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గణపతి, ములకలపల్లి పెంటయ్య,నాయకులు పల్లా కుంచరావు, వియ్యపు కొండబాబు, ముత్యాలు,వురుకూటి అప్పారావు, సాయి, రమేష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో జోరుగా కోటి సంతకాల సేకరణ

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు 79 వ బూత్ ఆదర్శనగర్, 78వ బూత్ ఇందిరాగాంధీ నగర్ లో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు గారి ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు రౌతు సంతోష్, అబ్దుల్ సయ్యద్ రావుఫ్ తో కలిసి ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్కరికి ఈ కూటమి ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ వైద్యం దూరం చేస్తున్న విధానాలను వార్డు ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించి కోటి సంతకాల సేకరణ అప్లికేషన్ పైన సంతకాలు సేకరించడం జరిగినది. ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మీ , యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్, సోషల్ మీడియా ఇంచార్జీ రవీంద్ర చౌదరి,సూరిబాబు, ప్రకాష్ , రవికుమార్, రాజ్ కుమార్ , కాంతం, సైదాబీ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ స్థాపించి 100 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా అల్లూరి సీతారామరాజు స్థానీయా సేవాయాత్ర, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ వైద్యుల సహకారంతో విశాఖపట్నంలో 100 మెడికల్ క్యాంప్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా పెదగదిలి సంజయ్ గాంధీ కాలనీలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన ఏర్పడింది. చుట్టుపక్క ప్రాంతాల నుండి ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వ్యాధికి తగ్గట్టుగా వైద్యులు రోగికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లెంక శ్రీరామ్, ఓదూరు రాము, గ్రామ అధ్యక్షులు ఒమ్మి రాజు, సీర అనంత్ కుమార్, పోలమాంబ శ్రీను, ఎర్ర సంతోష్, చిరంజీవి, నక్క శ్రీను, శివ, రామలక్ష్మి, సీరా వినయ్ కుమార్తో పాటు సంజయ్ గాంధీ కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రక్ డ్రైవర్ హత్య కేసును ఛేదించిన గాజువాక పోలీసులు

### అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైమ్ డిసిపి లతా మాధురి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ట్రక్ డ్రైవర్ హత్య కేసును అతి తక్కువ సమయంలోనే గాజువాక క్రైమ్ పోలీసులు చాకచక్యంగా చేదించారు.. ఈ కేసులో ఇద్దరు అంతర్ రాష్ట్ర నేరస్తులను అరెస్ట్ చేశారు.. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం గాజువాక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి లతా మాధురి తెలియజేశారు.. ఈ నెల 15వ తేదీన గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి ఆటోనగర్ రోడ్, రామా ఎంటర్‌ప్రైజెస్ ఎదురుగా నిలిపి ఉన్న ట్రక్‌లో బూకెల్ గ్రామం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంకు చెందిన ఎస్.కె రోడ్ వేస్ సంస్థలో పని చేసే ట్రక్ డ్రైవర్ మిరాజ్ హుస్సేన్ (35) అనుమానాస్పదంగా మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.. సంఘటనా స్థలంలో దొరికిన సాక్షాదారాలు, చోరీకి గురైన మృతుని ఫోన్ కాల్ డేటా ఆధారంగా నిందితులు లారీ డ్రైవర్ ఇంద్రపాల్ అలియాస్ ఇంద్ర సింగ్ రాజ్‌పుత్ (27) ,క్లీనర్ రతీ నాయక్ (25) లుగా పోలీసులు గుర్తించారు..వీరిని ఆదివారం స్థానిక పోలీసుల సహాయంతో సరైపాలి వద్ద అదుపులోకి తీసుకొని, విచారించిగా ఇద్దరు నిందితులు మద్యం సేవించి లాభం కోసం ట్రక్ డ్రైవర్ మిరాజ్‌ను అక్టోబర్ 13వ తేదీన హత్య చేసినట్లు అంగీకరించారు. అనంతరం చోరీ కాబడిన మృతుని మొబైల్ ఫోన్ ను నిందితుల నుండి తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు.

### నేరం చేసిన జరిగిన తీరు..

ఒడిశా రాష్ట్రంలోని రాయగడ బ్రిడ్జ్ వద్ద అక్టోబర్ 11వ తేదీన నిందితులు మిరాజ్‌ను కలుసుకుని, అతని ట్రక్‌లో కేరడా చెక్ పోస్ట్ వద్ద ఎక్కారు. 13 న గాజువాక ఆటోనగర్‌కి చేరిన తరువాత ముగ్గురూ మద్యం సేవించారు. అనంతరం మిరాజ్ హుస్సైన్ దగ్గర కొంత నగధు వున్నట్లు గుర్తించారు.ఆ నగధు,మొబైలు ఫోన్ ని దొంగలించాలనే వుద్దేశ్యంతో, వాటిని దొంగలించే క్రమంలో మృతిని తలపై ఇనుప రాడ్‌తో బలంగా కొట్టగా, మిరాజ్ హుస్సైన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తరువాత నిందితులు మృతిని దగ్గర వున్న రూ.7 వేలు నగదు, ఒక రిస్టు వాచ్, మొబైల్ ఫోన్ తీసుకొని, ఆయుధాన్ని సమీపంలోని స్క్రాప్ యార్డ్‌లో దాచిపెట్టి, దువ్వాడ రైల్వే స్టేషన్ కి వెళ్ళి, ట్రైన్ లో పరారయ్యారు . నిందితుల్లో ఒకరైనా ఇంద్రపాల్ అక్టోబర్ 10వ తేదీన ఒడిశా రాష్ట్రం సబలపూర్లో మరో వృద్ధుడిని హత్య చేసి రూ 5 వేలు ,మొబైల్ దోచుకున్నట్లు కూడా అంగీకరించాడు. ఇద్దరు నిందితులకు సరైపాలి పోలీస్ స్టేషన్లో పూర్వ చరిత్రలు ఉన్నట్టు గుర్తించారు.. ఈ మేరకు నిందితులను శనివారం రాత్రి అరెస్ట్ చేసి, గౌరవ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి, రిమాండ్‌కు తరలించారు..ఈ హత్య కేసును 10 రోజుల్లోనే ఛేదించినందుకు ఎస్.ఐ. చి. హరికృష్ణ ,పిసి లు 1554, 3975, 1562, అలాగే క్లూస్, ఆర్ఎఫ్ఎస్ఎల్ బృందాలు చేసిన కృషినీ ఉన్నతాధికారులు ప్రశంసించారు..నిందితులను అరెస్ట్ చేసి విశాఖపట్నానికి తరలించే సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో స్థానిక పరిస్థితులు, పరిపాలనా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో,సీపీ శ%శీ%కబ్రత బాగ్చీ ఈ కేసు ను ఒక సవాలుగా స్వీకరించి, రెండు రాష్ట్రాల పోలీస్ విభాగాల మధ్య సమన్వయం, మార్గదర్శకత్వం, అద్భుతమైన మద్దతు అందించడం వలనే నిందితులను విజయవంతంగా విశాఖపట్నంకు రప్పించగలిగారు.ఈ కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం సౌత్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు కి. అప్పగించారు అనుమానాస్పద మరణాన్ని "మర్డర్ ఫర్ గైన్ " ను ఛేదించిన గాజువాక పోలీస్ బృందం కు సీపీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అలాగే గాజువాక సీఐ కె. పార్థసారథి ఆయన బృందం చేసిన పరిశోధన ఫలితంగా, గాజువాక హత్య కేసుతో పాటు ఒడిశా రాష్ట్రం అట్టబారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గుర్తించలేని హత్య కేసు ను కూడా చేదించినట్టు తెలిపారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/27/2025 1:04 AM Page 1






# మొంథా తుఫాన్..జిల్లాలో పోలీస్ శాఖ అలర్ట్

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పోలీస్ సిబ్బందికి పలు ఆదేశాలు**

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**

ఈ నెల28, 29 తేదీలలో జిల్లాను ప్రభావితం చేయనున్న తీవ్ర సైక్లోన్ మొంథా తుఫాన్ నేపథ్యంలో, ..జిల్లా పోలీసు సూపరింటెండెంట్(ఎస్పీ) అమిత్ బర్దర్ నేతృత్వంలోని పోలీస్ శాఖ సంపూర్ణ అలర్ట్ మోడ్లోకి ప్రవేశించింది. ప్రజల భద్రతకు ఏ మాత్రం ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టిన పోలీస్ శాఖ, అన్ని వర్గాల ప్రజలు ఈ క్రింది సూచనలను పాటించాలని అభ్యర్థించింది. ప్రధాన సూచనలు: నీటి ప్రవాహం దగ్గరకి, పారే ఏటి దగ్గరకి వెళ్లకండి: సైక్లోన్ సమయంలో నదులు, జలాశయాలు, సెలయేరుల దగ్గరికి వెళ్లకూడదని, ఆకస్మిక వరదల ప్రమాదం ఉందని పోలీస్ శాఖ హెచ్చరించింది. కంట్రోల్ రూమ్: అత్యవసర సహాయం కోసం 247 జిల్లా కంట్రోల్ రూమ్ నెలకొల్పబడినది. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే ఈ నంబర్ కి కాల్ చేయగలరు (7780292811) ... ట్రాఫిక్ నియంత్రణ: ఘాట్ రోడ్లపై భారీ వాహనాలను నిషేధించిన పోలీస్ శాఖ, తేలికపాటి వాహనాలు కూడా అత్యవసరమైనప్పుడు మాత్రమే ప్రయాణించాలని స్పష్టం చేసింది. కొండచరియల ప్రాంతాల్లో ఉన్న గ్రామాల వాసులు



అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైనప్పుడు సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలని పోలీస్ శాఖ సూచించింది. వరదల ప్రమాదం ఉన్న ప్రాంతాలు: వంతెనలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకుండా ఉండాలని పోలీస్ శాఖ కట్టుదిట్టంగా చెప్పింది. ముఖ్యమైన వివరాలు: జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అదనపు బలగాలు మోబైలైజ్ చేయబడ్డాయి. నకిలీ వార్తలు పాటించకుండా, అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థించారు. అగ్నిమాపక దళం, ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయంలో పని చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ప్రజలు పాటించే జాగ్రత్తలే అత్యుత్తమ రక్షణ అని ఎస్పీ అమిత్ బర్దర్ విశదీకరించారు. సైక్లోన్ నుంచి రక్షణ కోసం అందరూ సహకరించాలని ఆయన అభ్యర్థించారు.

## తుఫాన్‌పై జిల్లా కలెక్టర్ చర్చించిన మంత్రి సంధ్యారాణి

**- తుఫాన్ పై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి**

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**



మ్నుథా తుఫాన్ పై అల్లూరు జిల్లా కలెక్టర్ తో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అత్యవసరంగా చర్చించారు.జిల్లాలో అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ దినేష్ కుమార్ ను మంత్రి ఆదేశించినట్టు పేర్కొన్నారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనీ, విద్యార్థుల భద్రత దృష్ట్యా అవసరమైతే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని మంత్రి సూచించారు. వాగులు వంకలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు, మత్స్యకారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.. సహాయక చర్యలు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలనీ.. మంత్రి సంధ్యారాణి సూచించారు.

## వాహన తనిఖీలు.. పర్యాటక ప్రాంతాలకు వెళ్ళవద్దు..

**- సి.ఐ సన్యాసినాయుడు**

**రంపచోడవరం, అక్టోబర్ 26. ప్రభాతవార్త**



రంపచోడవరంలో ఆదివారం సాయంత్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వాహన రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ వాహనదారులు రికార్డులు ప్రయాణ సమయంలో వెంట ఉండాలన్నారు. తుఫాను నేపథ్యంలో పర్యాటక ప్రాంతాలకు ఎవరూ రావద్దని తెలిపారు. వేగనియంత్రణ పాటించా లన్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం అడిషనల్ ఎస్సై భూషణం, ట్రైనీ ఎస్సై రాజ్ కోటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎస్సై కిషోర్‌వర్మ హెచ్చరిక**

**కొయ్యూరు అక్టోబర్26 ప్రభాతవార్త**





ఈనెల 27,28,29 తేదీలలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వాతావరణ శాఖ, ఉన్నతాధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, కొయ్యూరు ఎస్సై కిశోర్ వర్మ వేరువేరు ప్రకటనల్లో ప్రజలకు హెచ్చరించారు. తుఫాను సమయంలో సాధ్యమైనంత సురక్షిత ప్రాంతాలలో ఉండాలని, కూలెందుకు సిద్ధంగా ఉన్న చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోనూ ఉండాలని సూచించారు. చిన్నపిల్లలను, వృద్ధులను బయటకు పంపించరాదన్నారు. విపత్కర పరిస్థితులు చోటు చేసుకున్నప్పుడు సంబంధిత పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఇంట్లో కావలసిన నిత్యవసర సరుకులు ముందుగానే నిల్వ ఉంచుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్తు వైర్లు దరిదాపులలో ఉండకూడదని సూచించారు. దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**రంపచోడవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రంపచోడవరం వారపు సంతలో గంజాయి మరియు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు గురించి సైబర్ నేరాలు గురించి, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా గంజాయి కేసులకు విధించే శిక్షలు గురించి వివరించడం జరిగింది. రంపచోడవరం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలు గురించి ఆటోలో ప్రచారం చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై రాజ్ కోటి, అడిషనల్ ఎస్ఐ భూషణం పాల్గొన్నారు

## మొంథా తుఫాన్‌తో జలపాతాల సందర్శన నిలిపివేత

**- జలపాతాలువద్దకు ఎవ్వరూ వెళ్లవద్దని సిఐ హిమగిరి హెచ్చరిక**

**అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మొంథా తుఫాను ప్రభావం కారణంగా రానున్న మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అరకు సర్కిల్ పరిధిలోని అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ మండలాల పరిధిలో ఉన్న సరియా, కటికి, తాడిగుడ, రణజిల్లెడ, డుంబ్రిగుడ చాపరాయి జలపాతాల వద్దకు పర్యాటకులు, స్థానికులు ఎవ్వరూ వెళ్లరాదని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, దీనివలన భారీ వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు వర్షాలు తగ్గేవరకు జలపాతాల సందర్శనను నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని పర్యాటకలు గమనించి వారి పర్యటనను వాయిదా వేసుకోవాలని ఈ సందర్భంగా సీ ఐ తెలిపారు. కాగా మొంథా తుఫాన్ వలన భారీ వర్షాలు కురవనుండడం తో వాగులు, గెడ్డలు ఉదృతంగా పొంగి ప్రవహిస్తాయని , గిరిజనులు ఆ సమయంలో వాగులు, గెడ్డలను దాటరాదని, అవసరం ఉంటేనే బయటకు రావాలని ఈ సందర్భంగా అరకు ఎస్ ఐ గోపాలరావు సూచించారు.

## తుపాన్ అత్యవసర సేవలకు తెలుపండి

**రంపచోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త**



మెందా తుపాన్ నేపథ్యంలో రంపచోడవరం అడిషినల్ డి. యం. అండ్ హెచ్. ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను పి. ఓ స్మరణ్ రాజ్ ఏర్పాటు చేయించడం జరిగిందని అడిషినల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. సరిత తెలిపారు. అత్సవసర వైద్య సేవల్లో జాప్యం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 08864..242114 కు తెలుపవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో డా. సరిత, డిప్యూటీ తహసీల్దారు జిలానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సింగవరం మరిడమ్మ తల్లి తొమ్మిదో వార్షికోత్సవం

**కొయ్యూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని చీడి పాలెం పంచాయితీ, సింగవరంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ తల్లి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పల్లా కళ్యాణం, మువ్వల రాజు, గదుల దుర్గరాజు, గజ్జి అప్పలరాజు, మొల్లి రాజు, మామిడి సోమరాజు, చప్పా చిన్న రాము, మురుకుర్తి తాతబ్బాయి, మురుకుర్తి పెదనాగు, గజ్జిలోవ, మువ్వల దేవుడు, గ్రామానికి చెందిన పలువురు మహిళలు తదితరుల నేతృత్వంలో అమ్మవారికి సారె చీరలు అందించి, ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అటుపై ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సంతర్పణ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులే కాక, చుట్టుపక్కల గ్రామాలలోని భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పండగ సందడి నెలకొంది.

## ప్రయివేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ సమస్యలపై విస్తృత స్థాయి సమావేశం

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**



కడప, అన్నమయ్య జిల్లాలో ప్రయివేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ యొక్క సమస్యలపై విస్తృత స్థాయి చర్చించామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టగుల్లి రామారావు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రతి మండలం, జిల్లాలో ఉన్నటువంటి ప్రయివేట్ ఎలక్ట్రికల్, ప్లంబర్స్ యొక్క సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో చర్చించినట్టు అయన తెలిపారు.ప్రతి ఒక్క ఎలక్ట్రీషియన్ సభ్యులు సభ్యత్వం స్వీకరించాలని కోరారు.అలాగే సభ్యులకు ఆర్థికపరమైన ఇబ్బందులకు గురైనప్పుడు ఆదుకున్నేదుకు చర్యలు చేపడుతున్న రాష్ట్ర అసోసియేషన్ కు రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టగుల్లి రామారావు,జిల్లా ఉపాధ్యక్షులు వి. గోవిందరావు, ప్రధానకార్యదర్శి యస్.దామోదర్, మండల అధ్యక్షులు పి.బబ్లు, బి.ప్రకాష్, పూర్ణచ్చందరావు తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావుకు రాష్ట్ర అసోషియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## ఎంతో సౌమ్యుడు, పోరాట యోధుడు..

**- గొడ్డేటి దేముడు వర్ధంతి కార్యక్రమంలో అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి**

**కొయ్యూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ సిపిఐ నాయకుడు కీ.శే. కామ్రేడ్ గొట్టేటి దేముడు స్వతహాగా ఎంతో సౌమ్యుడు అయినప్పటికీ ప్రజా సమస్యలపై పోరు సాగించడంలో యోధుడని ఆయన తనయ, అరకు మాజీ ఎంపీ, వైసీపీ నేత గొడ్డేటి మాధవి అభిప్రాయపడ్డారు. ఆదివారం కామ్రేడ్ గొడ్డేటి దేముడు వర్ధంతి సందర్భంగా మండలంలోని శరభన్నపాలెంలో ఆమె గొడ్డేటి దేముడు విగ్రహానికి తల్లి చెల్లాయమ్మ, ఇతర కుటుంబీకులు, అలాగే మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ముసలి నాయుడు తదితర అభిమానుల సమక్షంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొడ్డేటి దేముడు సిపిఐ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

## మాడగడ మేఘాల కొండ వద్ద వినూత్న నిరసన

**- ఏకో టూరిజం గో బ్యాక్ అంటూ మెడకు ఉరివేసుకొని నిరసన తెలిపిన మాడగడ గిరిజనులు**

**అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**





అరకులోయ లోని ప్రముఖ సంతర్శిత ప్రాంతమైన మాడగడ మేఘాలకొండ వద్ద ఆదివారం మాడగడ గ్రామ గిరిజనులు ఏకో టూరిజం గో బ్యాక్, గో బ్యాక్ అంటూ తమ మెడకు ఉరి వేసుకుని వినూత్న రీతిలో తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మాడగడ గ్రామ గిరిజనులు మాట్లాడుతూ అటవీ శాఖ ప్రతిపాదించిన ఏకో టూరిజం మాకొద్దని, మాడగడ వ్యూ పాయింట్ స్థలం అటవీ శాఖకు చెందినది కాదని, అటవీ శాఖ మొండి వైఖరి నశించాలని, స్థానికులకు ఉపాధి కల్పించలేని ఏకోటూరిజం మాకొద్దంటూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత మూళ్లగా మాడగడ, పరిసర గ్రామాలకు చెందిన సుమారు 600 మంది గిరిజనులు మేగాల కొండ వద్ద ఉపాధి పొందుతున్నారని, ఈ ఏడాది అటవీశాఖ అధికారులు వచ్చి మాడగడ మేఘాలకొండ అటవీ శాఖ ప్రాంతమని , ఏక టూరిజంను అభివృద్ధి చేస్తామని చెప్పడం తగదని అన్నారు. అటవీశాఖ ప్రతిపాదించిన ఏ కో టూరిజం ను వెంటనే రద్దు చేయాలని గిరిజను డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గంజాయి నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నా ఎస్సై సాధిక్

**మోతుగూడెం ప్రభాతవార్త**



చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలో జగదాంబా సెంటర్ వద్ద ఎస్సై షేక్.సాధిక్ గ్రామస్తులను ఉద్దేశించి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల వినియోగానికి దూరం గా ఉండాలన్నారు.ప్రధానంగా గంజాయి మత్తుపదార్థాల కు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు.గంజాయి సేవించడం వలన ఆరోగ్యసమస్యలు ఏర్పడి జరిగే నష్టాల గురించి తెలియచేసారు. గంజాయి అక్రమ రవాణా చేసినా వారెవరైన కనిపించిన వెంటనే 1972 నెంబరుకు మరియు 9440900757 కు కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని విరికి తెలిపారు.గంజాయి అక్రమ రవాణా మరియు సేవించేవారి సమాచారం పోలిసులకు ఇవ్వడం ద్వారా గంజాయి నిర్మూలనకు సహకరించినవారౌతారని ఎస్సై తెలిపారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆదివారము ఉదయం ప్రసాదం ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతుల కుమారుడు జన్మ దిన సందర్భంగా విరాళం తో నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబునాయుడు పేర్కొన్నారు.
అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకర్నిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కలశాలలను ప్రైవేట్ పరం చేస్తే ఊరుకోం: ఏఐఎస్ఎఫ్

**పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం పాడేరు మెడికల్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యారంగ సమస్యల పై అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏ ఐ ఎస్ ఎఫ్) రాష్ట్ర సమితి ఈ నెల 22 నుంచి నవంబర్ 12 వరకు బస్సు యాత్రను చేపట్టి ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి అల్లూరి జిల్లా సమితి పూలమాల వేసి ఆహ్వానించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ ఆధ్వర్యన రాష్ట్ర సమితి నాయకులు పాడేరులో ఉన్నా ఆశ్రమ పాఠశాల కళాశాల, హాస్టల్లో సందర్శన చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ కళాశాల చేరుకుని ప్రైవేట్, పబ్లిక్, పార్ట్నషిప్ ( పీపీపీ ) విధానాన్ని రద్దు చేయాలనీ గేటు బయట ధర్నా చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలరాజు, నాసార్జీ మీడియాతో మాట్లాడుతూ గిరిజన, పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి లేకుండా పరిపాలన చేస్తుందని విమర్శించారు. పి పి పి విధానం అమలు చేసి పేద విద్యార్థులకు వైద్య పట్టాను దూరం చేయాలనీ భావిస్తుందన్నారు. ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ రూ. 6400 కోట్లు బకాయి విడుదల చేయకుండా అన్యాయం చేస్తుందన్నారు. ఎంతోమంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యల బారిన పడి మృత్యువాత పడుతున్న కూటమి ప్రభుత్వం గిరిజన హాస్టల్స్ లో హెల్త్ అసిస్టెంట్, వాచ్మెన్ లను నియమించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నెలకు రూ. 3000 లు పెంచి పౌష్టికహారం అందించి న్యాయం చేయాలన్నారు. జిఓ నెం. 77, 108 ని తక్షణమే రద్దు చేయాలన్నారు. పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్షిప్ ( పి పి పి ) రద్దు చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాల లను ప్రభుత్వమే నడిపించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం చేస్తామని కూటమి ప్రభుత్వానికి హేచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ఫణింద్ర, కుళాయి స్వామి, నాగభూషణం, మస్తాన్, కృష్ణ, తనీష్, జగదీశ్, శ్రీనివాస్ రెడ్డి, అబ్బులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి.. డి. డి. రుక్మాండయ్య

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



పదోతరగతిలో వెనుకబడి విద్యార్థినులు లేకుండా అదనపు తరగతులను నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించాలని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య ఉపాధ్యాయులకు సూచించారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలను 25 తేదీ రాత్రి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రికార్థులను తనిఖీలు చేశారు. బాత్ రూమ్ లు, డార్మటరీ, స్టోర్ రూమ్ అన్నీ చూసారు. విద్యార్థినులుతో మాట్లాడారు. నవంబరు నెలాఖరుకు పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినులు అనారోగ్య సమస్యలు ఉంటే ప్రధానోపాధ్యాయురాలు దృష్టికి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. నాగ సుశీల, ఉపాధ్యాయులు శిరోమణి, చంద్రావతి, శ్రీదేవి, శ్రీనివాసరావు, 148 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు... చదువు ముద్దు.. ఎస్ఐ శివకుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



గంజాయి వద్దు చదువు ముద్దు అనే కార్యక్రమాన్ని ఆదివారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జంపా రాంబాబు అధ్యక్షతన రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ నిర్వహించారు. ఈసందర్బంగా ఎస్. ఐ శివకుమార్ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమన్నారు. గంజాయితో పట్టుబడితే జైలు జీవితాన్ని గడపాల్సి వస్తాదని అన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో వెల్ఫేర్ ఆఫీసర్ చిరంజీవి అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ శివకుమార్, ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు జంపా రాంబాబు, వెల్ఫేర్ ఆఫీసర్స్ కోపూరి రాజబాబు, చిరంజీవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లాలో 98 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు..

**- జిల్లా మేనేజర్ రామ్మోహనరావు**

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



జిల్లాలో 94 వేల మంది రైతులు 98 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్నట్లు రైతు సాధికారిత సంస్థ జిల్లా మేనేజర్ రామ్మోహన్ రావు ఆదివారం తెలిపారు. వరి, జీడిమామిడి, ప్రత్తి, కాఫీ, పసుపు, అల్లం, చిరుధాన్యాల పంటలు సాగు చేస్తున్నారన్నారు. 42 వేల ఎకరాల్లో వరి, 18 వేల ఎకరాల్లో కాఫీ పంట ఎక్కువ సాగు అని వెల్లడించారు. 20 సెంట్లు వ్యవసాయ భూమిలో కూరగాయలు, ఆకుకూరలు, దుంపలు, పండ్లు, చిరుధాన్యాలు ఇలా 10:రకాల పంటలను జిల్లాలో వెయ్యి మంది రైతులు వేస్తున్నారని అన్నారు. ఏడాది అంతా వివిధ ఈపాలంలో ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లు, ఇలా అన్ని రకాల పంటల సాగుతో ఆర్థిక అవసరాలు తీరడానికి దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎ. టి యం అని పేరు పెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పర్యవేక్షణకు 619 మంది ఐ సి. ఆర్పీలు, 81 మంది ఎఫ్ యం.టి లు పని చేస్తున్నారని అన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/27/2025 1:04 AM Page 1






# మొంథా తుఫాన్ ప్రమాదం సహాయ చర్యలకు సర్వం సన్నద్ధం కావాలి

*- మొంథా తుఫాన్ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ అధికారి వి.వి.వినయ్ చంద్*

*- తుఫాన్ ప్రభావంపై ప్రభుత్వ విభాగాల మండల స్థాయి అధికారులతో సమీక్ష*

**పాయకరావుపేట,అక్టోబర్ 26, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో పొంచి ఉన్న మొంథా తుపాను నేపథ్యంలో సహాయ చర్యలకు మండల స్థాయి అధికారులు సహా సిబ్బంది సర్వం సన్నద్ధం కావాలని మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లా ఇంచార్జ్ అధికారి వి.వి.వినయ్ చంద్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ సహా 18 ప్రభుత్వ విభాగాల మండల స్థాయి అధికారులతో మొంథా తుఫాన్ ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను గమనాన్ని,తీవ్రతను వివరిస్తూ ఆయన జిల్లాలో తీర ప్రాంత ప్రభావిత మండలాలు ఆ పరిధిలోని గ్రామాలలో ముందు జాగ్రత్త చర్యగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి తుఫాను ప్రమాదం పొంచి ఉన్నందున అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.తుఫాను ప్రభావంతో 27,28,29 తేదీల్లో తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు కురవనున్నందున ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టం జరగకుండా అధికార్లు కడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఇందులో భాగంగా తీర ప్రాంత ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలన్నారు.మొంథా తుఫాను ముంచుకొస్తున్నందు నమత్స్యకారులను సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న తుఫాను రక్షిత భవనాల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మొంథా తుఫాను ప్రభావం కారణంగా రానున్న మూడు రోజులు కూడా సముద్రంలోకి ఎవరిని వెళ్లకుండా ఉండేందుకు వీలుగా మెరైన్, పోలీస్ విభాగాల సిబ్బంది అప్రమత్తంగా



వ్యవహరించాలన్నారు. కార్తీక మాసం పుణ్య దినాలు అయినందున రానున్న మూడు రోజులు సముద్రం వెంబడి ఎక్కడ కూడా పిక్నిక్ లు నిర్వహించకుండా చూడాలని సూచించారు.మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన తుఫాన్ కంట్రోల్ రూమ్ ద్వారా తుఫాన్ ప్రభావిత తీరు గ్రామ వాసుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించడంతో పాటు తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు మండలంలోని అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలని మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లా ఇంచార్జ్ అధికారి వి.వి.వినయ్ చంద్ ఐఏఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు, ఎంపీడీవో పి.విజయ లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుంచె డేవిడ్,పట్టణ విద్యుత్ పంపిణీ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ మహంకాళి రావు,పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, సాగునీటి పారుదల, రహదారులు భవనాల శాఖల సహాయ ఇంజనీర్లు పలు ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు అప్పలరాజును కలిసిన హైకోర్టు న్యాయవాది

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని రాజయ్య పేట ప్రాంతం లో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బల్క్ (డ్రగ్స్) ఏర్పాటు చేయవద్దని మత్స్యకారులు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 43 రోజులకు చేరుకుంది. ఈ ఆందోళనకు మొదటి నుండి మద్దతు ఇస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజుకు ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో పోలీసులు నోటీసులు ఇచ్చి,పలు ఆంక్షలు పెట్టి ఇంటి నుండి బయటకు వెళ్ళకుండా గత పదహారు రోజులుగా గృహ నిర్బంధం లో ఉన్న విషయం తెలుసుకున్న ఆలిండియా లాయర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర హైకోర్టు లో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో రాష్ట్ర హై కోర్టు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కోర్టు న్యాయవాదులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా న్యాయవాదులు బృందం ఆదివారం రాజయ్య పేట లో మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నా శిబిరాన్ని సందర్శించి ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఇంటి వద్ద ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వారి కుటుంబ సభ్యులను కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మీకు మేమంతా అండగా ఉంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కు వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు వెంకటేశ్వరరావు, సురేష్ కుమార్, చిట్టిబాబు,ఎ.వై.మణి,బి.తులసీదాసు, పూర్ణిమ,బి.సంతోష్ కుమార్,సంతోష్ లక్ష్మి, జ్యోతి, భాస్కరాచార్యులు, రమణారావు, అప్పలరెడ్డి, సురేష్,కె.రాఘవేంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు,కె.శ్రీను,సి.హెచ్.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద కంటికిల వద్ద డేంజర్ బోర్డులు ఏర్పాటు

**చోడవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



స్పిరిట్ ఆఫ్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రమాద గ్రామీకలైన చోడవరం నుండి వెంకన్నపాలెం వెళ్లే మార్గంలో ఆదివారం కల్వర్టుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలు కొట్టించి డేంజర్ బోర్డులు ఏర్పాటు చేశారు.అలాగే వడ్డాది దగ్గర వంతెన వద్ద, చోడవరంలో ఎక్కడైతే రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయో వాటి అన్నింటి వద్ద పది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఉదయపు వర్షాలు తగ్గిన తర్వాత చోడవరం నుంచి వెంకన్నపాలెం వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా మారిన గుంతలను స్పిరిట్ ఆఫ్ సర్వీస్ ఆధ్వర్యంలో పూర్తి చేస్తామని ఈ సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని సంస్థ వ్యవస్థాపకులు ఆకుల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాస్టారు, గోవింద మాస్టర్ ,ఎం సూర్య, ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఆత్మ నిర్భర్ భారత్

**చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త**



చోడవరం మండలం బిజెపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆత్మ నిర్బార్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. చోడవరం మండల కార్యకర్తలు సమావేశమై ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ అనే నినాదంతో భారతదేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులే వాడడం అలవాటు చేసుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి గ్రామాన్ని చేరుకోవాలని ఆత్మ నిర్బర్ భారత్ జిల్లా కో కన్వీనర్ శ్రీ ఉడా రమేష్ చెప్పారు.ఈ కార్యక్రమ చోడవరం మండలం బిజెపి అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ ఆర్ జి శర్మ. చోడవరం మండలం ఆత్మ నిర్బర్ భారత్ త్రీ మెన్ కమిటీ సభ్యులు దేవరపల్లి లక్ష్మీనరసింహారావు. మలురోతు భాస్కరరావు. పోతల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు సదరం సూర్యనారాయణ ఏడువాక వెంకటరమణ బైన కామేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధ అమర్నాథ్ పెద్ది నాయుడు ఆవులేటి మల్లేశ్వరరావు కక్కల సంజీవరావు దొడ్డ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి బల్క్ డ్రగ్ సమస్య.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమ పరిస్థితులు మత్స్యకారులకు అండగా నిలబడాలని కోరుతూ రాష్ట్ర మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు లను మత్స్యకార నాయకుడు ఎరుపల్లి నగేష్ ఆధ్వర్యంలో పలాస లోని తన ఇంటి వద్ద కలిసి విన్నవించుకున్నారు. మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ను కలసి నక్కపల్లి మండలం రాజీయ్య పేట గ్రామం బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కారణంగా మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన రాజయ్యపేట గ్రామానికి వస్తానని, మత్స్యకారులకు అండగా నిలబడతానని ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు నగేష్ తెలిపారు. ఆయనను కలిసిన వారిలో కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్, మత్స్యకారులు నాగరాజు, కోటయ్య కే. వెంకటేష్, అప్పలరాజు, బి. కాశి, నానాజీ, సిహెచ్ కాశి, ఎం. రాము తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## సీఐ మురళిని సత్కరించిన టిడిపి నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జురెడ్డి మురళిని పాయక రావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలు ఆయనతో మాట్లాడారు. ఆయన సత్కరించిన వారిలో టిడిపి నాయకులు కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, కొలుకులూరి సురేష్ వర్మ, గింజాల శ్రీనివాసరావు ,అడ్డూరి లోవరాజు, బద్రి, నడిగట్ల నరేష్ ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ప్రజలకు రేషన్ స్టాక్ పాయింట్

**మాకవరపాలెం అక్టోబర్ 26 ప్రభాతవార్త**



రేషన్ సరుకులు పంపిణీకి ప్రజలకు అందుబాటులో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలో రామన్నపాలెం పంచాయతీ వెంకయ్యపాలెంలో రేషన్ సరుకుల పంపిణీకి స్టాక్ పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ రామన్నపాలెంలో ఉన్న రేషన్ డిపో నుంచి శివారు గ్రామం యకయ్యపాలెం గ్రామస్థులు రేషన్ సరుకులు తీసుకొని వెళ్లేవారన్నారు. ప్రతీ నెల ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకురావడంతో అధికారులు స్పందించినట్లు ఆయన తెలిపారు. దేనిలో భాగంగా యంకయ్యపాలెం గ్రామ ప్రజలకు అందుబాటులో రేషన్ స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామన్న పాలెం రేషన్ డిపో డీలర్ యంకయ్యపాలెంలో కొన్నిరోజులు ఇక్కడే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు బీమబోయిన పాలెం సర్పంచ్ రుత్తల నందకిశోర్,రామన్నపాలెం,యంకయ్యపాలెం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకీర్తన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సత్యసాయిబాబా 100 వ పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న నగర సంకీర్తన ప్రతిరోజు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయకాల సమయంలో పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహిస్తూ మందిరంలో ధ్యానం చేస్తున్నారు.

## తుఫాను హెచ్చరిక.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రామారావు

**గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మొందా తుఫాను హెచ్చరికలతో మండలంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి అధికారుల సూచనలు సలహాలు పాటించాలని గొలుగొండ ఎస్ ఐ పి రామారావు సూచించారు. రాబోయే తుఫాను పరిస్థితులను దృష్టిలో ఆదేశాలు పాటించాలని అన్నారు. మండలంలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, ప్రజా స్థలాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు, బ్యానర్లు, ఫ్లెక్స్ బోర్డులు బలమైన గాలులతో కూలిపోయే ప్రమాదం ఉందన్నారు.రోడ్ల పక్కన ఉన్న ఎండిపోయిన చెట్లు, బలహీనంగా ఉన్న పురాతన ఇళ్లు లేదా కూలే అవకాశం ఉన్న నిర్మాణాలను గుర్తించి, వెంటనే సంబంధిత రెవెన్యూ, పంచాయతీల సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందజేయాలన్నారు. అత్యవసరమైన పరిస్థితులు తప్ప ప్రతి ఒక్కరు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించుకోవడం అందరి బాధ్యత ప్రతి ఒక్కరు గమనించి ఈ సూచనలను ఆచరణలోకి తీసుకురావాలని పాటించాలని ఈ సందర్భంగా కోరారు.

## చంటి గురుస్వామికి ఘన సన్మానం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ జాతీయ అధ్యక్షునిగా ఎంపికైన పాయకరావుపేటకు చెందిన చంటి గురు స్వామి ఆదివారం మధ్యాహ్నం రేబాక గూడుపమ్మతల్లిని దర్శించుకున్నారు. జాతీయ ట్రస్ట్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయన్ని రేబాక పంచాయతీ పరిధిలో అయ్యప్ప దీక్షాపరులు సత్కరించి మెమెంటో ను బహుకరించారు. ఈ సందర్భంగా చంటి గురుస్వామి మాట్లాడుతూ దీక్షలు చేపట్టే భక్తులంతా ఆయా గ్రామాలలో పలు రకాల సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులను భక్తులను భాగస్వామ్యం చేయాలని కోరారు. కరణం వరహాలు గురుస్వామి భవానీ దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేశారు.గురు స్వాములు జోగి నాయుడు, వరహాల రావు,ఈశ్వరరావు, కాసుబాబు,శేఖర్ స్వామి శ్రీను స్వామి పాల్గొన్నారు.

## తాండవ జలాశయం పరిసర ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలి..

**- ప్రత్యేక అధికారి సత్యనారాయణ మూర్తి**

**గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త**



తుఫాన్ హెచ్చరికల కారణంగా తాండవ జలాశయం పరిసర ప్రాంతాల ప్రజలు మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణమూర్తి అన్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తో కలిసి తాండవ పరిసర ప్రాంతాలైన అమ్మపేట గాదం పాలెం గ్రామాల్లో పర్యటించారు. మొందా తుఫాను హెచ్చరికతో ప్రభుత్వ ఆదేశాలతో పరిష గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజలు మత్స్యకారులతో మాట్లాడారు. వేట నిషేధమని మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో అయినా ప్రజలు ఇళ్ల మధ్య ఉండాలని 27 28 29 తేదీల్లో తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపారు. మండలంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అత్యవసర సేవలు ఏవైనా తక్షణ సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలో ఉన్న తాండవ, రావణాపల్లితో పాటు నదీ జలాల పరివాహక ప్రాంతాలు వద్ద ప్రజలు అధికారులు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల్లో పర్యటించిన సీఐ మురళి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తుఫాన్ కారణంగా ముందస్తు చర్యలో భాగంగా మండలంలోని తీర ప్రాంతంలో మత్స్యకారులకు సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని సిఐ మురళి సూచించారు. ఆదివారం ఉదయం మండలంలోని బంగారమ్మపేట మొదలుకొని పెద్ద తీనార్ల వరకు సీఐ మురళి పర్యటించి మత్స్యకారులతో మాట్లాడారు. వేటకు వెళ్లే బోట్లు ఒడ్డుకు చేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఏ ఒక్కరు కూడా సముద్రంలోకి ముందస్తు పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని వేటకు వెళ్ళవద్దని మత్స్యకారులతో మాట్లాడారు. ఆయనతోపాటు ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

## మీకు అండగా ఉంటాం ..బల్క్ పార్క్ ని అడ్డుకుందాం:

**- లాయర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు "సుంకర రాజేంద్రప్రసాద్"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ పార్క్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మత్స్యకారులను కలుసుకునేందుకు ఆదివారం రాజయ్యపేట వచ్చిన ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ కలసి వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో ముఖాముఖిగా మాట్లాడారు. 43 రోజులుగా బల్క్ పార్క్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని మత్స్యకార యువకులు ఆయనకు వివరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఉన్న న్యాయవాదులు సంఘ నాయకులు, జిల్లా నాయకులు, మత్స్యకారులు చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి మద్దతు తెలుపుతున్నామని, మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గతంలో వచ్చిన ఔషధ పరిశ్రమల కారణంగా ఎంత నష్టపోయాం రానున్న బల్క్ డ్రగ్స్ పార్క్ విషయంలో జరిగే నష్టాలు మత్స్యకారుల మత్స్య సంపద ఏ విధంగా నష్టపోతుంది, గతంలో ఏ విధంగా నష్టపోయాం అనేది పూర్తిస్థాయిలో వివరిస్తూ రాష్ట్ర వైకాపా కార్యదర్శి వీసం రామకృష్ణ ,మండల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, జడ్పిటిసి గోసల కాసులమ్మ, పిక్కి తాతయ్యలు, మహేష్, పిక్కి పైడితల్లి లతో పాటు పలువురు మత్స్యకార నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 43 రోజులు జరుగుతున్న ఆందోళన విషయమై మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులు న్యాయవాది రాజేంద్రప్రసాద్ దృష్టికి వీసం రామకృష్ణ పూర్తిస్థాయిలో వివరించారు. అనంతరం సుంకర రాజేంద్రప్రసాద్ ఔషధ పరిశ్రమల అనుకుని ఉన్న ఉప్పుటేరును పరిశీలించారు. న్యాయపరంగా మీ పక్షాన ఉండి పోరాడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించేంతవరకు మీకు అండగా ఉంటామని సుంకర రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## అందరూ అందుబాటులో ఉండండి:" వినయ్ చంద్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా మేరకు అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ,తుఫాన్ కు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి ,జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ చంద్ సూచించారు. ఆదివారం రాత్రి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన మండల స్థాయి అధికారులతో తుఫాన్ పరిస్థితి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు పైన చర్చించారు.

## వెంకటేశ్వరస్వామి, సీతారాములస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, సీతారాముల ఆలయాల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, కౌన్సిలర్ సత్తిబాబు, కరణం రవికుమార్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు సేనాపతి తులసీరామ్, యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్ , మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, ఎర్రవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఆదివారం వెంకటేశ్వర స్వామి, సీతారాముల ఆలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు , మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, రమణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సేనాపతి తులసీరామ్, యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ కొమ్మోజుకు జాతీయ అవార్డు ప్రధానం

**అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



డా.కొమ్మోజు రమేష్ కు భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సెలెన్స్ 2025 జాతీయ అవార్డు ప్రధానం చేశారు. విద్యా రంగంలో ప్రత్యేక ప్రతిభకు గౌరవంగా ఈ పురస్కారం కు శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ డా.కొమ్మోజు రమేష్, 2025 భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 2500 కంటే ఎక్కువ ఎక్కువగా ఎన్రోల్ కాగా వారిలో 200 మందికి మాత్రమే ఈ గౌరవం దక్కింది. దాంట్లో భాగంగా డా.కొమ్మోజు రమేష్ గత 22 ఏళ్లుగా వివిధ హోదాల్లో విద్యా రంగంలో చూపిన అద్భుతమైన కృషి, నిబద్ధతకు గుర్తింపు లభించింది. బీఈఈఏ 2025 అవార్డు ఫైనల్ స్టేజ్ ఘనోత్సవం శనివారం హైదరాబాద్ టీ హబ్ వేదికగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, (చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, ఏఐసీటీఈ – విద్యా శాఖ, భారత ప్రభుత్వం సీఈఓ), దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు , ప్రభుత్వ, పరిశ్రమల ప్రముఖులు చేతుల మీదగా డా.కొమ్మోజు రమేష్ ఈ జాతీయ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో దీర్ఘకాలం పనిచేసిన విద్యాసంస్థ గాని ప్రస్తుతం పని చేస్తున్న విద్యాసంస్థ గాని ఇచ్చినటువంటి అవకాశం వల్లనే ఈ అవార్డు కైవసం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేతలకు సహచరులకు అవార్డును అంకితం చేస్తున్నట్టు తెలిపారు.

## లక్షలు మింగారు.. గాలికొదిలేసారు

**- జీవీఎంసీ తీరుపై ప్రజాగ్రహం**

**అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన జీవీఎంసీ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లిలో శానిటేషన్ పనుల తీరు అంతంత మాత్రమేగా ఉంది. తాజాగా శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం ఇపుడు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో బాణాసంచా విక్రయాలకు జీవీఎంసీ అధికారులు అనుమతులు ఇచ్చారు.మొత్తం 44 షాపులకు గాను సుమారు 8 లక్షల రూపాయల ఆదాయాన్ని పొందారు. బాణాసంచా వ్యాపారులు అమ్మకాలు జరుపుకుని చక్కగా దులుపుకుని పోయారు. గ్రౌండ్ లో ఎటు చూసినా చెత్తా చెదారం కనిపిస్తుంది. దీపావళి పండగ జరిగి వారం రోజులు అయినప్పటికీ శానిటేషన్ అధికారులు అటు తొంగిచూడకపోవడం పట్ల ప్రజలు, వాకర్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వాకర్స్ ఈ గ్రౌండ్ లో గడుపుతారు. యువత క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడల్లో మునిగితేలుతారు. వారం రోజులు అయినప్పటికీ గ్రౌండ్‌ను శుభ్రం చేయడంలో శానిటేషన్ విభాగం పూర్తిగా విఫలమైందని వీరంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "డబ్బు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పారిశుధ్యంపై ఎందుకు చూపడం లేదు? అటువంటప్పుడు గ్రౌండ్ ను ఎందుకు అద్దెలకు ఇవ్వాలి ? అని ప్రశ్నిస్తున్నారు. జీవీఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఎన్టీఆర్ గ్రౌండ్‌ను వెంటనే శుభ్రం చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సీతారాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ

**ఎలమంచిలి ,అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో సీతారాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు,పట్టణ తెలుగు దేశం పార్టీఅధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇన్చా ర్జులు కరణం రవికుమార్,బొద్దపు శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు సేనాపతి రాజమహేష్, పాల్గొన్నారు.

## 43వ రోజుకు చేరిన మత్స్యకారుల ఆందోళన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 43వ రోజుకు చేరుకుంది. వారికి మద్దతు తెలిపేందుకు వచ్చిన పలువురు న్యాయవాదులు, జాతీయ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్ తోపాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి మత్స్యకారులతోపాటు దీక్షా శిబిరంలో కూర్చున్నారు.

## మనం అభివృద్ధి చెందామ్ మనవారిని అభివృద్ధి చేద్దాం..

బొబ్బిలి అక్టోబర్ 26 ప్రభాతవార్త



మనం అభివృద్ధి చెందితే సరిపోదు మన తోటి వస్తున్న విద్యార్థులు కూడా అభివృద్ధి చెందినాడే మన యొక్క గొప్పతనం బహిర్గతమవుతుంది స్థానిక ఏపీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలో ఉన్న ఏపీ బాలురు రెసిడెన్షియల్ పాఠశాల కాంపౌండ్ వాల్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు పాఠశాల యందు ఉన్న మమకారంతో మేము ఉన్నతలమైతే సరిపోదు మా యొక్క ముందున్న భావితరాల విద్యార్థులు కూడా పాఠశాల యొక్క గొప్పతనం తెలిసే విధంగా అభివృద్ధి చేయడానికి మేము ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు. ఎమ్మెల్సీ గాది శ్రీనివాస నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి వారిచే నిర్మింపబడ కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. అనంతరం బేబీ నాయన మాట్లాడుతూ మా తాత తండ్రుల ఆస్తి ఈ రెసిడెన్షియల్ స్కూల్ అన్నారు దీనిని. అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేయడమే కాకుండా గత అసెంబ్లీలో ఈ పాఠశాలపై గలమెత్తి వినిపించాను అన్నారు ఇలా చేయడంతో నారా లోకేష్ 4.5 కోట్లు నిధులు మంజూరు చేయడానికి ముందుకు వచ్చారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ పై ఎనలేని కృషి చేస్తుందన్నారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలను తయారు చేయడమే వారిలో ఉన్న విద్య ప్రపంచానికి చాటి చెప్పడమే కూటమి ప్రభుత్వం ప్రధాని లక్ష్యన్నారు ఏపీ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు తమ సొంత ఖర్చులతో స్కూలులో చేపట్టిన పల్లె అభివృద్ధి పనులను ఈరోజు చూస్తుంటే ఉన్నత ఆశయాలు కలిగిన పూర్వ విద్యార్థులు ఇలా చేయడంపై పలువురు ప్రశంసించారు మెయిన్ గేట్ తదితర ఆట వస్తువులు పుస్తకాలు పంపిణీ చేసి మేమున్నాం మీరు చదవండి మాకంటే ఉన్నతలకంటేని సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాది శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ రఘునాథరావు. పూర్వ విద్యార్థుల జోగి నాయుడు మాస్టర్ ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా సాగించారు.

## దాసుపేటలో చురుగ్గా పారిశుధ్య పనులు

దత్తిరాజేరు అక్టోబర్ 26ప్రభాతవార్త



మండల పరిధిలోగల దాసు పేట గ్రామంలో పారిశుధ్య పనులను ఆదివారం చురుగ్గా చేశారు కాలువ లో ఉన్న చెత్తను బురదను గెడ్డపారతో లేబర్ను పెట్టి తవ్వి బయటికి తీశారు అన్నీ వీధిలో ఉన్నకాలవులన్నీ శుభ్రం చేసి సిమెంట్. రోడ్డు మీదవేసి ఆరినతరువాత ఆ చెత్తను ట్రాక్టర్ కు ఎక్కించి చెత్త సంపద కేంద్రానికి తరలిస్తామన్నారు వీధుల్లో ఎక్కడ చెత్త లేకుండా శుభ్రం చేశారు వర్షాలు అధికంగా పడడం వల్ల ఎక్కడకక్కడే చెత్త చేరితాదని భయంతోఈ పనులు చేపట్టడం జరిగింది అన్నారు ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు దరి చేరకుండా ఉండేందుకే కాలువలు శుభ్రం చేశామని వైసిపి నాయకులు సిరిపురం శంకర్రావు తెలిపారు.

## అమ్మా, నాన్నలా ఆదుకుంటున్న వికె ఫౌండేషన్

రామభద్రపురం, అక్టోబర్ 26ప్రభాతవార్త



ఆదివారం స్థానిక రామభద్రపురం మండల కార్యాలయం ఆవరణలో వసుదైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో వికె ఫౌండేషన్ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగింది ఆయన మాట్లాడుతూ వికె ఫౌండేషన్ మరియు క్రేజీబీ సర్వీసెస్ సహకారంతో విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న అమ్మానాన్న లేని బాలికల చదువు మధ్యలో ఆగకుండా బాలికా విద్యను ప్రోత్సహించటంలో భాగంగా 85శాతం పైగా మార్కులు సాధించిన 100 మంది బాలికలకు హైస్కూల్ స్థాయిలో నెలకు 1000,ఇంటర్లో నెలకు 2000, డిగ్రీ స్థాయిలో నెలకు 3000 చొప్పున ఉపకారవేతనాన్ని అందిస్తుందని ఈ సహకారాన్ని బాలికలు వినియోగించుకోవాలని కోరారు. వికె ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం ప్రతాప్ మాట్లాడుతూ అమ్మా నాన్న లేని విద్యార్థినిలకు వికె ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని అమ్మా, నాన్న లేని విద్యార్థులకు గతంలో 50లక్షల విలువగల 750 సైకిల్స్ ఇవ్వడం జరిగింద భవిష్యత్తులో కూడా మరింతమందికి సాయం చేస్తామని తెలిపారు.100 బాలికలకు దీపావళి కానుకగా వికె ఫౌండేషన్ బ్యాగులు వితరణ చేసింది. వికె ఫౌండేషన్ ప్రతినిధులు, వాలంటీర్లు కె సత్యం,ఎ.రోహిణి, చింతల రాజేశ్వరి జి.తేజస్వి,ఎస్ ఉదయలక్ష్మి, శాంతి కుమారి, రేణుక,శంకరరావు,ప్రసాద్,వెంకటేష్,శ్రీను 3 జిల్లాల విద్యార్థులు వారి సంరక్షకులు పాల్గొన్నారు.

## ప్రజలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం..


చీపురుపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని వంగపల్లి పట గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏది మంచి ప్రభుత్వమో , ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో 21 మంది గిరిజన విద్యార్థులు మృతి చెందినప్పటికీ పాలకులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. పచ్చకామెర్లు వైరల్ జ్వరాలకు సైతం చికిత్సలు అందచేయలేని చేతకాని ప్రభుత్వం ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. గడిచిన ఎన్నికలలో ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్క ఓటరు సిగ్గుపడుతున్నారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.కరోనా వంటి ప్రపంచ విపత్తును దాని వలన సంభవించిన ఆర్థిక నష్టాలను రెండేళ్లపాటు ఎదుర్కొని, మరోకవైపున నాడు నేడుతో బడులను, ఆసుపత్రులను అభివృద్ధి చేసి, వైద్య రంగంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 50 వేల మంది ఉద్యోగ నియామకాలను చేపట్టి, 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకే దక్కుతుందన్నారు. సినీ మాయ, ప్రజల అమాయకత్వం, ఈవీఎంల సహకారం తో ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొన్నటికి మొన్న బుడమేరు వరద సమయంలో చేతులు ఎత్తేసింది అని విమర్శించారు..కోటి సంతకాల మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కోటి సంతకాల ప్రజాభిప్రాయ సేకరణతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులతోపాటు స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్,వేంపడాపు నీలకంఠం, పతివాడ రాజారావు, బోడసింగి రామారావు, రెడ్డి లక్ష్మునాయుడు, పొంద్రంకి వాసు, ఎంపీటీసీ ముళ్ళ పైడిరాజు, కొమ్ము చిరంజీవి, వార్డు మెంబర్లు మీసాల పోలీసు, కర్ణపు అది, యల్లాంటి శివా, మీసాల సీతారాం, ఇప్పిలి తిరుమల, ప్రభాత్ కుమార్, యమ్. కృష్ణ, గెరిడి రామారావు, వెంకీ, రాము పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ హెచ్చరికలు మండల తహశీల్దార్ బాలమురళీకృష్ణ

బలిజిపేట అక్టోబర్ 26 ప్రభాతవార్త



స్థానిక మండల తాసిల్దార్ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ 26 నుంచి 29 వరకు తుఫాను హెచ్చరికలు గారి చేశారు నదీ తీరప్రాంతాలకు దూరంగా ఉండాలని విద్యుత్తు తీగలను దూరంగా ఉండాలని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని వినియోగించుకోవచ్చని వీలైతే కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయుటకు రంగం సిద్ధం చేస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ విలేకరుల సమావేశంలో సాయంత్రం తెలియజేశారు అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్.సింహాచలం విలేకరులతో మాట్లాడుతూ విద్య లయాలు ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలు 27 నుంచి 29 వరకు సెలవులు ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు అన్ని శాఖల విభాగాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు స్థానిక తాసిల్దార్ తెలియజేశారు వీలైనంతవరకు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు నాటు పడవలు రద్దు చేయాలని తెలియపరిచారు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు

## జీవో 590 ఉపసంహరించుకోవాలి : కాంగ్రెస్ నేత దుర్గాప్రసాద్

గజపతినగరం, అక్టోబర్ 26 (ప్రభాతవార్త)

ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 590 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 6000 కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వమే నడపవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని కుంటి సాకులతో ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వము తక్షణమే ఈ జీవోని వెనక్కి తీసుకుని రద్దు చేయాలని, లేని పక్షంలో తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## ఎలాంటి రుగ్మతకైనా హోమియో ద్వారా వెసులుబాటు ఉంది : డా. తెంటు ప్రదీప్ కుమార్

బొబ్బిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ఎలాంటి మొండి రుగ్మతనైనా, అది పెద్దవారిలోనైనా లేదా చిన్న పిల్లల కైనా సరే... చక్కటి వైద్యం ఉందని ప్రముఖ సంజీవనీ హోమియో డాక్టర్ తెంటు ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. పూర్తి స్థాయి అవగాహనతో మందులు వాడుతూ సమయంతో పాటు నిబంధనలు పాటిస్తే చక్కటి ఫలితాలు అతి తక్కువ ఖర్చుతో సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ మందుల వలన ఎలాంటి చెడు ప్రభావం పడదన్నారు. ఈ విషయంపై చాలా మందికి అవగాహన ఉండడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి : చీపురుపల్లి తహశీల్దార్ ధర్మరాజు

చీపురుపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త



28 అర్ధరాత్రి, 29 తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ లో తీరం దాటనున్న మంతా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు ప్రజలకు సూచించారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలం పరిధిలోని గొల్లములగం గ్రామంలో పర్యటించి తుఫాను కారణంగా చెరువులు గండ్లు పడకుండా తగిన సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని గొల్లలములగాం గ్రామంలో గల పెద్ద చెరువును తాసిల్దార్ ధర్మరాజు పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వచ్చే అన్ని తుఫానులలో బలమైన తుఫాన్ మంతా తుఫాన్ అని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అన్నారు. తుఫాను నేపథ్యంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. తుఫాను కారణంగా ఇటువంటి సమస్యలు ఏర్పడిన తక్షణమే సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల వారీగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లలములగాం టీడీపీ ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్యనారాయణ అలమండ నరసింహమూర్తి, గొర్లె కోటేశ్వరరావు, గడే దుర్గారావు మత్స రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కురుపాం, అక్టోబర్26, ప్రభాతవార్త



సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కురుపాం ఎస్సై పి నారాయణ రావు అన్నారు. ఆదివారం పోస్టు మెట్రిక్ కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయములు దృష్టికి పోరాదని అలాగే ఇటీవల కాలంలో ఫైబర్ నేరాలు అత్యధికంగా జరుగుతున్నాయని జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. హాస్టల్ హెచ్ డబ్ల్యుఓ సాంబమూర్తి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ ఉమామహేశ్వరి

కురుపాం, అక్టోబర్26,ప్రభాతవార్త.



మొందా తుపాన్ కారణంగా గ్రామాల్లో గ్రామ స్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జె ఉమామహేశ్వరి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ 27 నుండి తుఫాన్ తీవ్రత పెరుగుతున్న కారణంగా సచివాలయం ఉద్యోగులు అలాగే గ్రామ స్థాయి ఉద్యోగులు గ్రామాల్లో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు తుఫాన్ కారణంగా ఈ మూడు రోజులు ఏ విధమైన సెలవులు పెట్టకూడదని ఆమె అన్నారు.

## కోటి సంతకాలతో వైద్య కళాశాలను కాపాడుకోవాలి

దత్తిరాజేరు అక్టోబర్ 26 ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర చేస్తుందని కోటి సంతకాలతో ప్రజలు వ్యతిరేకిం చాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి రౌతు రాజేశ్వరి అన్నారు ఆదివారం పెదమానాపురం ఎస్.బూర్జువలస షికారు గంజ పెదకాద గ్రామాల్లో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలు గురించి ప్రజలకు వివరించారు వారి దగ్గర సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య వైద్యం దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కట్టకుండా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు చంద్రబాబు పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల తీసుకురాకపోగా జగన్ తీసుకొచ్చిన ప్రభుత్వం మెడికల్ కళాశాలను వాళ్ల మనసులకు కట్ట పెడుతున్నారని వాటిని ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. గ్రామాల్లో కూటమి నాయకులును నిలదీయాలని పిలుపునిచ్చారు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం వట్టిమాటే

### వైన్ షాపులో మద్యాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కిమిడి

గరివిడి అక్టోబర్,26 ప్రభాతవార్త



రాష్ట్రంలో కల్తీ మద్యం వట్టిమాటే నని, ఏ మద్యం దుకాణం లోను కల్తీ మద్యం అమ్మకాలు జరగడం లేదని చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. వైకాపా హయాంలోనే మద్యం కల్తీ జరిగిందన్నారు. వైకాపా నాయకులు ఆరోపణలు అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. గరివిడి సినిమాహాలు ప్రాంతంలోగల ఒక మద్యం దుకాణాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.మద్యం బాటిళ్లను పరిశీలించారు. స్కాన్ చేసి తనిఖీ చేశారు. మద్యం లో కల్తీ లేనట్లు ధృవీకరించిన అనంతరం యాప్ లో లోడ్ చేశారు.యాప్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. మద్యం పై వైకాపా నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకట రావు కుటుంబానికి ఎమ్మెల్యే కళా వెంకట రావు పరామర్శించారు. ఇటీవల బలగం వెంకట రావు.. మాతృ మూర్తి బలగం సూరమ్మ మృతి చెందిన నేపథ్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కుటుంబానికి ఓదార్చారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కళా

గరివిడి పట్టణంలో గల బంగారమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కళా వెంకట రావు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముందు గరివిడి సినిమా హాలు ప్రాంతం నుండి బంగారమ్మ కాలనీ వరకు ర్యాలీ గా వచ్చిన కళా కు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కాగా విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన ప్రతీ పౌరుడు సమాన హక్కులు తో జీవిస్తున్నారన్నారు. యువత అంబేద్కర్ మార్గంలో పురోగమించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్,టిడిపి నాయకులు యజ్జిపురపు సత్యం,మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకట రావు, తూట శ్రీను,శీరపు శ్రీను,రెడ్డి గోవింద్, దుక్క రామకృష్ణ,వైగాల సత్యం, వట్టిగల సత్యం ,గొట్టిముక్కల సత్తిరాజు, పెంటయ్య దొర, పాకలపాటి వర్మరాజు, చీపురుపల్లి జనసేన ఇంచార్జి విసినిగిరి శ్రీనివాస రావు,చీపురుపల్లి ఏ ఎం సి చైర్మన్ రేగాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ప్రాణాలను రక్షించడంలో ప్రభుత్వం విఫలం

నెల్లిమర్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలోనే గిరిజన బాల బాలికల ప్రాణాలను రక్షించ డంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా నాయకులు టొంపల నరసయ్య,కనిగిరి శ్రీనివాసరావు విమర్శించారు. నెల్లిమర్లలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 21 మంది గిరిజన విద్యార్థుల మృతి చెందడం చాలా విచారించదగ్గ విషయం అని అన్నారు. ఈ నెలలోనే మరణించిన విద్యార్థుల సంఖ్య 6కు చేరడం చాలా బాధాకరమైన విషయమని వారు పేర్కొన్నారు. గిరిజన గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు, విద్యార్థులకు దోమతెరలు సక్రమంగా పంపిణీ చేయకపోవడం, హాస్టల్లో తలుపులు, కిటికీలు లేకపోవడం, త్రాగునీటి సమస్య, సరైన మెనూ అందించడం లేకపోవడం వలన గిరిజన విద్యార్థులు ప్రాణాలు పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి గిరిజన విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. మరణించిన గిరిజన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సాయం ద్వారా ఆదుకోవాలని నరసయ్య, శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## ఎటువంటి విపత్తు నైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి...

### ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి :జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచి, పూరి గుడిసెలలో నివసించే ప్రజలను తుఫానుకు ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలోనే ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని, సచివాలయాలలో అత్యవసర ఫోన్ నెంబర్లను ప్రకటించాలని ఆదేశించారు. ప్రజలు ప్రవాహాలను దాటకూడదని, అవసరమైతే ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. రహదారుల శాఖ జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులతో సమన్వయం చేసుకొని రహదారులు క్లియర్ చేయటానికి అవసరమైన పరికరాలు, యంత్రాలు, వాహనాలతో సిద్ధంగా ఉండాలన్నారు. జలాశయాలు, చెరువులలో ఇన్ఫ్లో – అవుట్ ఫ్లోను పర్యవేక్షిస్తూ, ఓవర్ ఫ్లో నివారణకు చర్యలు తీసుకోవాలని, చెరువులలో నీటి సామర్థ్యం పెరిగితే దానిని బయటకు పంపే చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలు రక్షిత త్రాగునీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఇ–క్రాప్ నమోదు పూర్తి చేసి, పంట నష్టానికి కాంపెన్సేషన్ అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా శాఖ వసతి గృహాలలో విద్యార్థులను సురక్షితంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ సరఫరా అంతరాయాలు తక్షణమే పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని అధికార విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## చంద్రంపేట సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే నాగ మాధవి ఆదేశాలు

నెల్లిమర్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని చంద్రంపేట గ్రామానికి సంబంధించి పలు సమస్యల పరిష్కారానికి ఎంఎల్ఏ లోకం నాగ మాధవి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చంద్రంపేట గ్రామానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే నాగమాధవిని ఆమె క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కలిశారు. గ్రామ సమస్యలపై నివేదించారు.గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి నూతన భవనం ఉండగా శిథిలావస్థకు చేరుకున్న పాత అంగన్వాడి కేంద్ర భవనాన్ని వినియోగిస్తున్నారని, దీనివల్ల ఏ సమయంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామంలో తాగునీటి వ్యవస్థ మెరుగుపరచాలని, వీధిలైట్ల స్తంభాలను అవసరమైన చోట మార్పు చేయాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే నాగ మాధవి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని వారం రోజుల్లోగా కొత్త భావనలకు మార్పు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి వ్యవస్థ మెరుగుపరచాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. వీధిలైట్ల స్తంభాలను అవసరమైన చోట మార్పు చేయాలని విద్యుత్ శాఖ డీఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాధవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజా సంక్షేమమే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రంపేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాడాంలో శ్రీ సత్య సాయి అమృత కలశాల వితరణ

మెరకముడిదాం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండలంలో కొండలావేరు పంచాయతీ మధుర గ్రామం బాడాం లో ఆదివారం శ్రీ సత్య సాయి అమృత కలస యజ్ఞంలో భాగంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న 100 మంది పేద కుటుంబాలకు అమృత కలశలు వితరణ చేశారు. ఇందులో 10 కేజీలు బియ్యంతో పాటు నెలరోజులకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. శ్రీ సత్య సాయి సేవా సమితి వారు ""సేవను మించిన సాధన లేదు"" అనే నినాదంతో పాటు దయగల హృదయమే దైవ మందిరం అని భావించి బాడాం గ్రామస్తులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. అలాగే చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చిన భక్తులకు అన్న సమారాధన కూడా నిర్వహించడం జరిగిందని శ్రీ సత్య సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన మొహంతా తుఫాను పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని నెల్లిమర్ల తహసిల్దార్ కే. శ్రీకాంత్ సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల తో పాటు అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు, ప్రజలకు తుఫాను నష్టం పై, తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించాలని అన్నారు. నదులు, గడ్డలు వాగులు, వంకలు, సమీపంలో నివసిస్తున్న వారిని మరింత అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి జారీచేసిన సందేశాన్ని, సూచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తాసిల్దార్ శ్రీకాంత్ సూచించారు. రెవెన్యూ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ శ్రీకాంత్ ఆదేశించారు.

## బల్లంకిలో తాగునీటి సమస్య పరిష్కారం :ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

వేపాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



బల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన 15 బోరు బావులతో శాశ్వతంగా మంచి నీటి సమస్య పరిష్కారమైందని, వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరారు. ఆదివారం వేపాడ గ్రామంలో విశాఖ డెయిరీ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన కంటైనర్ పార్లర్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను, బల్లంకి గ్రామంలో త్రాగునీటి నిమిత్తం ఏర్పాటు చేసిన 15 బోరు బావులను విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్, ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, విశాఖ డెయిరీ డైరెక్టర్ కాటమయ్య లాంఛనంగా ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి,ఎంపీటీసీ గొంప తులసి, పోతల వెంకటరమణ, మాజీ సర్పంచ్ గొర్లి నాగరాజు, వైస్ సర్పంచ్ ధనుంజయ్, బల్లంకి కనకరాజు, మాజీ ఎంపీటీసీ వి.జగ్గుబాబు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలు.. ప్రజాఉద్యమం

కురుపాం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం బియ్యాలవలస, శివన్నపేట గ్రామాల్లో మెడికల్ కాలేజీల ప్రయివేటికరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. జగనన్న పాటలకు గ్రామస్తులు డాన్సులు చేసారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారు. జగన్మోహన్ రెడ్డిని గారి ఆశయాలను చంద్రబాబు తూట్లు పొడుస్తున్నారని, ప్రజా ఆరోగ్య రంగాన్ని టిడిపి ప్రభుత్వం దెబ్బతీస్తోందని, పేదలకు అందించే ఉచిత వైద్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తున్నారని పుష్పశ్రీవాణి అన్నారు. 5 ఏళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్నీ సువర్ణ అధ్యంగా మారిస్తే చంద్రబాబు ఆ కార్యక్రమాలను నీరు గారిస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి సుజాత, సర్పంచ్ సురేష్, వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీలు బంగారు నాయుడు, స్వామి, సంతోషి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...

### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి :మంత్రి కొండపల్లి

విజయనగరం, అక్టోబర్ 26 ( ప్రభాతవార్త ప్రతినిధి)

తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల కలెక్టర్లు, విద్యుత్, రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, ఫిషరీస్ శాఖల అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. రైతులు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ, ఎన్డీయే కూటమి కార్యకర్తలు, నాయకులు విపత్తు సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధమైందని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తుపాను దృష్ట్యా విద్యుత్ ఉద్యోగులు అంతా అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు సమాచారాన్ని వీలైనంత వేగంగా చేరవేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

## తుఫాన్‌పై కలెక్టర్లతో మంత్రి సంధ్యారాణి సమీక్ష

సాలూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త

రాబోయే తుఫాన్ ప్రమాదకరమనే సమాచారంతో మంత్రి సంధ్యారాణి మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. అప్రమత్తంగా ఉండా లని అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే సహాయక చర్యలు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

శ్రీకాకుళం వార్త



## నేడు ఐటిడిఎలో పిజిఆర్ఎస్ రద్దు ..పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

సీతంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మన్యం జిల్లాలో మోస్తారు నుండి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో సోమవారం జరగనున్న పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)ను రద్దు చేసినట్లు సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పీవో తెలిపారు. దీని దృష్టిలో పెట్టుకుని గిరిజన ఆర్జిదారులు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలపై వినతులు అందజేయడానికి ఐటిడిఏకు రావద్దని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటించాలి

### విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ఆనందరావు



సంతబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త: హిందువులుగా పుట్టిన మనం హిందూ ధర్మాన్ని కాపాడాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు లోకనాథం ఆనందరావు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి లో రామ మందిరం ఆవరణలో ఆదివారం సంతబొమ్మాళి మండలం విశ్వహిందూ పరిషత్ మండల ప్రకంద కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు లోకనాథం ఆనందరావు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ 60 వసంతాలు పూర్తి చేసుకుంది. జిల్లాలో ఉన్న అనేక గ్రామాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇంకా మన అడుగు దూరంగానే ఉందని అది కేవలం మన హిందువుల బలహీనత అన్నారు. మనం పూజా పునస్కారాలకు కాకుండా ప్రతి ఇంటి నుంచి హిందూ ధర్మం కోసం కాపాడే కార్యకర్తలు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే హిందూ ధర్మాన్ని పాటిస్తూ అధర్మం వైపు ఇతర మతముల వైపు వెళ్లకుండా మనమందరం ఆ కుటుంబంలో కలిసి పనిచేయాలని కోరారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి బాదాన రాజశేఖర్ మాట్లాడుతూ హిందూవుగా పుట్టిన ప్రతి ఒక్కరూ హిందూవుగానే మరణించాలన్నారు. అలాగే పట్నాయక్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భగవద్గీత చాలా ప్రాధాన్యత ప్రతి ఇంటిలో భగవద్గీత ఉండాలని ఆయన అన్నారు. కోటబొమ్మాళి అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు హిందూ ధర్మం పాటించాలని నరసన్నపేట మహిళ మండల అధ్యక్షురాలు సంతోషి మేడం మాట్లాడుతూ క్రైస్తవులు మన ప్రసాదాన్ని తీసుకోరని మనం వారి శుభకార్యాలకు వెళుతున్నామని ఇది ఎంతవరకు సబబు అని ఆమె అన్నారు ప్రతి ఆలయాలు సామూహిక హారతి ఇవ్వాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. సచ్చివరం భాస్కర్ భట్ల శర్మ జిల్లా హార్షక పురోహిత మఠమంతర అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో ఆలయాలు ఉన్నాయి. ఆ ఆలయంలో అర్చకులు, పురోహితులు ఉంటారని, ప్రతి ఆలయాల్లో గోమాతను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూరప్పు భారతదేశం రాబోయే తరాల కోసం విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని అందుకోసం మనం ఇప్పుడు అందరం సంఘటితం కావాలని అన్నారు. పలువురు విశ్వ హిందూ పరిషత్ సభ్యులు గణపతి స్వామి, చిదపాన ధర్మార్జున రెడ్డి, రట్టి పెరుమాళ్ళు, పప్పు కృష్ణారావు, పప్పు శ్రీరాములు, కూచెట్టి కృష్ణారావు, సూరాడ రాజారావు, కొర్రాయి చలపతి పలువురు మహిళలు పాల్గొన్నారు.

## వెంకట్ కుటుంబానికి రూ.2,63లక్షలు ఆర్థిక సహాయం



కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త: మండలం చలమయ్యపేట గ్రామానికి చెందిన సైన వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ.2.63.000లు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. శ్రీపాలపోలమ్మతల్లి కమిటి సభ్యులు రూ.2.33లక్షలు, అలాగే కొన్ని గ్రామాల నుంచి రూ.30వేలు విరాళాలు సేకరించి మొత్తం రూ.2.63 లక్షలు వెంకట్ కుటుంబానికి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలపోలమ్మతల్లి కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అబుదాబిలో గెద్దలపాడు వాసి మృతి



కంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త: దేశం కాని దేశం, కూలి పని కోసం వెళ్లిన ఓ నిరుపేద కడుపు నొప్పితో అనంత లోకాలకు వెళ్లిపోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకుంది. వివరాల్లోకి వెళ్తే శీను కంచిలి మండలం పురుషోత్తపురం పంచాయతీ ఆర్.గద్దల పాడు గ్రామానికి చెందిన నక్క నరసింహారావు (49) కూలి పని కోసం అబుదాబిలోని ఎన్ఎస్‌హెచ్ కంపెనీకి వెల్డర్‌గా వెళ్లాడు. బుధవారం సాయంత్రం తన భార్యతో మాట్లాడుతూ కడుపునొప్పిగా ఉందని ఆసుపత్రికి వెళుతున్నట్లు తెలిపాడు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ శుక్రవారం మరణించినట్లు కంపెనీ వర్గాలు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. నిరుపేద కుటుంబంనకు చెందిన నరసింహారావు మృతి చెందడంతో ఆ నిరుపేద కుటుంబం రోడ్డున పడింది. భర్త మరణించిన విషయం తెలుసుకున్న భార్య తమ కుటుంబం ఇక నుంచి ఎలా గడవాలని రోధిస్తున్న తీరు అందరినీ కలిసి వేస్తుంది. నరసింహాకు ఇద్దరు కుమారులు నక్క మాధవ్, 10వ తరగతి నక్క నీరజ్ ఐటిఐ చేస్తున్నట్లు తెలిపారు. నక్క మాధవ్ మృతదేహాన్ని ఇండియా తీసుకు రావాలని మృతురాలి భార్య కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబుకు కోరుతుంది.

## పేకాట రాయుళ్లపై పోలీసుల దాడి

కవిటి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త)

కవిటి మండలం కపాసుకుద్ది గ్రామం సమీపంలోని తోటల్లో పేకాట జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో, కవిటి ఎస్సై నేతృత్వంలో పోలీసు బృందం దాడి నిర్వహించింది. దాడిలో కపాసుకుద్ది గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడగా, వారి వద్ద నుండి రూ.2,010లు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసు అధికారులు ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీతంపేటలో సైబర్ నేరాలపై అవగాహన

సీతంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మన్యంలో గిరిజనులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. ఆదివారం పీఎంఆర్సి సెంటర్లో వాహనదారులకు హెల్మెట్లు వాడకం, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు.

## బావిలో పడి యువకుడు మృతి



కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలం కోటబొమ్మాళి పంచాయతీ ఉప్పరపేట గ్రామానికి చెందిన దండుపాటి గౌరినాయుడు (32) ఆదివారం బావిలో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు గౌరినాయుడు మద్యం అలవాటు ఉండటంలో మద్యం సేవించి స్నానానికి బావిలో దిగి మునిగి మృతి చెందాడు. గమనించిన కొందరు గ్రామస్తులు అతనిని ఒడ్డుకు తీసువచ్చి 108 అంబులెన్సుకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అతనని పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడుకు భార్య వరలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు చిన్న, కల్పనలు ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు.

## వైఎస్సార్ సీపీ గ్రామస్థాయి కమిటీ నియామకాలు



కవిటి, అక్టోబర్ 26 (ప్రభాతవార్త) మండలం లండారిపుట్టుగ పంచాయతీలో ఆదివారం వైఎస్సార్‌సీపీ పార్టీ గ్రామస్థాయి కమిటీలను ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో నియమించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నియామకాల్లో భాగంగా పంచాయతీ అధ్యక్షుడిగా నర్తు శివాజీ, రైతు విభాగం అధ్యక్షుడిగా నర్తు అశోక్, యువజన విభాగం అధ్యక్షుడిగా మామిడి మోహన్‌రావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.కృష్ణవేణి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా ఈగల వల్లభరావు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని, ప్రజలతో మమేకమై సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు కొత్తగా నియమితులైన అధ్యక్షులను అభినందించారు.

## మొంథా తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్ కిరణకుమార్

రణస్థలం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ నేపథ్యంలో మత్స్యకారులు ఈ నెల 30వ తేదీ వరకు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్ కోరారు. అలాగే రైతులు తమ పంట కోతలను వాయదా వేసుకోవాలిలని, తుఫాన్ కారణంగా పంటలు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాడుబడిన ఇళ్లల్లో ప్రజలు ఉండరాదు. సురక్షిత ప్రాంతాలకు తాత్కాలికంగా వెళ్లాలని ఆయన సూచించారు. కమ్మల ఇల్లు ఉన్నవారు భారీ గాలులకు ఇళ్లపై కప్పులు ఎగిరిపోకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రోడ్ల మీద చెట్లు పడిపోయిన యెడల వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న కూన రవికుమార్

ఆముదాలవలస, అక్టోబర్ 26, ప్రభాతవార్త




మధ్యప్రదేశ్‌లోని ఇం డోర్ నగరంలో సాఫ్ట్ బాల్ అసోసియే షన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రమేష్ మండోల్కర్ అధ్యక్షతన దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర సాఫ్ట్ బాల్ సంఘాల ప్రతినిధులతో జనరల్ బాడీ సమా వేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మరియు ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా సాఫ్ట్‌బాల్ క్రీడ అభివృద్ధి, కొత్త ప్రతిభావంతుల ఎంపిక, జాతీయ స్థాయి పోటీలు నిర్వహణ, మహిళా క్రీడాకారిణులకు ప్రోత్సాహం, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రాతినిధ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. కూన రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్‌బాల్ క్రీడను గ్రామీణ మరియు పాఠశాల స్థాయికి విస్తరించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. యువ క్రీడా కారులు జాతీయ స్థాయికి ఎదిగేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, శిక్షణా శిబిరాలు, క్రీడా సామగ్రి అందించడానికి ప్రభుత్వం సహకారం అందిస్తోందని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ప్రతిపాదనను ఈ సమా వేశంలో ముందు ఉంచారు. ఆయన సూచనలను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు ప్రశంసించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, క్రీడా ప్రతినిధులు పాల్గొని క్రీడా అభివృద్ధిపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా సాఫ్ట్‌బాల్ క్రీడ మరింత బలపడే అవకాశం ఉందని ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సభ్యులు పేర్కొన్నారు.

## లింగాలవలసలో 'ఓటు చోరీ గడ్డే చోడే'



జలుమూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త: మండలంలోని లింగాలవలస గ్రామములో 'ఓటు చోరీ గడ్డే చోడే' అనే ఉద్యమం ఆదివారం జరిగిం దని నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిడి సత్యనారాయణ అన్నారు. గ్రామస్తులు విస్తృతముగా పాల్గొని సంతకాలు చేశారని అన్నారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బేరి వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారాల ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ నాయకులు

శ్రీకాకుళం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ టెక్కలి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో రావివలసలో ప్రముఖ పుణ్య క్షేత్రం స్వయంభూగా వెలిసిన శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక సోమవారాల ప్రత్యేక పూజ కార్యక్రమాలకి ప్రతి సంవత్సరం రాష్ట్ర నలుమూల నుండి, అదే విధంగా ఇతర రాష్ట్రాల్లో కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంనకు చేస్తున్న ఏర్పాటులను నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆలయ ఈవో గురునాధరావుతో మాట్లాడటం జరిగింది. బీజేపీ యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, టెక్కలి పూర్వ మండల అధ్యక్షులు మీనా కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు శాసన పూరి శ్రీను, నేతింటి రాజారావు, మండల ఉపాధ్యక్షులు వడిసి బాబురావు, నాగేంద్ర, కూటమి నాయకుడు జనసేన నేత అడపాన జనార్ధన రావు, యువకుడు మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులలో అవకతవకలు



సరుబుజ్జిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలంలో నాలుగు రోడ్ల కూడలి అభివృద్ధి పనులులో కాంట్రాక్టర్ లాభాలు ఆర్జిస్తారో లేదో కానీ! ఈ ఔట్‌సోర్సింగ్ అధికారి మాత్రం తగ్గేదేలే. రోడ్లుకు ఇరువైపులా మధ్య భాగం నుండి 40 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేయాలని ప్రాథమికంగా ప్రతిపాదన రాగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాల చిరు వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక క్వాంటాం దాదాతో కలిసి కొందరిని రెచ్చగొట్టి రోడ్డు విస్తరణ తగ్గేలా కూన రవికుమార్ దగ్గర ప్రాధేయ పడమంటూ ఈయన సలహాలు ఇచ్చిన మేర 5 అడుగులు తగ్గించడంతో మొత్తానికి విజయవంతమయ్యారు. అయితే ఈ విషయంలో స్థానికంగా ఉన్న చిరు వర్తకులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇక్కడే పెద్ద ట్విస్ట్. పూర్తి విస్తరణా పనులు ఈయన పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణం జరుగుతుండటంతో ముడుపులిస్తే ఒకలా, లేకుంటే మరోలా విస్తరణ, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పాలకొండ రోడ్డులో వంశధార ఎడమ కాలువ నుండి శిమ్మ కోనేరు వరకు వేసిన రోడ్డు తరువాత ఒక్కసారిగా అడుగు రోడ్డు లోపలికి జరిగింది. అయితే ఇలా ఎందుకు జరిగిందని అడిగితే సమాధానం చెప్పకపోగా, ఆర్ అండ్ బి అధికారి ఆంజనేయులును అడగమనటం గొప్పవిషయం. ఆమాత్రం కొలతలు తెలియని వ్యక్తి ఆర్ అండ్ బి శాఖలో ఎలా కొనసాగుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. రంగులు మారిన ఊసరవెల్లిలా గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ కార్యాలయం, ప్రస్తుతం కూటమి అధికారంలో టీడీపీ కార్యాలయానికి అంకితమై ఉంటారు. క్వాంటాం దాదా షెడ్యూల్ ఇస్తేనే పనులు పర్యవేక్షణకు వస్తాడు. పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే పార్టీ ఆఫీస్‌లో నీకేం పని అన్నా ఆలా తలదించుకొని వెళ్ళిపోతారు. తప్పితే తీరు మార్చుకోడు. పదివేలు కడితే పది అంగుళాలు ముందుకు త్రోక్కుతా లేకుంటే వెనుక్కే. ఇది ఔట్సోర్సింగ్ అధికారి లీలు అంటూ స్థానికులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుబుజ్జిలి రహదారి నిర్మాణ అభివృద్ధి పనులపై ఏ.ఈ. ఈ.ఆంజనేయ నాయక్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



రానున్న మూడు రోజుల్లో మంతా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎం.చిన్నం నాయుడు చెప్పారు. ఆయన సముద్రతీర ప్రాంతం డొంకూరులో పర్యటించారు. మత్స్య కారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సిఎస్‌డిటి సంతోష్‌కుమార్, ఆర్ఐ కృష్ణ, తదితరులు డొంకూరులో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. తుపాన్ రక్షిత భవనాలను పరిశీలించారు. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో మూడు రోజులు పాఠశాలలకు సెలవు

సంతకవిటి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ శ్రీరామ సుందర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయనగరం జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల లకు ఈ నెల 27, 28, 29 తేదీల్లో మొంథా తుఫాను కారణంగా సెలవులు ప్రకటించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు తెలియజేయవలసిందిగా ఆదేశించారు. ఎట్టి పరిస్థితులను యాజమాన్యం పాఠశాలలు కూడా తెరవకూడదు. అలాగే మండలంలో చుట్టుపక్క గ్రామాలను ఎమ్మార్వో బి.సుదర్శన్‌రావు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని వరి కోతలు కోయకూడదని వర్షంలో ప్రయాణాలు చేయకూడదని అందరూ ఇళ్లలోనే ఉండమని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ఇంటి నుంచి బయటికి రాకూడదని చెప్పారు.

## 28న మండలస్థాయి యువజనోత్సవ పోటీలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 28న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మండలస్థాయి యువజనోత్సవ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఫోక్ డ్యాన్స్, ఫోక్ సాంగ్స్, పెయింటింగ్ విభాగాల్లో పోటీలు ఉంటాయని పాల్గొనే విద్యార్థులు ఈ నెల 27లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## మున్సిపాలిటీలో ఆకాశానికి ఎత్తులో నిర్మాణాలు!

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు




రాజాం, అక్టోబర్ 26 ప్రభాతవార్త: రాజాం మున్సిపాలిటీలో ఆకాశానికి ఎత్తులో నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపాలిటీలో మూడు అంతస్తుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేదు. కానీ బిల్డింగ్ యజమానులు అవేవీ పట్టించుకోకుండా వాళ్ల ఇష్టానుసారంగా నాలుగైదు అంతస్తుల భవనాల నిర్మాణాలు చేస్తున్నారు. మున్సిపాలిటీలో ఏదైనా బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలంటే మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్ అధికారులు, అలాగే వూడా (విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కానీ రాజాం మున్సి పాలిటీలో మాత్రం అవి ఏమి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారంటే అసలు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారనే సందేశం వ్యక్తమవుతుంది. ఇదివరలో పాలకొండ రోడ్‌లో ఓ ఐదు అంతస్తులు భవనం నిర్మాణం చేపట్టిన సంగతి అందరికీ విధితమే. మరల ఇప్పుడు పాలకొండ రోడ్‌లో జై, జై హోటల్ ఎదురుగా మరో భవంతి నిర్మాణం చేపడుతున్నారు. క్రింద భాగంలో ఓ బ్యాంకు, పై అంతస్తులో హోటల్స్, ఇంకా పై భాగంలో మరో విల్లాస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విధంగా బిల్డింగ్ యజమానులు రెచ్చిపోయి నిర్మాణాలు చేస్తుంటే సంబంధిత మున్సిపాలిటీ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఏది ఏమైనా ఈ నిర్మాణాలు విషయంలో రాజాం మున్సిపాలిటీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా మారింది. ఈ నిర్మాణాలు విషయంలో మున్సిపల్ అధికారులకు ఏమైనా ముడుపులు అందుతున్నాయా అనే సందేహం వ్యక్తమవుతుంది. ఈ విధంగా నిర్మాణాలు జరుపుకుంటూ పోతే భవిష్యత్తులో మానవాళికి చాలా అనర్థాలు జరిగే ప్రమాదం ఉంది. ఇలాంటి నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## సురక్షిత మంచినీటి పథకం పనులు పరిశీలన



రణస్థలం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

రణస్థలం పంచాయతీ పరిధిలో గల పిట్టపాలెం గ్రామంలో సురక్షిత మంచినీటి పథకం పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దుర్యోధన, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు ఆదివారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడులకు భానోజీనాయుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సుకుమార్ అయ్యప్ప, వార్డ్ మెంబర్ అప్పన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకాశనగర్ కాలనీలో కార్డెన్ సెర్చ్



కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త : స్థానిక మేజరు పంచాయతీ పరిధిలో గల ప్రకాశనగర్ కాలనీలో ఆదివారం ఉదయం స్థానిక ఎస్ఐ వి.సత్య న్నారాయణ తన సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానస్పద ప్రాంతాలను తనిఖీలు నిర్వహించి, పలు వాహనాలును పరిశీలించారు. ఎలాంటి పత్రాలు లేని 96 ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాలనీ యువకులతో మాట్లాడుతూ తమ ద్విచక్రవాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన, మాదకద్రవ్యాల వ్యతిరేకత, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## మరణించిన గిరిజన విద్యార్థులకు రూ.50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలి




సీతంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లాలో ఇటీవల గిరిజన విద్యార్థులు మరణానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి రూ. 50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలపి ఎస్ఎఫ్ఐ మన్యం జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు బి.అనిల్, కే.కృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యల పరిష్కారానికి చేపట్టే జీపుయాత్ర ఆదివారం నాలుగవ రోజు సంబంలో కొనసాగిందన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి జిల్లావ్యాప్తంగా జీపు యాత్ర ఈ నెల 23 నుండి 29 వరకు జరుగుతుందన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలు నియమించాలని, పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ సభ్యులు శరత్, దినేష్, టి.అఖిల్ పాల్గున్నారు.

## అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

### వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్-ప్రజాధనం దోచుకుంటున్న తెలుగుదేశం నాయకులు: పేడాడ తిలక్




సంతబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సంతబొమ్మాళి మండలం తాళ్లవలస, కోటపాడులో ఆదివారం జరిగిన రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొని కృష్ణదాస్ మాట్లాడారు. అధికారం వచ్చి 18 నెలలైనా సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో గ్రామాల్లో నిరుపేదల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ప్రజాధనాన్ని దోచుకుంటూ కార్యకర్తలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకం నిలిపివేయడంతో రోగులు రోడ్డున పడ్డారని అన్నారు ప్రభుత్వ ధనాన్ని దోచుకునేందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలంతా ప్రభుత్వ విధానాలను ఎండ కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా మోహన్ రెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, కోత సతీష్, కురమన కృష్ణ, బాలక రామారావు, ఎన్ని మన్మధరావు, మార్పు అశోక్ చక్రవర్తి, హేమసుందర్ రాజు, దుబ్బ వెంకటరావు, చిన్ని జోగారావు, నక్క భీమరావు, సోమేష్, నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షులు సింగుపురం వినోద్ మరియు పలువురు సంతబొమ్మాళి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘం అధ్యక్షులు కొన్న శ్రీరాములు, గ్రామ కమిటీల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లిఖార్జునరావును ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఢిల్లీలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభాతవార్త-రణస్థలం

26-10-25 Tera page-8.qxdo/p:26-10-25 Tera page-8.qxd 1/1/02 6:04 AM Page 1



# తెర



### హిస్టారికల్ ఫిల్మ్ గోపీచంద్33 భారీ ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్

మాచోస్టార్ గోపీచంద్ ప్రస్తుతం తన ప్రెస్టీజియస్ హిస్టారికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గోపీచంద్33లో నటిస్తున్నారు. విజనరీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరిప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.పవన్‌కుమార్‌సమర్పణలోఈచిత్రాన్ని భారీబడ్జెట్‌తోనిర్మిస్తున్నారు.ఈ చిత్రంఇప్పటికే నాలుగుషెడ్యూల్‌లు 55 రోజుల షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం హీరోగోపిచంద్‌తో పాటుప్రధానతారాగణంపైవెంకట్‌మాస్టర్‌కొరియోగ్రఫీలోఓభారీఇంటర్వెల్‌యాక్షన్‌సీక్వెన్స్ షూట్ చేస్తున్నారుప్రేక్షకులకు సీట్ ఎడ్జ్‌ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఇప్పటికే గోపిచంద్ బర్త్‌డే సందర్భంగా విడుదలచేసిన స్పెషల్ పోస్టర్, గ్లింప్స్‌వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. యోధుడిలా కనిపించిన గోపిచంద్ తన పాత్రలోని ఇంటెన్స్ ని ప్రజెంట్ చేశారు.



నభా నటేష్

## 'నెపోలియన్ రిటర్న్స్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా..

### టైటిల్, గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వశిష్ట

**ఆచార్య క్రియేషన్స్** బ్యానర్ మీద ఆనంద రవి దర్శకత్వంలో భోగేంద్ర గుప్త నిర్మించిన ప్రొడక్షన్ నెంబర్4 చిత్రానికి సంబంధించిన టైటిల్, గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ఆనంద్ రవి, దివి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి నెపోలియన్ రిటర్న్స్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టైటిల్, గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్‌కు వశిష్ట, సాయి రాజేష్, వంశీ నందిపాటి, అనిల్ విశ్వంత్ వంటి వారు గెస్టులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో

వశిష్ట మాట్లాడుతూ,నేను రవన్న కోసమే వచ్చాను. నీడ పోయిందని నెపోలియన్ తీశాడు. జంతువుల ఆత్మతోనూ కథను రాసుకోవచ్చని నాకు ఇప్పుడే అర్థమైంది. ఈ మూవీ కథ నాకు తెలుసు. సినిమా అద్భుతంగా ఉండబోతోంది. నెపోలియన్ రిటర్న్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

సాయిరాజేష్ మాట్లాడుతూ,నేను ఇక్కడకు ఆనంద్ రవి కోసం వచ్చాను. నేను, వశిష్ట, ఆనంద్ రవి మంచి స్నేహితులం. నెపోలియన్ రిటర్న్‌టైటిల్ చాలా బాగుంది. ఈ మూవీతో ఆనంద్ రవికి పెద్ద విజయం దక్కాలి. టీం అందరికీ ఆల్ ది బెస్ట్‌అని అన్నారు.

అనిల్ విశ్వంత్ మాట్లాడుతూ,ఆనంద్ రవి మొదటి సినిమాకి నేను పని చేశాను. ఆయన నాకు గురువు వంటి వారు. ఆయన రైటింగ్ నాకు చాలా ఇష్టం. ఆయన తీసుకునే హుక్ పాయింట్ చాలా బాగుంటుంది. ఈ మూవీ కథ కూడా నాకు తెలుసు. స్టోరీ చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. గుప్తా వల్లే పొలిమేరకాన్సెప్ట్ పుట్టింది. అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు.

నిర్మాత భోగేంద్ర గుప్తా మాట్లాడుతూ ,మా కోసం వచ్చిన సాయి రాజేష్, వశిష్ట, అనిల్ గార్లకు థాంక్స్. ఆనంద్ ఈ కథ కోసం చాలా కష్టపడ్డారు. ఏడాదిన్నర పాటుగా ప్రీ ప్రొడక్షన్ కోసమే పని చేశారు. మంచి సబ్జెక్ట్‌తో అందరి ముందుకు రాబోతోన్నామని అన్నారు.

హీరో, డైరెక్టర్ ఆనంద్ రవి మాట్లాడుతూ,మా కోసం వచ్చిన వశిష్ట, సాయి రాజేష్, అనిల్‌గార్లకు థాంక్స్. ఈ ప్రయాణంలో



నాకు గుప్తా గారెంతో సహకరించారు. పేరెంట్స్‌ప్రతినిధి, నెపోలియన్, కొరమీనుచిత్రాలు తీశాను. నేను అందరికీ తెలుసు. కానీ సరైన సక్సెస్, గుర్తింపు రాలేదు. కానీ నెపోలియన్ రిటర్న్ తో నాకు సక్సెస్, మంచి గుర్తింపు వస్తుంది. సినిమా అంతా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనింగ్‌గానే ఉంటుంది. తొమ్మిది నెలల పిల్లాడు ఆత్మగా మారే పాయింట్‌తో ఇంత వరకు ఎక్కడా సినిమా రాలేదు. ముున్ముందు ఈ మూవీ గురించి మరింతగా తెలియజేస్తాను అని అన్నారు.

దివి మాట్లాడుతూ నెపోలియన్ తరువాత ఆనంద్ రవిని కలిశాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన ఆయనకు థాంక్స్. ఆనంద్ చెప్పిన కథ నాకెంతో నచ్చింది. ఈ మూవీ గురించి ముున్ముందు అందరికీ తెలుస్తుంది అని అన్నారు.

తారాగణం : ఆనంద్ రవి,దివి, ఆటో రామ్ ప్రసాద్, రఘుబాబు, సూర్యపింగ్ పాంగ్, శ్రవణ్ రాఘవేంద్ర, యాంకర్ రవి, రవివర్మ, నరసింహా, బెజయవాడ బాబీ అక్క, మీసాల లక్ష్మణ్, రమణ భార్గవ్, కేదార్ శంకర్ తదితరులు.

సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: ఆనంద్ రవి, నిర్మాత: భోగేంద్ర గుప్తా, సహ నిర్మాత: జై గోస్వామి ప్రొడక్షన్ డిజైనర్: ..డిజైన్‌సంగీతం: సిద్ధార్థ్ సదాశివుని,ఎడిటర్: విజయ్ వర్ధన్ కావూరి,లైన్ ప్రొడ్యూసర్: పోలాకి సురేష్ స్టైలిస్ట్: ముదస్సర్ మొహమ్మద్‌పబ్లిసిటీ డిజైనర్: సుధీర్ డిఓపి : నాయుడు ఫణి (బియాండ్ మీడియా.

## 'ఆర్యన్' నుంచి లవ్లీ మెలోడీ సాంగ్ రిలీజ్



విష్ణు విశాల్,ప్రవీణ్‌కె,విష్ణు విశాల్ స్టూడియోస్ విష్ణువిశాల్ మోస్ట్ ఎవైటెడ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్', ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్‌రమేష్‌సంయుక్తంగా నిర్మిస్తున్నారు.టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్‌చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది.

ఇప్పుడు మేకర్స్ పరిచయమే సాంగ్ రిలీజ్. జిబ్రాన్ ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. స్రామాట్ అందించిన లిరిక్స్ కట్టిపడేశాయి. జిబ్రాన్, అభి వి, భృత్త వోకల్స్ లవ్లీ ఫీల్ ని యాడ్ చేశాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ జర్నీ హత్తుకునేలా వుంది. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప,మాలపార్వతి,అవినాష్,అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.విష్ణువిశాల్ ఫైర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్ లోకేష్ ఎడిటర్.ఆర్యన్‌అక్టోబర్ 31న విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి (శ్రేష్ట్ మూవీస్) గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు.

తారాగణం: విష్ణువిశాల్ ,సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి

నిర్మాణం విష్ణు విశాల్ (విష్ణు విశాల్ స్టూడియోస్)దర్శకత్వం: ప్రవీణ్ కె, నిర్మాతలు: శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణువిశాల్ తెలుగు రిలీజ్: సుధాకర్ రెడ్డి (శ్రేష్ట్ మూవీస్)డిఓపి: హరీష్ కన్నన్,సంగీతం జిబ్రాన్,ఎడిటర్ :శాన్ లోకేష్.

స్టంట్స్: స్టంట్ సిల్వా, పిసి స్టంట్స్ ప్రభు,ఎడిషల్ స్క్రీన్ ప్లే మను ఆనంద్, ప్రొడక్షన్ డిజైన్ ఎస్.జయచంద్రన్,కాస్ట్యూమ్ డిజైనర్:స్టైలిస్ట్ వినోద్,సుందర్,పీఆర్వో: వంశీ శేఖర్ .

## 'మా ఇంటి బంగారం'తో సమంత బరిలోకి..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు చాలా రోజుల తర్వాత మళ్లీ కెమెరా ముందుకు వచ్చింది. హెల్త్ ఇష్యూస్ కారణంగా లాంగ్ బ్రేక్ తీసుకున్న సామ్, ఇప్పుడు ఫుల్ ఎనర్జీతో రీ ఎంట్రీకి రెడీ మా ఇంటి బంగారంతో తిరిగి బరిలోకి!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు చాలా రోజుల తర్వాత మళ్లీ కెమెరా ముందుకు వచ్చింది. హెల్త్ ఇష్యూస్ కారణంగా లాంగ్ బ్రేక్ తీసుకున్న సామ్, ఇప్పుడు ఫుల్ ఎనర్జీతో రీ ఎంట్రీకి రెడీ అయ్యారు. అభిమానులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ఆమె సోలో పర్ఫార్మెన్స్ ఇప్పుడు పెద్ద తెరపై కనిపించబోతోంది.ఖుషి (2023) తర్వాత సమంతని మళ్లీ ఒక పవర్‌ఫుల్ లీడ్ రోల్‌లోచూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి ఆమె కేవలం హీరోయిన్‌గానే కాకుండా ప్రొడ్యూసర్‌గా కూడా బరిలోకి దిగుతున్నారు.

సమంత తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌పై నిర్మిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. ఈ ప్రాజెక్ట్‌ను ఆమె చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే ఇండస్ట్రీలో మంచి బజ్ క్రియేట్ అయింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం, ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో వేగంగా కొనసాగుతోంది. సమంతతో పాటు మిగిలిన స్టార్ కాస్ట్‌పై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నది ఓ బేబీ ఫేమ్ నందిని రెడ్డి.



సమంతనందిని కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఓ బేబీతో ఈ జంట భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.

అయితే మా ఇంటి బంగారంమాత్రం రెగ్యులర్ ఫ్యామిలీ డ్రామా కాదు. ఇది 1980ల బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఒక గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్ అని సమాచారం. ఈ జానర్ సమంతకు, నందిని రెడ్డికి కొత్తది కావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా సమంత లుక్ ఈ సినిమాలో పూర్తిగా ట్రాన్స్‌ఫార్మ్ అవబోతోందని సమాచారం. ఆ పీరియడ్ సెటప్‌కి తగినట్టుగా ఆమె స్టైల్, బాడీ లాంగ్వేజ్ అన్నీ మారబోతున్నాయి. ఒకవైపు నటిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూ, మరోవైపు నిర్మాతగా బాధ్యతలు తీసుకుని సమంత ఇప్పుడు తన కెరీర్‌లో కొత్త చాప్టర్ ప్రారంభించారు. యశోదతర్వాత సమంత నుంచి ఆ రేంజ్ సోలో పర్ఫార్మెన్స్ రాలేదు. ఈసారి ఆమె ఫుల్ లెంగ్త్ హీరోయిన్ రోల్‌తో తిరిగి వస్తుండటంతో అభిమానులు ఫుల్ ఎగ్జైటెడ్‌గా ఉన్నారు.

## రిలీజ్‌కు రెడీ అవుతున్న 'కిల్లర్'



"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీలవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సైఫైయాక్షన్‌థ్రిల్లర్‌మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం.జ్యోతిపూర్వజ్‌హీరోయిన్‌గా నటిస్తుండగా. విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఉర్వీష్ పూర్వజ్ సమర్పణలో ఏయు అండ్ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పైఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి ఈకొలాబ్రేషన్ లో నిర్మాణమవు తున్న రెండవ చిత్రమిది.

ఈరోజు "కిల్లర్" మూవీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్.ఈసినిమాపోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీగా "కిల్లర్" ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందుతోంది. త్వరలోనే "కిల్లర్" సినిమారిలీజ్‌డేట్‌ను మేకర్స్‌అనౌన్స్‌చేయబోతున్నారు .నటీనటులు:జ్యోతిపూర్వజ్, పూర్వాజ్,విశాల్‌రాజ్,దశరథ, చందూ, గౌతమ్, తదితరులు.టెక్నికల్‌టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్‌బొమ్మిశెట్టి, మ్యూజిక్: ఆశీర్వాద్, సుమన్ జీవ,వీఎఫ్ఎక్స్,వర్చువల్ ప్రొడక్షన్ : మెర్జ్‌ఎక్స్‌ఆర్,పీఆర్ఓ : జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్),లైన్ ప్రొడ్యూసర్:దశరథ:బ్యానర్స్,థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్,ఏయుఅండ్ ఐ.స.మర్పణ, ఉర్వీష్‌పూర్వజ్‌నిర్మాతలు:పూర్వాజ్,ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి,రచన దర్శకత్వం: పూర్వాజ్ .

## అల్లు అర్జున్, నానిలతో పూజా హెగ్డే ఫుల్ బిజీ ..బిజీ..



పూజా హెగ్డే.. ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరు. కానీ ఇటీవల కాలంలో ఆమె ప్రభ తగ్గిపోయింది. వరుస ఫ్లాప్స్ పడటంతో తెలుగులో అవకాశాలు దూరమయ్యాయి. కానీ తమిళం, హిందీ భాషల్లో క్రేజీ ఆఫర్స్ అందుకుంది. అయితే ఇప్పుడిప్పుడే ఈ బుట్టబొమ్మ మళ్లీ తెలుగులోనూ ఛాన్సులు దక్కించుకుంటోంది. తాజాగా అమ్మడి చేతికి మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ వచ్చినట్లుగా సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీస్తున్న పాన్ ఇండియన్ మూవీ. దానికి తగ్గట్టుగానే స్టార్ క్యాస్టింగ్‌నితీసుకుంటున్నారు. ఇప్పటికే దీపికా పదుకునేని మెయిన్ హీరోయిన్‌గా అనౌన్స్ చేశారు. ఆమె సెట్స్‌లో అడుగుపెట్టి ఒక షెడ్యూల్ షూటింగ్ కూడా చేసింది. దీపికాతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ వంటి మరో ఇద్దరు గ్లామరస్ హీరోయిన్లను ఫైనలైజ్ చేసినట్లు టాక్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇంతలో ఇప్పుడు పూజా హెగ్డేని కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం చేస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

## ఇక 2026లో .. మెగాస్టార్ సందడే సందడి



మెగాస్టార్ చిరంజీవి పదేళ్ల గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఆయన రీ ఎంట్రీ చిత్రం ఖైదీ నంబర్ 150 సూపర్ హిట్ కావడంతో సినీ పరిశ్రమలో చిరు మళ్లీ తన ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ఆచార్య చిత్రానికి మంచి స్పందన రాకపోవడం, ఈ సినిమా తర్వాత దాదాపు ఏడాది పాటు చిరంజీవిని వెండి తెరపై చూడడం సాధ్యం కాలేదు. కొన్నాళ్లుగా విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నారు చిరు. ఈ సినిమా 2026 సమ్మర్‌కు రానుంది. ఇప్పటికే విశ్వంభర షూటింగ్ పూర్తి కాగా, చిన్న ప్యాచ్‌వర్క్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేస ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోంది.మరోవైపు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వర ప్రసాద్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.చిరు – బాబి కాంబినేషన్లో కొత్త చిత్రం 2026 దసరా లేదా దీపావళికి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, చిరు.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయనుండగా, ఈ సినిమాని 2026లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు.

## "ప్రెడేటర్:బ్యాడ్‌ల్యాండ్స్"నవంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల

సైన్స్ ఫిక్షన్ చరిత్రలో అత్యంత భయానకమైన పాత్రలలో ఒకటైన ప్రెడేటర్ దాదాపు నాలుగు దశాబ్దాలుగా ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తూనే ఉంది. 1987లో మొదటిసారి తెరపై కనిపించిన ఈయౌట్జాజీవి,అప్పటినుంచి అడవుల్లో, నగరాల్లో, ఆపైఇతర గ్రహాల్లో తన వేట సాగిస్తూ పరిణామం చెందుతూ వచ్చింది.ఇప్పుడు అదే సిరీస్‌కి కొత్తరూపాన్ని ఇస్తూ, ప్రెడేటర్:బ్యాడ్‌ల్యాండ్స్"నవంబర్7,2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈసారి కథలో మలుపు ఏమిటంటే వేటగాడే వేటలో చిక్కుకుపోతాడు.1987లో ప్రారంభమైన లెజెండ్ అర్నాల్డ్ ష్వార్జెనగర్ ప్రధాన పాత్రలో వచ్చిన తొలి "పెడేటర్" చిత్రం, అమెజాన్ అడవుల్లో కమాండోలు ఎదుర్కొన్న కంటికి కనిపించని భయానక మృగం కథతో ప్రేక్షకులను కుదిపేసింది. 1990లో ప్రెడేటర్ 2" – కాంక్రీట్ జంగిల్ ఈసారి లాస్‌ఏంజెల్స్ నగరాన్ని వేటస్థలంగా మార్చుకున్న యౌట్జా, గ్యాంగ్‌స్టర్లను, పోలీసులను లక్ష్యంగా చేసుకున్నాడు. మానవ చరిత్రలో ఈ జీవుల ఉనికి ఎంతకాలంగా ఉందో ఈ చిత్రం సూచించింది.=2010లో ప్రెడేటర్స్"– గేమ్ ప్రిజర్వ్ అండ్ బియాండ్ ప్రెడేటర్స్‌ఈ భాగంలో మానవ యోధులను ప్రెడేటర్ల స్వగ్రహానికి తీసుకెళ్లి బంధిస్తారు. అక్కడ వారు సూపర్ ప్రెడేటర్లను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ కథ యౌట్జా జాతి అంతర్గత విభేదాలను కూడా చూపించింది.2022లో – ఎ రిటర్న్ టు రూట్స్ ప్రే1719లో అమెరికాలోని కమాంచీ తెగకు చెందిన యువతి నారు కథతో తెరకెక్కిన "ప్రే", ప్రెడేటర్ సిరీస్‌కు కొత్త ఊపును తెచ్చింది. కొత్తకాలం, కొత్త దృష్టికోణంతో వేటను చూపిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. 2025లో ప్రెడేటర్: బ్యాడ్‌ల్యాండ్స్" వేటలో చిక్కుకున్న వేటగాడుఇప్పుడు డాన్ ట్రాచ్‌టెన్‌బర్గ్ దర్శకత్వంలో రూపొందుతున్న" ప్రెడేటర్: బ్యాడ్‌ల్యాండ్స్"ఆ ఊపును మరింతగా పెంచబోతోంది. ఈసారి కథ యౌట్జా యువ ప్రెడేటర్ "డెక్" చుట్టూ తిరుగుతుంది. డెక్ ఒక ప్రమాదకరమైన గ్రహంలో ఆండ్రాయిడ్ యోధురాలు "థియా"తో కలిసి జీవన యుద్ధం సాగించాల్సి వస్తుంది. ఇది మొదటిసారిగా ప్రెడేటర్ దృష్టిలో చెప్పబడుతున్న కథ. యౌట్జా జాతి సంస్కృతి, విలువలు, నైతికత, బలహీనతల్ని లోతుగా చూపించబోతున్న ఈ చిత్రం, ఈ ఫ్రాంచైజ్‌కు ఒక కొత్త మలుపు ఇవ్వనుందనే ఆశలు ఉన్నాయి.సిరీస్‌కు కొత్త ఊపునిచ్చే ప్రయోగం..పెడేటర్: బ్యాడ్‌ల్యాండ్" కేవలం యాక్షన్, థ్రిల్ మాత్రమే కాకుండా, ఆ యౌట్జా జీవుల అంతర్ముఖ ప్రపంచాన్ని కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది.

